సూర్య 18వ వసంతంలోకి...
visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

బుధవారం | 2 ఏప్రిల్ 2025 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 161
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం - వసంత ఋతువు, చైత్ర శుద్ధ చవితి ఉ.7.33, పంచమి తె.5.25 వర్జ్యం తె.4.54
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.39 నుంచి 12.27 వరకు




## నేడు లోక్‌సభకు వక్ఫ్ బిల్లు

- బిల్లును ప్రవేశపెట్టనున్న మంత్రి కిరణ్ రిజిజు
- బీజేపీ ఎంపీలకు విప్ జారీ
- ఎనిమిది గంటలపాటు చర్చ జరిపే అవకాశం
- బిల్లుకు అనుకూలంగా 298 మంది ఎన్డీఏ ఎంపీలు

6లో

## భారత్‌లో ఇక భగభగలే

- ఏప్రిల్ నుంచి జూన్ వరకు తీవ్ర వడగాలులు
- హెచ్చరించిన ఐఎండీ

సాధారణంగా ఏప్రిల్, మే నెలల్లో భారత్‌లోని దాదాపు అన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయి. తెల్లటి మంచు దుప్పటి కప్పుకునే హిమగిరులు సైతం కరిగి పచ్చని పచ్చిక బయటపడుతుంది. ఇది ప్రతి వేసవిలో సర్వ సాధారణమే. కానీ.. ఈ ఏడాది అలా కాదు అంటున్నారు భారత వాతావరణ శాఖ అధికారులు. ఎయిర్ ఫ్రయర్.. 'నూనె'తో పనిలేకుండా ఫ్రై చేసి పెట్టే విద్యుత్ పరికరం. ఆరోగ్యం కోసం ఈ మధ్య చాలా మంది దీన్ని వినియోగిస్తున్నారు.



6లో

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు



- ట్రంప్ ఎఫెక్ట్.. ఏకంగా 1,390 పాయింట్లు పతనమైన సెన్సెక్స్
- ప్రతీకార సుంకాలపై రేపు నిర్ణయాన్ని ప్రకటించనున్న ట్రంప్
- ప్రపంచ వ్యాప్తంగా ఒడిదుడుకులకు గురవుతున్న మార్కెట్లు
- 353 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ

వివరాలు-5లో

## హాలిడే మెమరీస్.. పిల్లలకు అందించండి

- జన ఔషధి కేంద్రాలు ఎలా పనిచేస్తాయో చూపండి
- కల్చరల్ ప్రోగ్రామ్స్, స్పోర్ట్స్ యాక్టివిటీస్‌లో పాల్గొనేలా ప్రోత్సహిద్దాం
- పేరెంట్స్‌కు ప్రధాని మోడీ పిలుపు
- చిల్డ్రన్స్ కోసం ప్రత్యేకంగా మై భారత్ క్యాలెండర్ ఆవిష్కరణ

చిన్న చిన్న విషయాలకూ ప్రత్యేకత చేకూర్చడంలో ప్రధాని మోదీ ఎక్స్‌పర్ట్. చప్పట్లు కొట్టడం, సెల్ఫీలు దిగడం నుంచీ.. జాతీయ జెండాను డీపీగా పెట్టే వరకు.. ఆయనేదైనా పిలుపు ఇచ్చారంటే అది దేశవ్యాప్తంగా ట్రెండింగ్ కావాల్సిందే. అట్లుంటది మరి మోదీతోని. మన్ కీ బాత్‌లో అలాంటిదే మరో ప్రతిపాదన చేశారు పీఎం మోదీ. పిల్లలను సమ్మర్ హాలిడేస్ ను సరైన దిశగా నడిపించేలా పలు కార్యక్రమాలకు పిలుపు ఇచ్చారు. అందులో భాగంగా చిల్డ్రన్స్ కోసం ప్రత్యేకంగా 'మై భారత్ క్యాలెండర్'ను ఆవిష్కరించారు.



6లో

## మా పెన్షన్ల ముందు బటన్ బలాదూర్

- నొక్కిన బటన్లు మనమిచ్చే పెన్షన్లతో సమానం
- అనవసర విమర్శలు చేసే వారిని ప్రజలు నిలదీయాలి
- ఈ నెలలోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్
- స్కూళ్లు తెరిచే నాటికి నియామకాలు పూర్తి
- పర్చూరు నియోజకవర్గం, కొత్తగొల్లపాలెంలో పేదల సేవలో పాల్గొన్న సీఎం
- లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందజేత
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

సంపద సృష్టించగా వచ్చిన ఆదాయాన్ని పేద ప్రజలకు ఖర్చు చేస్తామని, పేదరికం నిర్మూలనకే పీ4 విధానానికి శ్రీకారం చుట్టామని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రజలే ముందు ఆ తర్వాతే మిగిలిన వాటికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. మంగళవారం బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గంలో పేదల సేవలో కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేసి వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. బటన్లు నొక్కామని కొందరు గొప్పగా చెప్పుకుంటున్నారని వారు నొక్కిన బటన్లు మనమిచ్చే పెన్షన్లతో సమానమని అన్నారు. అనవసర విమర్శలు చేసేవారిని ప్రజలు నిలదీయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీకి బీసీలు వెన్నుముక. రాష్ట్రంలో టీడీపీ ఇంత బలంగా ఉందంటే అందుకు వెనుకబడిన వర్గాలే కారణం. 43 ఏళ్లుగా టీడీపీ జెండా మోసింది బలహీన వర్గాలే . బెదిరించినా భయప డకుండా ఎదురొడ్డి పోరాడారు. జెండా మోశారు.



2లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## వంశీకి రిమాండ్ పొడగింపు



2లో

### 15 వరకు జైలులోనే

గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి మరోసారి షాక్ తగిలింది. వల్లభనేని వంశీకి విజయవాడ కోర్టు ఇవాళ రిమాండ్ పొడిగించింది. తమ భూమిని బెదిరించి లాక్కున్నారనే ఆరోపణలపై అత్కూరు పోలీస్స్టేషన్‌లో వల్లభనేని వంశీపై కేసు నమోదైంది. ఈ కేసులో న్యాయస్థానం రిమాండ్ పొడిగించింది.

## పేదలకు పట్టాభిషేకం

- పేదరికం నిర్మూలన దిశగా నారా లోకేష్ అడుగులు
- ఎన్నికల్లో ఇచ్చిన ప్రధాన హామీ అమలు చేస్తున్న నారా లోకేష్
- నెరవేరుతున్న మంగళగిరి పేదల దశాబ్దాల కల
- మొదటి దశలో మూడు వేల పట్టాల పంపిణీకి రంగం సిద్ధం
- మన ఇల్లు - మన లోకేష్ పేరుతో ఏప్రిల్ మూడు నుండి పట్టాల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం



2లో

లోకేష్ హామీ ఇస్తే నెరవేరినట్టే.. మంగళగిరి పేద ప్రజల కల నెరవేరబోతోంది. ఎంతో మంది నాయకులు హామీ ఇచ్చారు కానీ సమస్య మాత్రం పరిష్కారం కాలేదు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రచారం చేస్తూ నారా లోకేష్ అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారికి శాశ్వత హక్కు కల్పిస్తూ పట్టాలు అందజేసి మంగళగిరి పేద ప్రజల దశాబ్దాల కల నెరవేరుస్తానని హామీ ఇచ్చారు.

## సాధారణ కాన్పులకు ప్రాధాన్యమివ్వాలి

- వైద్యుల రిజిస్ట్రేషన్, రెన్యూవల్స్‌లో ఎన్ఎంసీ ప్రకారం ఏపీఎంసీ నిబంధనలు పాటించాలి
- పవిత్రమైన వైద్య వృత్తిని స్వీకరించిన నాడు చేసిన ప్రమాణం ప్రకారం వైద్యులు నడుచుకోవాలి
- సిజేరియన్ ఆపరేషన్లు తగ్గించాలి
- రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం మరియు వైద్య విద్య మంత్రి సత్యకుమార్ యాదవ్

వైద్యో నారాయణో హరి అన్న నానుడిని నిజం చేస్తూ వైద్యులు నైతిక విలువలకు కట్టుబడి పనిచేయాలని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం మరియు వైద్య విద్య మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఎన్టీయార్ హెల్త్ యూనివర్సిటీలో ఏపీ మెడికల్ కౌన్సిల్ నూతన సభ్యుల ప్రమాణ స్వీకారం, పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమం మంగళవారం వేడుకగా జరిగింది.



2లో


## అంతా ఇంతే!




అల్లాఉద్దీన్ అద్భుత దీపం ఉందా అని అడుగుతున్నారు

## కూటమి ప్రభుత్వంతో ప్రజలందరికీ మంచి జరుగుతుంది

- అర్హులందరికీ పెన్షన్లు పంపిణీ చేస్తాం
- స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



2లో

కూటమి ప్రభుత్వంతో రాష్ట్ర ప్రజలందరికీ మంచి జరుగుతుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. బాపట్ల జిల్లా జే.పంగలూరు మండలం భగవాన్ రాజుపాలెంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ మంగళవారం ఉదయం సంక్షేమ పెన్షన్లను స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని కాలనీలను సందర్శించిన ఆయన.., స్థానికులతో ముఖాముఖి సంభాషించారు. ప్రభుత్వ పథకాల అమలు తీరు, స్థానిక సమస్యలతో పాటు పలు అంశాలను గ్రామస్థులను అడిగి మంత్రి తెలుసుకున్నారు.

## కోటి మంది లబ్ధిదారులు దాటే విధంగా రెండో విడత ధీపం-2 అమలు

- అర్హులు అందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- రాష్ట్ర ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్




3లో

కోటి మంది లబ్ధిదారులు దాటే విదంగా రెండో విడత ధీపం-2 పథకాన్ని రాష్ట్రంలో నేటి నుండి ప్రారంభించడం జరిగిందని, అర్హులు అందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఆహార పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పిలువునిచ్చారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం నాల్గోబ్లాక్ ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ప్రప్రథమంగా నెరవేర్చిన హామీ ధీపం-2 అని, ఈ పథకాన్ని గత ఏడాది అక్టోబరు 31 న దీపావళి రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఇచ్చాపురంలో ప్రారంభించడం జరిగిందన్నారు.

## పార్టీని పటిష్టం చేసే దిశగా బీజేపీ

- సొంతంగా పార్టీని పటిష్టం చేసే దిశగా చర్యలు
- కూటమి ప్రభుత్వ లోపాలను ఎత్తి చూపాలని ఆదేశాలు
- చంద్రబాబు భజన చేస్తున్న పవన్ పై ఆశలు వదులుకున్న బీజేపీ
- పార్టీ ఆదేశాలను అమలులోకి తీసుకు వస్తున్న బీజేపీ నేతలు

కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న బిజేపీ అవసరమైతే ప్రతిపక్ష పాత్రను పోషించేందుకు సిద్ధం అవుతోంది. ఆ పార్టీ నమ్ముకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ ముఖ్యమంత్రి చంద్రబాబు భజన చేస్తుండటంతో సొంతంగా పార్టీని బలోపేతం చేసుకుందామనే ఆలోచనకు వచ్చింది. ఈ మేరకు పార్టీ నాయకులకు కొన్ని సూచనలు చేసింది.



2లో



● అర్హులందరికీ పెన్షన్లు పంపిణీ చేస్తాం ● స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ● ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

# కూటమి ప్రభుత్వంతో ప్రజలందరికీ మంచి జరుగుతుంది

బాపట్ల : కూటమి ప్రభుత్వంతో రాష్ట్ర ప్రజలందరికీ మంచి జరుగుతుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. బాపట్ల జిల్లా జే.పంగలూరు మండలం భగవాన్ రాజుపాలెంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ మంగళవారం ఉదయం సంక్షేమ పెన్షన్లను స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని కాలనీలను సందర్శించిన ఆయన.., స్థానికులతో ముఖాముఖి సంభాషించారు. ప్రభుత్వ పథకాల అమలు తీరు, స్థానిక సమస్యలతో పాటు పలు అంశాలను గ్రామస్థులను అడిగి మంత్రి తెలుసుకున్నారు. లబ్దిదారులకు పెన్షన్లు పంపిణీ చేస్తున్న సందర్భంగా అనేక విషయాలను గ్రామస్థులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దివ్యాంగుల పెన్షన్ పూర్తి స్థాయిలో అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కొందరు కోరారు. దీనిపై స్పందించిన మంత్రి గొట్టిపాటి.., సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా కాలనీ సందర్శన సందర్భంగా భగవాన్ రాజుపాలెంలో కమ్యూనిటీ హాల్, డ్రైనేజీ కాలువల నిర్మాణం చేయాలని స్థానికులు మంత్రికి విజ్ఞప్తి చేశారు. మరి కొందరు తమకు ఇంటి నిర్మాణంలో ఆర్థిక సహాయం చేయాలని కోరారు. గ్రామస్థుల వినతులపై మంత్రి గొట్టిపాటి సానుకూలంగా స్పందించారు. స్థానిక సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తామన్న మంత్రి.. రాజుపాలెంలో కమ్యూనిటీ హాల్ , డ్రైయిన్ ల నిర్మాణాలు చేపట్టేందుకు వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో అధికారులతో పాటు కూటమి నేతలు పాల్గొన్నారు.

# పెన్షన్ల ముందు బటన్ బలాదూర్

● నొక్కిన బటన్లు మనమిచ్చే పెన్షన్లతో సమానం ● అనవసర విమర్శలు చేసే వారిని ప్రజలు నిలదీయాలి ● ఈ నెలలోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ● స్కూళ్లు తెరిచే నాటికి నియామకాలు పూర్తి ● పర్చూరు నియోజకవర్గం, కొత్తగొల్లపాలెంలో పేదల సేవలో పాల్గొన్న సీఎం ● లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందజేత ● ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సంపద సృష్టించగా వచ్చిన ఆదాయాన్ని పేద ప్రజలకు ఖర్చు చేస్తామని, పేదరికం నిర్మూలనకే పీ4 విధానానికి శ్రీకారం చుట్టామని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రజలే ముందు ఆ తర్వాతే మిగిలిన వాటికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. మంగళవారం బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గంలో పేదల సేవలో కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేసి వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.

**వారు నొక్కిన బటన్లు మనమిచ్చే పెన్షన్లతో సమానం**

బటన్లు నొక్కామని కొందరు గొప్పగా చెప్పుకుంటున్నారని వారు నొక్కిన బటన్లు మనమిచ్చే పెన్షన్లతో సమానమని అన్నారు. అనవసర విమర్శలు చేసేవారిని ప్రజలు నిలదీయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీకి బీసీలు వెన్నుముక. రాష్ట్రంలో టీడీపీ ఇంత బలంగా ఉందంటే అందుకు వెనుకబడిన వర్గాలే కారణం. 43 ఏళ్లుగా టీడీపీ జెండా మోసింది బలహీన వర్గాలే . బెదిరించినా భయపడకుండా ఎదురొడ్డి పోరాడారు. జెండా మోశారు. పార్టీని ఆదుకున్న వెనుకబడిన వర్గాలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా పైకి తీసుకొచ్చే బాధ్యత నేను తీసుకుంటాను.

**అసమర్థ ప్రభుత్వంలో అప్పులే మిగిలాయి**

గత ప్రభుత్వ అసమర్థ పాలన ఎలా ఉందో అందరం చూశాం. రాష్ట్రాన్ని సర్వనాశం చేసిపోయారు. రూ. 10 లక్షల కోట్ల అప్పు వారసత్వంగా వచ్చింది. ఓవైపు సంక్షేమం, అభివృద్ధి చేస్తూనే మరోవైపు అసలు, వడ్డీ రెండూ కట్టాలి. సంపద సృష్టించి ఆదాయం పెంచి దాన్ని నిరంతరం పేదలకే ఖర్చు పెడతానని హామీ ఇస్తున్నాను. రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకు మిత్రులు పవన్ కల్యాణ్ , నేనూ , బీజేపీ జతకట్టాం. ఇచ్చిన హామీలన్నీ అమలు చేసుకుంటూ ముందుకు వెళ్తున్నాం.

**పేదల కళ్లలో ఆనందం చూస్తున్నా**

నేను ముందుండి నడిపించాలనే ఉద్దేశంతో ప్రతి నెలా స్వయంగా పింఛన్ల పంపిణీలో పాల్గొంటున్నాను. 28 రకాల పింఛన్లు ఇస్తున్నాము. మన దేశంలో ఒక్క పెన్షన్ల కిందే ప్రతి నెలా 63 లక్షల మందికి ఏడాదికి రూ. 33,100 కోట్లు వ్యయం చేస్తున్నాం. ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు చేసే రాష్ట్రం దేశంలో ఒక్క ఏపీనే. రూ. 200 పింఛను రూ. 2 వేలు చేసింది నేనే. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు రూ. 3,000 పింఛను రూ 4000 వేలు చేశాను. డయాలసిస్ రోగులకు రూ. 10 వేలు ఇస్తున్నాం. మంచానికే పరిమితమైన వారికి రూ. 15 వేలు పింఛను ఇస్తూ మానవత్వాన్ని నిరూపించుకున్నాం. ప్రతి నెలా ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు ఇచ్చినట్టే పింఛన్లూ అందిస్తున్నాను. ప్రతి నెలా ఒకటిన ఉదయం 9 గంటలకే 80 శాతం, తొలిరోజే 98 శాతం మందికి పింఛన్లు పంపిణీ పూర్తి చేస్తున్న అధికార యంత్రాంగాన్ని అభినందిస్తున్నాను.

**పేదలకు ఆర్థిక భరోసా**


కొందరి ఆదాయం కంటే పింఛను ద్వారానే ఎక్కువ వస్తోంది. ఉపాధి నిమిత్తం బయట ప్రాంతాలకు వెళ్లిన వారు పింఛను అందుకోలేకపోయేవారు. అలాంటి వారికి గత ప్రభుత్వంలో పింఛను ఇవ్వలేదు. కానీ మన ఎన్డీఏ ప్రభుత్వంలో మూడో నెలలోనైనా పింఛను తీసుకునే అవకాశం కల్పించాము. అలా రెండు నెలలు వరుసగా పింఛను తీసుకోని వారు మన రాష్ట్రంలో 93,324 మంది ఉన్నారు. వీరికి పింఛను ఆపేస్తే ప్రభుత్వానికి రూ. 74 కోట్లు మిగుల్తుంది. కానీ పేదలకు ఆర్థిక భరోసా ఇవ్వాలనే లక్ష్యంతో ఆ సొమ్ము చెల్లిస్తున్నాము. అలాగే మూడు నెలలకూ పింఛను తీసుకోనివారు 16 వేలమంది ఉన్నారు. వారికీ రూ. 14 కోట్లు చెల్లిస్తున్నాం. భర్త చనిపోయిన భార్యకు వెంటనే పింఛను ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాము. పింఛన్లు పంపిణీని టెక్నాలజీతో అనుసంధానం చేస్తున్నాం. పింఛను ఇంటికి తెస్తున్నారా లేదా, మర్యాదగా ఇస్తున్నారా లేదా అనే దానిపై నేను నిరంతరం మానిటరింగ్ చేస్తున్నాను. తెలంగాణ- రూ.2,016, తమిళనాడు-రూ. 1000, కేరళ-రూ.1600 , కర్ణాటక-రూ.600, యూపీ, ఒడిశాలో రూ. 500 చొప్పున పింఛన్లు ఇస్తున్నారు. సంక్షేమం ఇవ్వలేదనే వారికి ఇదే సమాధానం.

**ఈ నెలలోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్**

రాజధాని అమరావతి పనులకు శ్రీకారం చుట్టాం. నాలుగేళ్లలో అమరావతికి పూర్వ వైభవం తెస్తాం. ఏపీ జీవనాడి పోలవరం పనులు చురుగ్గా జరుగుతున్నాయి. 2027 నాటికి పోలవరం పూర్తి చేసి నదుల అనుసంధానానికి శ్రీకారం చుడతాం. రాష్ట్రవ్యాప్తంగా 200కి పైగా అన్నక్యాంటీన్లు పెట్టి పేదలకు భోజనం పెడుతున్నాం. విశాఖ స్టీల్ ప్లాంట్ కు కేంద్ర ప్రభుత్వం రూ. 11 వేల కోట్లు మంజూరు చేసింది. విశాఖకు రైల్వే జోన్ వస్తోంది. గత ఐదేళ్లు రోడ్లు ఎలా ఉన్నాయో చూశారు. ఆ గుంతల రోడ్లలో ఆస్పత్రికి వెళ్తూ దారి మధ్యలోనే గర్భిణీ డెలివరీ అయిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇప్పటికే రోడ్ల మరమ్మతులు చేపట్టాం. భవిష్యత్ లో రోడ్లన్నీ అద్దంలా మెరిసిపోతాయి. ఈ నెలలో మెగా డీఎస్సీకి నోటిఫికేషన్ ఇచ్చి జూన్ లోగా కొత్త టీచరు పోస్టులు భర్తీ చేస్తాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం. ఇంటిలో ఎంతమంది పిల్లలుంటే అందరికీ మే నెలలో తల్లికి వందనం ఇస్తాం. దీపం 2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు ఏడాదికి 3 ఇస్తున్నాం. కేంద్రం ఇచ్చే ఆరువేలతో కలిపి రైతులకు అన్నదాత సుఖీభవ కింద రూ. 20 వేలు వేస్తాం. రైతుల పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తాం. ఈనెలలోనే మత్స్యకారులకు రూ. 20 వేల ఆర్థిక సాయం అందిస్తాం. నేను తెచ్చిన డ్వాక్రా సంఘాలు నేడు ఒక వ్యవస్థగా మారినందుకు ఎంతో గర్వంగా ఉంది.

**అందరికీ మెరుగైన జీవన ప్రమాణాలు**

47 సంవత్సరాలుగా ప్రజలు నన్ను ఆశీర్వదిస్తున్నారు. సమైక్యాంధ్రలో 9 ఏళ్లు ముఖ్యమంత్రిగా, పదేళ్లు ప్రతిపక్షనేతగా, నవ్యాంధ్రలోఆరో సంవత్సరం ముఖ్యమంత్రిగా పనిచేసే అవకాశం లభించింది. ఇది నాకు ప్రజలిచ్చిన అరుదైన గౌరవం. ఏ నాయకుడికి ఈ అవకాశం దొరకలేదు. పేదరికం లేని సమాజమే నా ఆశయం. సంపద కొందరికే పరిమితం కాకూడదు. ప్రతి ఒక్కరికీ మెరుగైన జీవన ప్రమాణాలు అందినప్పుడు సమసమాజ స్థాపన సాధ్యమవుతుంది. స్మాజంలో ఉన్నంగా ఉన్న 10 శాతం సంపన్ను వ్రాలు స్మాజంలో అట్టుగున ఉన్న 20 శాతం మంది పేద కుటుంబాల్ను ఆదుకుని వారి అభ్యున్ని కొర్కు స్వచ్ఛందంగా ముందుకు రావాలి. పేద కుటుంబాల్ను ఆదుకునే వారు మార్గ్దిగా, ఆదుకోబ్డిన వారు బంగారు కుటుంబంగా పరిగణించ బడతారు. ఎన్టీఆర్, అంబేద్కర్, అబ్దుల్ కలాం సహా ఎవరూ పుట్టుకతోనే గొప్పవారిగా పుట్టలేదు. వచ్చిన అవకాశాలను ఉపయోగించుకుని మహోన్నత వ్యక్తులుగా ఎదిగారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ ఇల్లు, పింఛను, మంచి నీటి కుళాయి, కరెంటు, మరుగుదొడ్లు, డ్రైనేజ్, ఇంటర్నెట్ వంటి సౌకర్యాలు కల్పిస్తాం.





**పర్చూరు నియోజకవర్గానికి సీఎం వరాలు**

పర్చూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని సీఎం చంద్రబాబు అన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థన మేరకు షిప్ బిల్డింగ్, షిప్ రిపేరింగ్ ఇండస్ట్రీ ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి అన్ని విధాలా సహకరిస్తామని సీఎం చెప్పారు. అలాగే నాగార్జున సాగర్ కాలువ ఆధునీకరణ పనులు, నూతన ఎన్సీపీ కార్యాలయం, షాదీఖానాలు, దర్గాల ఆధునీకరణ పనులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు కమ్యూనిటీ భవనాల నిర్మాణం, బీసీ, ఓసీలకు శ్మశాన వాటికల నిర్మాణం, రూ. 9 కోట్ల 10 లక్షల వ్యయంతో జాతీయ రహదారి నుంచి వలపర్ల ఇండస్ట్రియల్ పార్క్ కు డబుల్ రోడ్డు, వలపర్ల గ్రామంలో వాటర్ స్టోరేజ్ ట్యాంక్, ఇంకొల్లు-మార్టూరు-పర్చూరులో ఆటోనగర్ ఏర్పాటుకు అనుమతులు, కొమ్మూరు కాలువ భూ సేకరణకు రూ. 5 కోట్లు మంజూరు, పర్చూరు- కారంచేడు- ఇంకొల్లు- చినగంజాంలో మూడు వ్యవసాయ మార్కెట్లు, ఇంకొల్లులో డ్రైనేజ్ సమస్య పరిష్కారం సహా నియోజకవర్గానికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి పేదలకు వైద్యానికి ఆర్థిక సాయం వంటి అన్ని పనులకు ప్రభుత్వం నుంచి వెంటనే నిధులు మంజూరు చేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు.

**పోలీస్ అయ్యి ప్రజల్ని రక్షించాలి**

కొత్తగొల్లపాలెంలో మానసిక దివ్యాంగురాలైన వడ్లమూడి సుభాషిణి ఇంటికి పింఛను అందించేందుకు సీఎం వెళ్లారు. సుభాషిణి కుటుంబానికి ఇల్లు మంజూరు చేయడంతో పాటు ఆమె తల్లికి ఒంటరి మహిళ పెన్షన్ మంజూరు చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సుభాషిణి చెల్లెలు భరణిని ఏం చదువుకుంటున్నావ్, ఏం కావాలనుకుంటున్నావని సీఎం అడిగారు. భరణి సమాధానం ఇస్తూ.. తనకు పోలీస్ అవ్వాలని ఉందని చెప్పింది. జనాల్ని బాగా కొట్టొచ్చు అని పోలీస్ అవుదామనుకుంటున్నావా అని నవ్వుతూ అన్నారు. పోలీస్ అయ్యి ప్రజల్ని కాపాడాలని సీఎం సూచించారు. చదివించుకునేందుకు ఇబ్బంది పడుతున్నామని కుటుంబ సభ్యులు తెలపగా ఆమెను కస్తూర్బా గాంధీ పాఠశాలలో చేర్పించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

# పేదలకు పట్టాభిషేకం

● పేదరికం నిర్మూలన దిశగా నారా లోకేష్ అడుగులు ● ఎన్నికల్లో ఇచ్చిన ప్రధాన హామీ అమలు చేస్తున్న నారా లోకేష్ ● నెరవేరుతున్న మంగళగిరి పేదల దశాబ్దాల కల ● మొదటి దశ లో మూడు వేల పట్టాల పంపిణి కి రంగం సిద్ధం ● మన ఇల్లు - మన లోకేష్ పేరుతో ఏప్రిల్ మూడు నుండి పట్టాల పంపిణి కార్యక్రమానికి శ్రీకారం



అమరావతి, 1-4-25: లోకేష్ హామీ ఇస్తే నెరవేరినట్టే.. మంగళగిరి పేద ప్రజల కల నెరవేరబోతోంది. ఎంతో మంది నాయకులు హామీ ఇచ్చారు కానీ సమస్య మాత్రం పరిష్కారం కాలేదు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రచారం చేస్తూ నారా లోకేష్ అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారికి శాశ్వత హక్కు కల్పిస్తూ పట్టాలు అందజేసి మంగళగిరి పేద ప్రజల దశాబ్దాల కల నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా 91,413 ఓట్ల భారీ మెజారిటీ తో మంగళగిరి ప్రజలు నారా లోకేష్ ను గెలిపించారు. గెలిచిన మొదటి రోజు నుండే నారా లోకేష్ ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసే దశగా కార్యాచరణ మొదలుపెట్టారు. ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా మిగిలిపోయిన సమస్యల పరిష్కారం కోసం పట్టుదలతో పనిచేస్తున్నారు. ఎన్నికల ముందు లోకేష్ ఇచ్చిన హామీల్లో ప్రధానమైంది ఇల్ల పట్టాల సమస్య. ఎన్నో ఏళ్లుగా పేద ప్రజలు ప్రభుత్వ భూముల్లో నివాసాలు ఏర్పాటు చేసుకొని నివసిస్తున్నారు. వారంతా తాము నివసిస్తున్న భూమిని, రెక్కల కష్టంతో నిర్మించుకున్న గూడుని క్రమబద్ధీకరించాలని ఏళ్లుగా డిమాండ్ చేస్తూనే ఉన్నారు. ఎంతోమంది నాయకులు వారి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఎన్నికల్లో లబ్ది పొందినా ఆ హామీ అమలుకు కనీస కృషి చేసింది లేదు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది మంగళగిరి శాసనసభ్యుడిగా నారా లోకేష్ పేదల పట్ల తనకు ఉన్న చిత్తశుద్ధిని కార్యాచరణ లో పెట్టారు. గత పది నెలల్లో ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న ప్రజల వివరాల సేకరణ దగ్గర నుండి వివిధ శాఖల తో సమన్వయం, పేద ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అధికారులే ఇల్లకు వెళ్లి దరఖాస్తులు నింపడం వరకూ అన్నీ దశలను నారా లోకేష్ స్వయంగా పర్యవేక్షించారు. అత్యంత క్లిష్టమైన అటవీ భూములు, రైల్వే భూముల సమస్యను కూడా పట్టుదలగా తీసుకోని పరిష్కారం వైపు అడుగులు వేస్తున్నారు. మొదటి దశలో 3 వేల ఇల్ల పట్టాల పంపిణికి రంగం సిద్ధం చేసారు నారా లోకేష్. ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారి భూమిని, వారు నిర్మించుకున్న ఇంటిని క్రమబద్ధీకరిస్తూ శాశ్వత హక్కు కల్పిస్తూ ఇంటి పట్టాలు అందజేయనున్నారు నారా లోకేష్. పట్టాల పంపిణితో పేదలకు భరోసా లభించనుంది. ఏప్రిల్ 3 న మొదటి పట్టాను ఉండవల్లి గ్రామంలో అందజేయనున్నారు. నారా లోకేష్ స్వయంగా లబ్ధిదారుల నివాసానికి వెళ్లి పట్టా అందజేసి మన ఇల్లు - మన లోకేష్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఏప్రిల్ 4 తేదీ నుండి మంగళగిరి డాన్ బాస్కో స్కూల్ ను అనుకోని ఉన్న ఖాళీ స్థలంలో ఏర్పాటు చేస్తున్న వేదిక పై లబ్ధిదారులకు నారా లోకేష్ ఇల్ల పట్టాలు అందజేయనున్నారు. ఏప్రిల్ 4 న యర్రబాలెం, నీరుకొండ, కాజా గ్రామాలకు చెందిన లబ్దిదారులకు నారా లోకేష్ ఇల్ల పట్టాలు అందజేయనున్నారు. ఏప్రిల్ 7 న పెనుమాక, ఉండవల్లి, ఇప్పటం, కొలనుకొండ, పద్మశాలి బజార్ ప్రాంతాలకు చెందిన లబ్దిదారులకు పట్టాలు అందజేస్తారు, ఏప్రిల్ 8 న రత్నాల చెరువు, మహానాడు-2 కు చెందిన లబ్దిదారులకు పట్టాలు అందజేస్తారు, ఏప్రిల్ 11న సీతానగరం, సలాం సెంటర్, డ్రైవర్స్ కాలనీకు చెందిన లబ్దిదారులకు, ఏప్రిల్ 12 న మహానాడు-1, ఉండవల్లి సెంటర్ ప్రాంతాలకు చెందిన లబ్దిదారులకు లోకేష్ పట్టాలు అందజేయనున్నారు. మొత్తంగా మూడువేలకు పైగా పట్టాల పంపిణి కి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల ముఖ్యనాయకులు, నారా లోకేష్ భారీ విజయానికి కృషి చేసిన ఆయా గ్రామాల, వార్డుల ముఖ్య నాయకులు పాల్గొననున్నారు.

# సాధారణ కాన్పులకు ప్రాధాన్యమివ్వాలి

● వైద్యుల రిజిస్ట్రేషన్, రెన్యూవల్స్‌లో ఎన్ఎంసీ ప్రకారం ఏపీఎంసీ నిబంధనలు పాటించాలి ● పవిత్రమైన వైద్య వృత్తిని స్వీకరించిన నాడు చేసిన ప్రమాణం ప్రకారం వైద్యులు నడుచుకోవాలి ● సిజేరియన్ ఆపరేషన్లు తగ్గించాలి ● నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యులకు అభినందనలు ● రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం మరియు వైద్య విద్య మంత్రి సత్యకుమార్ యాదవ్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైద్యో నారాయణో హరి అన్న నానుడిని నిజం చేస్తూ వైద్యులు నైతిక విలువలకు కట్టుబడి పనిచేయాలని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం మరియు వైద్య విద్య మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఎన్టీయార్ హెల్త్ యూనివర్సిటీలో ఏపీ మెడికల్ కౌన్సిల్ నూతన సభ్యుల ప్రమాణ స్వీకారం, పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమం మంగళవారం వేడుకగా జరిగింది. ఏపీ మెడికల్ కౌన్సిల్ నూతన సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యులుగా డాక్టర్ జి. సుజాత, డాక్టర్ కె. వెంకట సుబ్బనాయుడు, డాక్టర్ డి. శ్రీహరి, డాక్టర్ స్వర్ణ గీత, డాక్టర్ ఎస్. కేశవరావు బాబు, డాక్టర్ సి. మల్లేశ్వరీ ల చేత మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ వైద్యుల రిజిస్ట్రేషన్, రెన్యూవల్స్ లో నేషనల్ మెడికల్ కౌన్సిల్ ప్రకారం ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ నిబంధనలు పాటించాలని ఆదేశించారు. వైద్యులు తమ సర్టిఫికెట్లను ప్రతి ఐదేళ్లకు ఒకసారి రెన్యూవల్ చేయించుకోవాలని, ఈ నిబంధన ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. దీంతో వైద్యుల పనితీరుపై పర్యవేక్షణ పెరుగుతుందన్నారు. విదేశాల్లో ఉన్న వైద్యుల విషయం లో కొంత సమస్య ఉన్నప్పటికీ వాటిని కూడా సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు. వైద్యులు నైతిక విలువలు పాటించాలని, అవసరం ఉన్నా లేకపోయినా యాంటిబయోటిక్స్ వాడించడం, టెస్ట్ లు పేరుతో రోగులు ఆర్థికంగా చితికిపోయేలా వ్యవహరించకూడదన్నారు. నేడు వైద్య వృత్తి వ్యాపారమైందన్న విమర్శలకు చెక్ పెట్టాలని కోరారు. పవిత్రమైన వైద్య వృత్తిని స్వీకరించిన నాడు చేసిన ప్రమాణం ప్రకారం వైద్యులు నడుచుకోవాలని వైద్యులకు మంత్రి సూచించారు. అయితే కొంత మంది రోగులు, వారి బంధువులు ఎక్కువ టెస్ట్ లు రాసి, ఎక్కువ మందులు రాసిన వారే మంచి వైద్యులన్న ఆలోచన లో ఉన్నారని, వారు కూడా మారాల్సిన అవసరం ఉందన్నారు. నేటి కాలంలో సిజేరియన్ ఆపరేషన్లు పెరిగిపోయాయని, అందుబాటులోకి వస్తున్న కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకుని నార్మల్ డెలివరీలు జరిగేలా వైద్యం అందించాలన్నారు. ఏపీఎంసీలో మొత్తం 23 మంది సభ్యులు ఉంటారని, నలుగురు ఎక్స్ అఫిషియో మెంబర్లు, 13 ఎలక్టెడ్ మెంబర్లను ఎన్నుకోవాల్సి ఉందన్నారు. అలాగే మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ల ఎన్నిక కూడా జరగాల్సి ఉందన్నారు. నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ గోగినేని సుజాత, డాక్టర్ కాల్వకొల్లు వెంకట సుబ్బ నాయుడు, డాక్టర్ దుగ్గమాటి శ్రీహరిరావు, డాక్టర్ స్వర్ణ గీత, డాక్టర్ ఎస్. కేశవరావుబాబు, డాక్టర్ చుండూరి మల్లీశ్వరి లను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఇన్ చార్జి వైస్ ఛాన్సలర్ డి.ఎస్.వి.ఎల్. నరసింహం, ఏపీఎంసీ రిజిస్ట్రార్ రమేష్ రెడ్డి, ఎన్టీయార్ హెల్త్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ రాధికా రెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వంశీకి రిమాండ్ పొడిగింపు

## ఈ నెల 15 వరకు జైలులోనే



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి మరోసారి షాక్ తగిలింది. వల్లభనేని వంశీకి విజయవాడ కోర్టు ఇవాళ రిమాండ్ పొడిగించింది. తమ భూమిని బెదిరించి లాక్కున్నారనే ఆరోపణలపై అత్కూరు పోలీస్స్టేషన్‌లో వల్లభనేని వంశీపై కేసు నమోదైంది. ఈ కేసులో న్యాయస్థానం రిమాండ్ పొడిగించింది. ఇదే కేసులో వంశీని ఒకరోజు పాటు న్యాయస్థానం ఇటీవల కస్టడీకి ఇచ్చింది. ఈ నెల 15 వరకు వంశీకి రిమాండ్‌ను పొడిగిస్తూ విజయవాడ కోర్టు ఆదేశాలు ఇచ్చింది. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వంశీ ప్రధాన అనుచరుడు మోహన్ రంగాను సీఐడీ కస్టడీలోకి తీసుకుంది. టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో మూడు రోజుల పాటు సీఐడీ అధికారులు విచారించనున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అజ్ఞాతంలోకి మోహన్ రంగా వెళ్లారు. ఇటీవల రంగాను పోలీసులు అదుపులోకి తీసుకుని కోర్టులో ప్రవేశపెట్టారు. సీఐడీ కస్టడీకి అనుమతి ఇస్తూ విజయవాడ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.

# పిడుగులతో కూడిన తేలిక పాటి వర్షాలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : బుధవారం శ్రీకాకుళం జిల్లా-6, విజయ నగరం జిల్లా-5, పార్వతీపురంమన్యం జిల్లా-11, అల్లూరి సీతారామరాజు జిల్లా-5, కాకినాడ-1, తూర్పుగోదావరి-2 మండలాల్లో (30) వడగాలులు ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. గురువారం 47 మండలాల్లో వడగాలులు వీచేందుకు అవకాశం ఉందన్నారు. అలాగే బుధవారం శ్రీసత్యసాయి, చిత్తూరు జిల్లాల్లో చెదురుమదురుగా పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు, గురువారం రాయలసీమ జిల్లాలు, అల్లూరి సీతరామరాజు జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు, శుక్రవారం ఉత్తరాంధ్రలో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు, కర్నూలు, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందన్నారు. అకాల వర్షాలతో పాటు పిడుగులు పడే అవకాశం ఉన్నందున పొలాల్లో పనిచేసే రైతులు, వ్యవసాయ కూలీలు, పశు-గొర్రెల కాపరులు చెట్ల క్రింద, పోల్స్, టవర్స్ క్రింద, బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదన్నారు. మంగళవారం కర్నూలు ఉలిందకొండ, విజయనగరం నెలివాడలో 39.8oC, వైఎస్సార్ వేంపల్లెలో 39.5oC, నంద్యాల రుద్రవరంలో 39.5oC, అనకాపల్లి రావికమతంలో 39.2oC, అనంతపురం నాగసముద్రంలో 39oC అధిక ఉష్ణోగ్రతలు నమోదైందన్నారు.

# కాకానికి మరోసారి పోలీసులు నోటీసులు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటీషన్‌పై ఏపీ హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. ఆయనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని కాకాణి తరవు న్యాయవాదులు వాదించారు. ఆయనపై పెట్టిన కేసులు కూడా అంత తీవ్రమైనవి కాదని వాదనలు వినిపించారు. అయితే కాకాణిపై ఎస్సీ, ఎస్టీ కేసు కూడా నమోదైందని కోర్టుకు వివరించారు ప్రభుత్వ న్యాయవాది. ఎస్సీ, ఎస్టీ కేసు వివరాలను పిటీషనర్‌కు ఇవ్వడంతో పాటు, కోర్టు ముందు కూడా ఉంచాలని న్యాయస్థానం ఆదేశించింది. ఈ దశలో ఎస్సీ, ఎస్టీ కేసులో కాకాణిని అరెస్టు చేసే అవకాశం ఉందని, అందువల్ల ఎల్లుండి వరకు అరెస్టు చేయకుండా ఆదేశాలు ఇవ్వాలని ఆయన తరవు న్యాయవాదులు కోరారు. అయితే ఎస్సీ, ఎస్టీ కేసులో అరెస్ట్ చేయవద్దని ఆదేశాలు ఇవ్వకూడదని గతంలో ఇదే కోర్టు ఆదేశించిందని.. అందువల్ల అటువంటి ఉత్తర్వులు ఇవ్వలేమని కోర్టు తేల్చిచెప్పింది. కాకాణికి రెండుసార్లు నోటీసులు ఇచ్చినా విచారణకు హాజరుకాలేదని.. విచారణకు సహకరించడం లేదని కోర్టు దృష్టికి ప్రభుత్వ న్యాయవాది తీసుకొచ్చారు. కేసు విచారణను ఎల్లుండికి (ఏప్రిల్ 3)కు హైకోర్టు వాయిదా వేసింది. ఎల్లుండి కేసును పూర్తి స్థాయిలో విచారిస్తామని న్యాయమూర్తి ఇరుపక్షాల న్యాయవాదాలుకు స్పష్టం చేశారు. కాగా.. నెల్లూరు జిల్లా పొదలకూరు మండలంలోని రుస్తుం మైన్స్‌లో అక్రమంగా క్వార్ట్జ ఖనిజం కొల్లగొట్టిన కేసులో మాజీ మంత్రి కాకాణిపై పోలీసులు కేసు నమోదు చేశారు. కాకాణి సహా ఏడుగురిపై ఎఫ్ఐఆర్ నమోదు అయ్యింది. ఇప్పటికే ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చగా.. వారికి కోర్టు 14 రోజులు రిమాండ్ విధించింది.

# సొంతంగా పార్టీని పటిష్టం చేసే దిశగా ఏపీ బీజేపీ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న బిజేపీ అవసరమైతే ప్రతిపక్ష పాత్రను పోషించేందుకు సిద్ధం అవుతోంది. ఆ పార్టీ నమ్ముకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ ముఖ్యమంత్రి చంద్రబాబు భజన చేస్తుండటంతో సొంతంగా పార్టీని బలోపేతం చేసుకుందామనే ఆలోచనకు వచ్చింది. ఈ మేరకు పార్టీ నాయకులకు కొన్ని సూచనలు చేసింది. ప్రజా సమస్యల పరిష్కారంలో, పార్టీ కార్యకర్తల హక్కులను కాపాడే విషయంలో టీడీపీ ఎమ్మెల్యేలు, శాసన సభ్యులను గట్టిగా ప్రశ్నించాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ దిశగా అప్పుడే బీజేపి నేతలు రంగంలోకి దిగారు. రాజకీయాల్లో ఏదీ శాశ్వతం కాదు. పొత్తులు, ఒడంబడికలు సమయానుకూలంగా మారిపోతుంటాయి. గతంలో అనేక సంఘటనలు జరిగాయి. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణగా బీజేపీ, టీడీపీల మైత్రీబంధాన్ని, జనసేన, టీడీపీల మధ్య సంబంధాలను రాష్ట్ర ప్రజలకు తెలియనిదికాదు. 2019 ఎన్నికల సమయంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, ప్రధాని నరేంద్ర మోదిల మధ్య తీవ్ర స్థాయిలో విబేధాలు కొనసాగాయి. ఇరువురు నేతలు సమయం వచ్చిన ప్రతీసారి ఒకరిపై మరొకరు తీవ్ర స్థాయిలో విమర్శలు చేసుకున్నారు. ఏపీ పర్యటనకు వస్తే ఆటంకం కలిగిస్తామని ఒక సందర్భంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధానిని ఉద్దేశించి విమర్శలు చేశారు. అదే విధంగా బిజేపీ నేతలు, ప్రధాని నరేంద్ర మోడి కూడా చంద్రబాబుపై విమర్శలు చేశారు. వీరి వైఖరి చూసిన రాజకీయవర్గాలకు ఇక ఈ రెండు పార్టీలు కలిసి పని చేసే అవకాశాలు లేవని భావించాయి.అయితే అందరి అంచనాలకు భిన్నంగా 2024 ఎన్నికల్లో బీజేపీ, టీ డీపీలు కలిసి పోటీ చేశాయి. అటు ప్రధాని ఇటు ముఖ్యమంత్రి పాత విబేధాలను మరిచి ప్రస్తుతం మంచి దోస్తులుగా కొనసాగుతున్నారు. జనసేన, టీడీపీల మైత్రీ బంధం ఇందుకు మినహాయింపు కాదు. మొత్తం మీద ఈ మూడు పార్టీలు 2024 ఎన్నికల్లో కూటమిగా ఏర్పడి వైఎస్సార్ కాంగ్రెస్ ని మట్టి కరిపించాయి. ఇప్పటి వరకు ఈ మూడు పార్టీల నేతలు, కార్యకర్తలు కలిసి పనిచేస్తున్నట్టుగా కనపడుతున్నా, వారి మధ్య అంతర్గతంగా విబేధాలు కొనసాగుతున్నాయనే అభిప్రాయం ఆయా పార్టీల నేతలే చెబుతున్నారు. మొన్నటి ఎన్నికలో ప్రధాన నరేంద్ర మోది జనసేన అధినేత పవన్ కళ్యాన్ కు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. భవిష్యత్ లో బిజేపీ,జనసేనలు కలిసి పోటీ చేసే అవకాశాలు ఉంటాయనే భావనకు వచ్చారు. అయితే పవన్ కళ్యాన్ క్రమంగా టీడీపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. ఆ పార్టీ, కూటమి ప్రభుత్వంపై ఈగ కూడా వాలకుండా కాపలా కాస్తున్నారనే భావనకు రాజకీయవర్గాలు వస్తున్నాయి. అనేక సందర్భాల్లో టీడీపీతోనే తాము కలిసి పోటీ చేస్తామని, రానున్న 15 సంవత్సరాల వరకు చంద్రబాబు ముఖ్యమంత్రిగా కొనసాగాలని భావిస్తున్నట్టుగా ప్రకటనలు చేస్తున్నారు. జనసేనకు స్వతంత్రంగా పోటీ చేసే సత్తా కూడా లేదని స్పష్టం చేశారు. ఈ పరిస్థితులను గమనిస్తున్న బిజేపీ ఇక జనసేనపై ఆశలు వదులుకున్నది. సొంతంగా పార్టీని పట్టిష్టం చేయాలనే భావనకు వచ్చింది. ముఖ్యంగా తమ పార్టీ నేతలకు నామినేటెడ్ పోస్టుల భర్తీ సమయంలో అన్యాయం జరిగితే టీడీపీ ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలని ఆదేశాలు జారీ చేసింది. అందుకు అనుగుణంగానే ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో సోము వీర్రాజుకు సీటు తీసుకునే విషయంలో బిజేపీ టీడీపై తీవ్రస్థాయిలో వత్తిడి తీసుకువచ్చింది. దీనిని ఉధాహరణగా చెబుతూ, నియోజకవర్గాల్లోని నామినేటెడ్ పోస్టుల భర్తీలో అన్యాయం జరిగితే ప్రశ్నించాలని ఆదేశించింది. ఇందుకు అనుగుణంగా మచిలీపట్నం నియోజకవర్గంలో బీజేపీ నేతలకు నామినేటెడ్ పోస్టుల భర్తీలో మంత్రి కొల్లు రవీంద్ర జాప్యం చేస్తే, బీజేపీ నేతలు, ఆ నియోజకవర్గ ఇన్చార్జి చోడిశెట్టి భాలాజీ మంత్రిని నిలిదీశారు.

# గచ్చిబౌలి భూముల రగడ

## కేంద్రానికి హెచ్ సి యు భూముల వేలంపై కేంద్ర మంత్రులకు ఫిర్యాదు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: గచ్చిబౌలిలోని సెంట్రల్ యూనివర్సిటీలో భూములమ్మకం పై జరుగుతున్న రగడ కేంద్ర ప్రభుత్వం వరకు వెళ్లింది. గత నాలుగు రోజులుగా హైదరాబాద్ యూనివర్సిటీ భూముల వేల నిరసిస్తూ బీజేవైఎం భారతీయ జనతా పార్టీ శ్రేణులు రాష్ట్ర ప్రభుత్వ తీరుపై తప్పు పట్టారు. ఏబీవీపీ విద్యార్థులు భూముల వేలాన్ని అమ్మ కూడా నిరసన కార్యక్రమం ఉద్రిక్తతకు దారితీసింది. ఏబీవీపీ విద్యార్థులపై పోలీసులు లాఠీ చార్జ్ చేసిన విషయంలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి హైదరాబాద్ యూనివర్సిటీ భూముల వేలాన్ని నిలిపివేయాలని సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. మంగళవారం



ఢిల్లీలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో కంచె గచ్చిబౌలి భూములపై కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ ను కలిసిన కేంద్ర మంత్రి బండి సంజయ్, తెలంగాణ బీజేపీ ఎంపీలు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ ను ఎంపీలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్, నగేశ్ కలిశారు. కంచె గచ్చిబౌలి భూముల విషయంలో జోక్యం చేసుకోవాలని కేంద్ర మంత్రిని కోరిన తెలంగాణ బీజేపీ ఎంపీలు. పర్యావరణ, హెరిటేజ్ భూములను రక్షించాలని కోరిన ఎంపీలు. హైదరాబాద్ పర్యావరణ పరిరక్షణ సమతుల్యతకు కంచె గచ్చిబౌలి భూములు ఎంతో ప్రయోజనకరం అని పేర్కొన్నారు. 700 రకాల ఔషధ మొక్కలు, 220 రకాల పక్షులతో ఆ ప్రాంతమంతా అలరారుతోంది. ఈ భూములను రియల్ ఎస్టేట్ గా మార్చి వేల కోట్లు దండుకోవాలని చూస్తున్నారు. హెచ్ సీయూ విద్యార్థులతోపాటు యావత్ హైదరాబాద్ ప్రజలంతా ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారు. తక్షణమే గచ్చిబౌలి భూముల విషయంలో జోక్యం చేసుకుని తగిన చర్యలు తీసుకోవాలని కోరిన బీజేపీ ఎంపీలు.

# కోటి మంది లబ్దిదారులు దాటే విధంగా రెండో విడత ధీపం-2 అమలు



**అర్హులు అందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి - రాష్ట్ర ఆహార - పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ -**

**ఏపీ స్టేట్ బ్యూరో,సూర్య ప్రధాన ప్రతినిధి**

కోటి మంది లబ్దిదారులు దాటే విదంగా రెండో విడత ధీపం-2 పథకాన్ని రాష్ట్రంలో నేటి నుండి ప్రారంభించడం జరిగిందని, అర్హులు అందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఆహార %ం% పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం నాల్గోబ్లాక్ ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ప్రప్రథమంగా నెరవేర్చిన హామీ ధీపం-2 అని, ఈ పథకాన్ని గత ఏడాది అక్టోబరు 31 న దీపావళి రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఇచ్ఛాపురంలో ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ పథకాన్ని పెద్ద ఎత్తున 99.03 లక్షల మంది సద్వినియోగం చేసుకోవడం జరిగిందని, దాదాపు రూ.760 కోట్లు లబ్దిదారుల ఖాతాల్లోని నేరుగా జమచేయడం జరిగిందన్నారు. ఈ మూడు మాసాల కాలంలో అదనంగా రెండు లక్షల గ్యాస్ కనెక్షన్లు నమోదు అయినట్లు ఆయన తెలిపారు. రెండో విడత ధీపం-2 పథకాన్ని నేటి నుండి అమలు చేయడం జరుగుచున్నదని, ఇకెవైసి, అర్హత విషయంలో ఎటు వంటి సమస్యలు ఎదురైనా వాట్సాప్, ఆన్లైన్ ద్వారా వెంటనే వాటిని నివృత్తి పర్చుకునే వెసులు బాటు కల్పించండ జరిగిందన్నారు. సుప్రీకోర్టు మార్గదర్శకాల ప్రకారం ఇకెవైసి నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, మొత్తం 4,24,59,028 మంది లబ్దిదారులకు గాను ఇప్పటి వరకూ 93 శాతం అంటే 3,85,74,194 మంది లబ్దిదారుల ఇకెవైసి పూర్తి చేయడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన అవకాశం మేరకు మిగిలిన 3 శాతాన్ని కూడా ఈ మాసాంతాని కల్లా పూర్తి చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఇకెవైసి నమోదు విషయంలో లబ్దిదారులకు ఎటు వంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకై గ్రామ, వార్డు సచివాలయాల్లోని మొబైల్ యాప్, ఇ-పోస్ మిషన్ ద్వారా ఇకెవైసి నమోదు చేసుకునే అవకాశాన్ని క్షేత్ర స్థాయిలోనే కల్పించడం జరిగిందన్నారు.

**మద్యాహ్న భోజన పథకం క్రింద నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ**

ఈ విద్యా సంవత్సరం నుండి మద్యాహ్న భోజన పథకం క్రింద నాణ్యమైన సన్న బియ్యాన్ని పంపిణీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ ఏడాది జూన్ నుండి 44,394 ప్రభుత్వ పాఠశాలలకు, 3,938 వసతి గృహాలకు నాణ్యమైన సన్నని బియ్యాన్ని ప్రత్యేక ప్యాకింగ్ తో నెల నెలా కొరియర్ ద్వారా పంపిణీ చేసే ఏర్పాట్లు చేస్తున్నామని, ఇందుకు ప్రత్యేకించి ఐదు గోదాములను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

**రబీలో 10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం**

నేటి నుండి రబీ సీజన్ ప్రారంభం అయిందని, ఈ రబీలో దాదాపు 10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలనే లక్ష్యాన్ని నిర్ధేశించుకోవడం జరిగిందని మంత్రి తెలిపారు. కేంద్రం అంచనాల మేరకు రాష్ట్రంలో ఈ రబీలో దాదాపు 13.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రాష్ట్రంలో పండించడం జరుగుతుందని, అందులో 10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు సిద్దం అవుతున్నామన్నారు. ఇందుకై 2,900 రైతు సహాయక కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఆయా కేంద్రాల్లో దాదాపు 12 వేల మంది సిబ్బంది పనిచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అదే విధంగా ఖరీఫ్ లో 35,93,443 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే సొమ్ము చెల్లిస్తామని మాట ఇచ్చి కేవలం 24 గంటల్లోనే రూ.8,279 కోట్లను రైతుల ఖాతాల్లోకి జమచేరుడం జరిగిందన్నారు. దేశంలోనే మొదటి సారిగా వాట్సాప్ ద్వారా ధాన్యం అమ్ముకునే అవకాశాన్ని కల్పించడం జరిగిందని, రైతులు తమ ఇష్టం వచ్చిన మిల్లులలోనే తమ ధాన్యాన్ని విక్రయించుకునే అవకాశాన్ని కల్పించడం జరిగిందన్నారు. దాదాపు 70 వేల మంది రైతులు ఈ వాట్సాప్ ద్వారా తమ వివరాలను పంపడం జరిగిందని, వారిలో దాదాపు 16 వేల మంది పూర్తి స్థాయిలో వాట్సాప్ ద్వారా తమ ఇష్టం వచ్చిన మిల్లుల్లో ధాన్యాన్ని విక్రయించుకోవడం జరిగిందన్నారు. జిపిఎస్ విదానాన్ని తీసుకురావడం జరిగిందని, గోతాలకు కూడా ఎటు వంటి లోటు లేకుండా తగు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అయితే ఇదే ఖరీఫ్ సీజన్ లో గత ప్రభుత్వ హయాంలో కేవలం 29 లక్షల మెట్రిక్ టన్ను ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేసి, రూ.6,500 కోట్లను చెల్లించడం జరిగిందన్నారు. మొత్తం మీద గతంతో పోల్చుకుంటే తమ ప్రభుత్వం 20 శాతం ఎక్కువగా ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం 4.95 లక్షల మంది రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేస్తే తమ ప్రభుత్వం నేటికి 5.60 లక్షల రైతుల వద్ద ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. 2023 మరియి 2024 సంవత్సరాల్లో నెల్లూరు జిల్లాలో గత ప్రభుత్వం ఒక్క బస్తా ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయలేదని, అయితే తమ ప్రభుత్వం నేటికి ఈ నెల్లూరు జిల్లాలో 75,410 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా పల్నాడు జిల్లాలో గతంలో 60 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేస్తే, ప్రస్తుతం తమ ప్రభుత్వం 14 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు.


# AU SMALL FINANCE BANK LIMITED (A SCHEDULED COMMERCIAL BANK)

నమోదిత కార్యాలయం:- 19-ఎ ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్ - 302001, రాజస్థాన్ (ఇండియా
CIN L36911RJ1996PLC011381

**అనుబంధం-IV-A (నియమం 8(6) నిబంధన చూడండి) స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకపు ప్రకటన**

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 (6) నిబంధనతో చదవబడిన ఆర్థిక ఆస్తుల సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 కింద స్థిరాస్తుల అమ్మకానికి ఈ-వేలం అమ్మకపు నోటీసు.
ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/తనఖాదారులు/ఖాతాదారు(లు) (ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ నుండి క్రెడిట్ సౌకర్యాన్ని పొందిన వారు, ఇది ఇప్పుడు AU **స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**తో విలీనం చేయబడింది, ఇది ఏప్రిల్ 2024 నుండి అమలులోకి వస్తుంది.) సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టిన క్రింద వివరించిన స్థిరాస్తులు, దీని నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనాన్ని AU **స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్)** యొక్క అధీకృత అధికారి తీసుకున్నారు, దీనిని ఇక్కడ AUSF B గా సూచిస్తారు. సెక్యూర్డ్ ఆస్తులు "ఎక్కడ ఉన్నది ఉన్నట్లుగానే", "ఏది ఉన్నది ఉన్నట్లుగానే", మరియు దిగువ పట్టికలో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి పొందడానికి ఈ-వేలం ద్వారా "ఏదైనా ఉంటే" అనే ఆధారంతో పాటు AUSFB అంటే సెక్యూర్డ్ క్రెడిటర్‌కు చెల్లించాల్సిన వడ్డీ, ఖర్చు, ఛార్జీలు మరియు ఖర్చులు కూడా ఉన్నాయి.

| రుణ ఖాతా సంఖ్య / రుణగ్రహీతల పేరు / సహ-రుణగ్రహీతలు / హామీదారులు /తనఖాదారులు | 13(2) డిమాండ్ నోటీసు తేది & మొత్తం | స్వాధీనం తేది | ఆస్తి వివరణ | ఆస్తి కోసం రిజర్వ్ దర | ఆస్తి కోసం ఎర్నెస్ట్ మనీ | ఇ-వేల తేది & సమయం | బిడ్ సబ్-మిసన్ తేది & సమయం | ఇ-వేలం టెండర్ సమర్పణ స్థలం | సంప్రదించండి వ్యక్తి మరియు సి.ఐ.ఆర్.టి. |
|---|---|---|---|---|---|---|---|---|---|
| A/c No.: 22660001285446 **ఎబోతు అశ్విన్ బాబు (రుణగ్రహీత)**, ఎబోతు అచ్యుతవల్లి (సహ-రుణగ్రహీత) | 20-జనవరి-24 Rs. 1140208/- 15-జనవరి-24 నాటికి పదకొండు లక్షల నలభై వేల రెండు వందల ఎనిమిది రూపాయలు మాత్రమే | 05-జూలై-24 | 220 చదరపు గజాల విస్తీర్ణం కలిగిన స్థిరాస్తి, అంటే చదరపు మీటర్లు 182.6 చదరపు మీటర్లు, సైట్ వాండ్ ఆర్‌సిసి భవనం, అందులో డి.ఎన్.1-173 ఆర్.ఎస్.నెం.124/6, కొత్తనవరసపురర్ గ్రామ పంచాయతీ ప్రాంతం, నరసపురం సబ్-డివిజన్, నరసపురం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా. కింది సరిహద్దులు మరియు కొలతలలో. | Rs. 1650000/- పదహారు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే | Rs. 165000/- ఒక లక్షా అరవై వేల రూపాయలు మాత్రమే | 07-మే-25 మ॥ 2.00 గం॥ల నుండి 4.00 గం॥ల వరకు 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో | 05-మే-25న లేదా అంతకు ముందు | నెం. 13/1/61 & 61/1, కాత్యాయనీ హైటెక్ కాంప్లెక్స్, సూర్యారావుపేట, కాకినాడ - 533001 | Sreebabu/rambabu, 8904097694/ 7204913784, sreebabu1.m@aubank.in/rambabu1.boppudi@aubank.in సంప్రదించు తేది: 01-మే-25 |
| A/c No.: 22660001330062 **గంటా సుబ్రహ్మణ్యం (రుణగ్రహీత)**, గంటా ఆదిలక్ష్మీ (సహ-రుణగ్రహీత) | 26-ఆగస్టు-24 Rs. 877443/- 19-ఆగస్టు-24 నాటికి ఎనిమిది లక్షల డెబ్బై ఏడు వేల నాలుగు వందల నలభై మూడు రూపాయలు మాత్రమే | 19-నవంబర్-24 | కృష్ణా జిల్లా గుడివాడ SRO గుడివాడ మండలం మోటూరు పంచాయతీ పరిధిలోని మోటూరులో స్థిరాస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ అయితే మొవ్వ వద్ద R S నెం 273లో 193 చదరపు గజాల విస్తీర్ణంలో RCC భవనంతో పాటు RCC భవనంతో పాటు అన్ని ఈజ్‌మెంట్ వెడల్పు హక్కులు కలిగిన వీరలక్ష్మికి చెందిన 2కియార్డ్ సౌత్ వెడల్పు ఆస్తిని కట్టబెట్టారు. ఘంటా శేషారావు యొక్క మార్గం మరియు ఆస్తి పశ్చిమ పంట కాలువ ఉత్తర పంట కాలువ | Rs. 1151000/- పదకొండు లక్షల యాభై ఒక్క వేల రూపాయలు మాత్రమే | Rs. 115100/- ఒక లక్షా పదిహేను వేల వంద రూపాయలు మాత్రమే | 07-మే-25 మ॥ 2.00 గం॥ల నుండి 4.00 గం॥ల వరకు 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో | 05-మే-25న లేదా అంతకు ముందు | నెం. 13/1/61 & 61/1, కాత్యాయనీ హైటెక్ కాంప్లెక్స్, సూర్యారావుపేట, కాకినాడ - 533001 | Sreebabu/rambabu, 8904097694/ 7204913784, sreebabu1.m@aubank.in/rambabu1.boppudi@aubank.in సంప్రదించు తేది: 01-మే-25 |
| A/c No.: 22660001359078 **ఎనుగంటి గోపి (రుణగ్రహీత)**, ఇ ప్రశాంతి (సహ-రుణగ్రహీత) | 16-ఆగస్టు-24 Rs. 1564301/- 13-ఆగస్టు-24 నాటికి పదిహేను లక్షల అరవై నాలుగు వేల మూడు వందల ఒక్క రూపాయలు మాత్రమే | 15-నవంబర్-24 | తిరుపతి జిల్లా- తిరుపతి గ్రామీణ ఉప- జిల్లా- రామచంద్రపురం మండలం - గణేశపురం గ్రామ పంచాయతీ- నెన్నూరు గ్రామ ఖాతాలు- కందాలవారిపల్లి గ్రామం, సర్వే నెం.82/7- H.D.No.5-51లోని అసెస్‌మెంట్ నెం.687లోని RCC ఇల్లు- సరిహద్దు తూర్పు నుండి పడమర వరకు 24.6 అడుగులు లేదా 7.467 మీటర్లు ఉత్తరం నుండి దక్షిణం వరకు 53.6 అడుగులు లేదా 16.306 మీటర్లు కొలతలు 1310.75 చదరపు అడుగులు లేదా 145.63 చదరపు గజాల స్థలం, దానిలో తూర్పు నుండి పడమర వరకు 24.67 అడుగుల కొలతలు కలిగిన RCC ఇల్లు నిర్మించబడింది. లేదా 7.467 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం వరకు 53.6 అడుగులు లేదా 16.306 మీటర్లు లేదా 1310.75 చదరపు అడుగులు నిర్మాణాలు మరియు ఫిక్చర్లతో కలిపి విద్యుత్ సేవ నం.5324106000226, మొదలైనవి. | Rs. 1980000/- పంతొమ్మిది లక్షల ఎనభై వేల రూపాయలు మాత్రమే | Rs. 198000/- ఒక లక్షా తొంభై ఎనిమిది వేల రూపాయలు మాత్రమే | 07-మే-25 మ॥ 2.00 గం॥ల నుండి 4.00 గం॥ల వరకు 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో | 05-మే-25న లేదా అంతకు ముందు | డోర్ నెం. 18/2/263/సి12, సియంఆర్ కాంప్లెక్స్ అశోక్ నగర్, తిరుపది - 517501 | Sreebabu/rambabu, 8904097694/ 7204913784, sreebabu1.m@aubank.in/rambabu1.boppudi@aubank.in సంప్రదించు తేది: 01-మే-25 |
| A/c No.: 23630000035673 **శాంత యం (రుణగ్రహీత)**, టి జగదీష్ కుమార్ (సహ-రుణగ్రహీత) | 26-ఆగస్టు-24 Rs. 1106113/- 19-ఆగస్టు-24 నాటికి పదకొండు లక్షల ఆరు వేల నూట పదమూడు రూపాయలు మాత్రమే | 15-నవంబర్-24 | తిరుపతి రిజిస్ట్రేషన్ జిల్లా పాకాల ఉప- జిల్లా చిత్తూరు జిల్లా - పూతలపట్టు మండలం - తేనేపల్లి గ్రామం- తేనేపల్లి గ్రామం మజార బి.జి.మిట్టూరు గ్రామం - ఖాళీగా ఉన్న స్థలం Sy.No.555/1A- ఈ మధ్య తూర్పు నుండి పడమర వరకు 54 అడుగులు లేదా 16.45 మీటర్లు ఉత్తరం నుండి దక్షిణం వరకు 37 అడుగులు లేదా 11.27 మీటర్లు. నిర్మాణంలో ఉన్న R.C.C భవనం యొక్క 1998 చదరపు అడుగులు లేదా 222 చదరపు గజాల స్థలం. | Rs. 1480000/- పద్నాలుగు లక్షల ఎనభై వేల రూపాయలు మాత్రమే | Rs. 148000/- ఒక లక్షా నలభై ఎనిమిది వేల రూపాయలు మాత్రమే | 07-మే-25 మ॥ 2.00 గం॥ల నుండి 4.00 గం॥ల వరకు 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో | 05-మే-25న లేదా అంతకు ముందు | నెం 4/368, సిబి రోడ్ గ్రీమ్స్‌పేట్, చిత్తూరు- 517002 | Sreebabu/rambabu, 8904097694/ 7204913784, sreebabu1.m@aubank.in/rambabu1.boppudi@aubank.in సంప్రదించు తేది: 01-మే-25 |
| A/c No.: 23630000039606 **కె శేఖర్ (రుణగ్రహీత)**, కె విజయ శాంతి (సహ-రుణగ్రహీత) | 25-జూన్-24 Rs. 989191/- 20-జూన్-24 నాటికి తొమ్మిది లక్షల ఎనభై తొమ్మిది వేల నూట తొంభై ఒక్క రూపాయలు మాత్రమే | 18-నవంబర్-24 | (కె. శేఖర్ కు అనుకూలంగా రిజిస్టర్ సెటిల్మెంట్ డీడ్ డాక్యుమెంట్ నం. 961/2023 తేదీ. 15- 03-2023 ప్రకారం) చిత్తూరు జిల్లా చిత్తూరు రిజిస్ట్రేషన్ జిల్లా కార్వేటినగరం ఉప జిల్లా శ్రీరంగరాజపురం మండలం నం. 48 కటికపల్లె గ్రామం సైట్ నెం. 174/1 ఇంటి ఖాళీ స్థలంలో A.C. 0.81 సెంట్లు విస్తీర్ణంలో ఉంది. ఈ స్థలం తూర్పు నుండి పడమర వరకు 33 అడుగులు లేదా 10.058 మీటర్లు. ఉత్తరం నుండి దక్షిణం వరకు 40 అడుగులు లేదా 12.192 మీటర్లు. ప్రకటన 1320 చదరపు అడుగులు లేదా 147 చదరపు గజాల స్థలం. | Rs. 1360000/- పదమూడు లక్షల అరవై వేల రూపాయలు మాత్రమే | Rs. 136000/- ఒక లక్షా ముప్పై ఆరు వేల రూపాయలు మాత్రమే | 07-మే-25 మ॥ 2.00 గం॥ల నుండి 4.00 గం॥ల వరకు 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో | 05-మే-25న లేదా అంతకు ముందు | నెం 4/368, సిబి రోడ్ గ్రీమ్స్‌పేట్, చిత్తూరు- 517002 | Sreebabu/rambabu, 8904097694/ 7204913784, sreebabu1.m@aubank.in/rambabu1.boppudi@aubank.in సంప్రదించు తేది: 01-మే-25 |
| A/c No.: 23660000075537 **ధార రత్నమ్మ (రుణగ్రహీత)**, ధార మస్తానయ్య (సహ-రుణగ్రహీత) | 20-జనవరి-24 Rs. 1142311/- 15-జనవరి-24 నాటికి పద్నాలుగు లక్షల నలభై రెండు వేల మూడు వందల పదకొండు రూపాయలు మాత్రమే | 21-జూన్-24 | తిరుపతి జిల్లా తిరుపతి రిజిస్ట్రేషన్ జిల్లా నాయుడుపేట ఉప జిల్లా నాయుడుపేట మడల్ నాయుడుపేట మునిసిపాలిటీ, తుమ్మూరు గ్రామం సర్వే నం. 243-1 ఆ స్థలంలో 7వ వార్డు 2వ బ్లాక్ నిర్మించిన RCC భవనం పాత డోర్ నంబర్. 7-2-59 కొత్త డోర్ నంబర్. 1-2-282. 117 చదరపు అడుగులు లేదా 130.77 చదరపు గజాలు లేదా 109.84 చదరపు మీటర్లు లేదా 16 అంకణం 25 చదరపు అడుగుల ఖాళీ స్థలం మరియు ఆ స్థలంలో నిర్మించిన భవనం 473 చదరపు అడుగులు లేదా 06 అంకణం మరియు ఆ భవనం విద్యుత్ సర్వీస్ నంబర్. 3611241001057 అసెస్‌మెంట్ నంబర్. 1153008840 అన్ని గృహ వస్తువులు సాధారణ ప్రవేశం మరియు నిష్క్రమణ అన్ని సౌలభ్య హక్కులు మరియు భవనం దానిపై ఉన్న అన్ని ఫిక్చర్లు మరియు ఫిట్టింగ్‌లు. | Rs. 1450000/- పద్నాలుగు లక్షల యాభై రూపాయలు మాత్రమే | Rs. 145000/- ఒక లక్షా నలభై ఐదు వేల రూపాయలు మాత్రమే | 07-మే-25 మ॥ 2.00 గం॥ల నుండి 4.00 గం॥ల వరకు 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో | 05-మే-25న లేదా అంతకు ముందు | AU Small Finance Bank, నెం. 7/1/220, శివాలయం వీధి, ఓల్డ్ శ్రీ కాళహస్తి రోడ్, నాయుడుపేట, ఆంధ్రప్రదేశ్ | Sreebabu/rambabu, 8904097694/ 7204913784, sreebabu1.m@aubank.in/rambabu1.boppudi@aubank.in సంప్రదించు తేది: 01-మే-25 |
| A/c No.: 23660000566973 **సి మణి (రుణగ్రహీత)**, సి సుజాత (సహ-రుణగ్రహీత) | 26-ఆగస్టు-24 Rs. 1058521/- 19-ఆగస్టు-24 నాటికి పది లోల యాభై ఎనిమిది వే ఐదు వందల ఇరవై ఒక్క రూపాయలు మాత్రమే | 20-నవంబర్-24 | చిత్తూరు జిల్లాకు చెందని ఆస్తి - పలమనేర్ ఉప- జిల్లా-చ.ఇ. ఇట్టూరు జెడ్.పి, పలమనేర్ మండలం మరియు మండల పరిషత్ - పలమనేర్ మునిసిపాలిటీ - పలమనేర్ గ్రామ ఖాతాలు - పలమనేర్ టౌన్-పాత పేట-వార్డ్ నెం -3-345 రాజీవ్ గాంధీ నగర్ నివాస ప్రాంతం సర్వే నెం -308/2 తూర్పు నుండి పశ్చిమానికి కొలిచే -27.5 అడుగులు మరియు దక్షిణానికి ఉత్తరం -20.75 అడుగులు ADM తూర్పుకు చేరుకుంటుంది -570.62 చదరపు అడుగులు | Rs. 1600000/- పదహారు లక్షల రూపాయలు మాత్రమే | Rs. 160000/- ఒక లక్షా అరవై వేల రూపాయలు మాత్రమే | 07-మే-25 మ॥ 2.00 గం॥ల నుండి 4.00 గం॥ల వరకు 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో | 05-మే-25న లేదా అంతకు ముందు | S.O, 273, లక్ష్మీ నగర్ కాలనీ ఓల్డ్ హైస్కూల్,చిత్తూరు జిల్లా, పలమనేరు, ఆంధ్రప్రదేశ్ | Sreebabu/rambabu, 8904097694/ 7204913784, sreebabu1.m@aubank.in/rambabu1.boppudi@aubank.in సంప్రదించు తేది: 01-మే-25 |
| A/c No.: 23660000595098 **పనబాక శ్రీనివాసులు (రుణగ్రహీత)** పనబాక రామమ్మ (సహ-రుణగ్రహీత) | 15-మే-24 Rs. 976761/- 02-మే-24 నాటికి తొమ్మిది లక్షల డెబ్బై ఆరు వేల ఏడు వందల అరవై ఒక్క రూపాయలు మాత్రమే | 25-సెప్టెంబర్-24 | తిరుపతి జిల్లా, తిరుపతి జిల్లా రిజిస్ట్రేషన్, కోట సబ్-రిజిస్ట్రేషన్, వాకాడు మండలం, వాకాడు గ్రామ పంచాయతీ, వాకాడు గ్రామం, 17.22 నంకాలు లేదా 137.76 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఇంటి స్థలం మరియు 9.13 చదరపు అంకనంలు లేదా 657.36 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న RCC టెర్రస్డ్ భవనం బేరింగ్ అసెస్‌మెంట్ నెం.1057లో మరియు సర్వే నెం.116-6లో 1.01 అంకనంలు లేదా 72.72 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఆస్బెస్టాస్ షీట్ రూఫ్డ్ బాత్రూమ్‌లో కింది సరిహద్దులలో మరియు 17.22 అంకనంలు లేదా 137.76 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఇంటి స్థలంలో మరియు 9.13 చదరపు అంకనంలు లేదా 657.36 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న RCC టెర్రస్డ్ భవనం బేరింగ్ అసెస్‌మెంట్ నెం.1057లో మరియు 1.01 అంకణంల విస్తీర్ణంలో ఉన్న ఆస్బెస్టాస్ షీట్ రూఫ్డ్ బాత్రూమ్‌లో లేదా సర్వే నెం.116-6 మరియు విద్యుత్ సర్వీస్ నెం.3121249000641 లో 72.72 చదరపు అడుగులు | Rs. 1250000/- పన్నెండు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే | Rs. 125000/- ఒక లక్షా ఇరవై ఐదు వేల రూపాయలు మాత్రమే | 07-మే-25 మ॥ 2.00 గం॥ల నుండి 4.00 గం॥ల వరకు 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో | 05-మే-25న లేదా అంతకు ముందు | AU Small Finance Bank, నెం. 7/1/220, శివాలయం వీధి, ఓల్డ్ శ్రీ కాళహస్తి రోడ్, నాయుడుపేట, ఆంధ్రప్రదేశ్ | Sreebabu/rambabu, 8904097694/ 7204913784, sreebabu1.m@aubank.in/rambabu1.boppudi@aubank.in సంప్రదించు తేది: 01 మే-25 |
| A/c No.: 23660000649278 **పండితి సామ్యేలు (రుణగ్రహీత)** పండిటి వెంకట పద్మ (సహ-రుణగ్రహీత) | 15-మే-24 Rs. 869140/- 02-మే-24 నాటికి ఎనిమిది లక్షల అరవై తొమ్మిది వేల నూట నలభై రూపాయలు మాత్రమే | 15-నవంబర్-24 | పలనాడు జిల్లా నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, పిడుగురాళ్ల ఉప జిల్లా, రావుపాలెం మాడల్ పరిధిలో దేవరంపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని నెమలిపురి గ్రామం డి. నెం. 202లో 193-6 చదరపు గజాల ఖాళీ స్థలం (ప్రస్తుతం ఆస్తి పన్ను రసీదు ప్రకారం ఇల్లు ఉంది) దానికి సంబంధించిన అన్ని అనుబంధాలతో డోర్ నంబర్ 2-26తో అసెస్‌మెంట్ నంబర్ 226తో అమ్మకపు షెడ్యూల్ ఆస్తి యొక్క అన్ని సంపూర్ణ హక్కులతో మరియు సరిహద్దులతో. | Rs. 1380000/- పదమూడు లక్షల ఎనిమిది వేల రూపాయలు మాత్రమే | Rs. 138000/- ఒక లక్షా ముప్పై ఎనిమిది వేల రూపాయలు మాత్రమే | 07-మే-25 మ॥ 2.00 గం॥ల నుండి 4.00 గం॥ల వరకు 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో | 05-మే-25న లేదా అంతకు ముందు | నెం 1/315/2ఎ, 1వ అంతస్తు, మెయిన్ రోడ్, పిడుగురాళ్ళ గుంటూరు - 522413 | Sreebabu/rambabu, 8904097694/ 7204913784, sreebabu1.m@aubank.in/rambabu1.boppudi@aubank.in సంప్రదించు తేది: 01-మే-25 |
| A/c No.: 23660000672773 **బైరి దినేష్ (రుణగ్రహీత)** బైరి సౌభాగ్యం (సహ-రుణగ్రహీత) | 15-మే-24 Rs. 698281/- 02-మే-24 నాటికి ఆరు లక్షల తొంభై ఎనిమిది వేల రెండు వందల ఎనభై ఒక్క రూపాయలు మాత్రమే | 20-సెప్టెంబర్-24 | షెడ్యూల్ బైరి సౌభాగ్యంకు చెందినది అంశం సంఖ్య: 1) గతంలో తూర్పు గోదావరి జిల్లా కాకినాడ జిల్లాలో ఉన్న గంగనపల్లి గ్రామంలోని S. No. 89లోని D. నం. 1-109 అసెస్‌మెంట్ నంబర్ 85తో కూడిన RCC టెర్రస్డ్ ఇంటితో పాటు 140 చదరపు గజాలు లేదా 117.6 చదరపు మీటర్ల స్థలం. పైన పేర్కొన్న సరిహద్దులలో 140 చదరపు గజాలు లేదా 117.6 చదరపు మీటర్ల స్థలం, సాధారణ నీటి మార్గాలు కలిగిన RCC టెర్రస్డ్ ఇల్లు మరియు అన్ని సౌలభ్య హక్కులతో పాటు. షెడ్యూల్ బైరి దినేష్‌కు చెందినది: అంశం సంఖ్య: 2) D. నం. కలిగిన RCC టెర్రస్డ్ ఇంటితో పాటు 140 చదరపు గజాలు లేదా 117.6 చదరపు మీటర్ల స్థలం. గతంలో తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లాలో ఉన్న గంగనపల్లి గ్రామం కాకినాడ గ్రామీణ మండలం, కాకినాడ సముదాయంలో ఉన్న S. No. 89లోని 1-109 అసెస్‌మెంట్ నెం. 85. పైన పేర్కొన్న సరిహద్దులలో 140 చదరపు గజాలు లేదా 117.6 చదరపు మీటర్ల స్థలం, సాధారణ నీటి మార్గాలతో కూడిన RCC టెర్రస్డ్ ఇల్లు మరియు అన్ని సౌకర్య హక్కులతో పాటు. | Rs. 3400000/- ముప్పై నాలుగు లక్షల రూపాయలు మాత్రమే | Rs. 340000/- మూడు లక్షల నలభై వేల రూపాయలు మాత్రమే | 07-మే-25 మ॥ 2.00 గం॥ల నుండి 4.00 గం॥ల వరకు 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో | 05-మే-25న లేదా అంతకు ముందు | గ్రౌండ్ ఫ్లోర్ వార్డు నెం. 2, నెం5/12/36, నాగేశ్వర రావు వీధి, పెద్దాపురం, ఆంధ్రప్రదేశ్- 533437 | Sreebabu/rambabu, 8904097694/ 7204913784, sreebabu1.m@aubank.in/rambabu1.boppudi@aubank.in సంప్రదించు తేది: 01-మే-25 |
| A/c No.: 23660000763443 **మైలరి వెంకటేష్ (రుణగ్రహీత)** మైలరి రాధమ్మ (సహ-రుణగ్రహీత) | 25-జూన్-24 Rs. 1123740/- 20-జూన్-24 నాటికి పన్నెండు లక్షల ఇరవై మూడు వేల ఏడు వందల నలభై రూపాయలు మాత్రమే | 19-నవంబర్-24 | తిరుపతి జిల్లా, తిరుపతి జిల్లా రిజిస్ట్రేషన్, నాయుడుపేట సబ్-రిజిస్ట్రేషన్, నాయుడుపేట మండలం, నాయుడుపేట మునిసిపాలిటీ, ఎల్.ఎ.సాగరం అలియాస్ అగ్రహారపేట, 6వ వార్డు, 11వ బ్లాక్, పాత తలుపు నెం.6-11-34, కొత్త తలుపు నెం. 5-7-221, 1309 చదరపు అడుగులు లేదా 18 అనకానాలు మరియు 13 చదరపు అడుగులు లేదా 145.55 చదరపు గజాల విస్తీర్ణంలో ఇంటి స్థలం మరియు ప్రస్తుత RCC టెర్రస్డ్ బిల్డింగ్ బేరింగ్ అసెస్‌మెంట్ నెం. 559 చదరపు అడుగుల విస్తీర్ణంలో 1153006241, సర్వే నెం.8-10Bలో 68 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆస్బెస్టాస్ షీట్ రూఫ్డ్ బాతు గది మరియు కింది సరిహద్దులలోని 82 అడుగుల కాంపౌండ్ వాల్ మరియు 1309 చదరపు అడుగులు లేదా 18 అంకణాలు మరియు 13 చదరపు అడుగులు లేదా 145.55 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఇంటి స్థలంలో మరియు 559 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ప్రస్తుత RCC టెర్రస్డ్ భవనంలో అసెస్‌మెంట్ నెం.1153006241, సర్వే నెం.8-10Bలో 68 చదరపు అడుగులు మరియు 82 అడుగుల కాంపౌండ్ వాల్ ఉన్న ఆస్బెస్టాస్ షీట్ రూఫ్డ్ బాతు గది మరియు విద్యుత్ సర్వీస్ నెం.3611250024718 | Rs. 1590000/- పదిహేను లక్షల యాభై తొంభై వేల రూపాయలు మాత్రమే | Rs. 159000/- ఒక లక్షా యాభై తొమ్మిది వేల రూపాయలు మాత్రమే | 07-మే-25 మ॥ 2.00 గం॥ల నుండి 4.00 గం॥ల వరకు 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో | 05-మే-25న లేదా అంతకు ముందు | AU Small Finance Bank, నెం. 7/1/220, శివాలయం వీధి, ఓల్డ్ శ్రీ కాళహస్తి రోడ్, నాయుడుపేట, ఆంధ్రప్రదేశ్ | Sreebabu/rambabu, 8904097694/ 7204913784, sreebabu1.m@aubank.in/rambabu1.boppudi@aubank.in సంప్రదించు తేది: 01-మే-25 |
| A/c No.: 23660000855470 **వరుపుల అప్పన్న (రుణగ్రహీత)** వరుపుల వరలక్ష్మీ (సహ-రుణగ్రహీత) | 18-జూలై-24 17-జూలై-24 నాటికి ఆరు లక్షల ఎనభై ఎనిమిది వేల నూట ఎనభై నాలుగు రూపాయలు మాత్రమే | 19-నవంబర్-24 | 57.11 చదరపు గజాల విస్తీర్ణంలో RCC రూఫ్ టెర్రస్డ్ హౌస్ బేరింగ్ D.No.3- 132/9, అసెస్‌మెంట్ నం.701, జీరోయిట్ డ్రై సైట్.నెం. 3/2లో ఉంది. రేపూరు గ్రామం మరియు గ్రామ పంచాయతీ కాకినాడ గ్రామీణ మండలం, కాకినాడ SRO, గతంలో తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా సరిహద్దులో ఉంది. పైన పేర్కొన్న సరిహద్దుల లోపల సాధారణ మార్గాలు, నీటి మార్గాలు మరియు అన్ని సౌకర్యాలతో కూడిన RCC రూఫ్ టెర్రస్డ్ ఇల్లుతో పాటు 57.11 చదరపు గజాల విస్తీర్ణంలో స్థలం ఉంది. | Rs. 1220000/- పన్నెండు లక్షల ఇరవై వేల రూపాయలు మాత్రమే | Rs. 122000/- ఒక లక్షా ఇరవై రెండు వేల రూపాయలు మాత్రమే | 07-మే-25 మ॥ 2.00 గం॥ల నుండి 4.00 గం॥ల వరకు 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో | 05-మే-25న లేదా అంతకు ముందు | నెం. 13/1/61 & 61/1, కాత్యాయనీ హైటెక్ కాంప్లెక్స్, సూర్యారావుపేట, కాకినాడ - 533001 | Sreebabu/rambabu, 8904097694/ 7204913784, sreebabu1.m@aubank.in/rambabu1.boppudi@aubank.in సంప్రదించు తేది: 01-మే-25 |
| A/c No.: 23660001782149 **సరగడం సతీష్ కుమార్ (రుణగ్రహీత)** సరగడం లావణ్య (సహ-రుణగ్రహీత) | 28-ఆగస్టు-24 Rs. 1777225/- 13-ఆగస్టు-24 నాటికి పదిహేడు లక్షల డెబ్బై ఏడు వేల రెండు వందల ఇరవై ఐదు రూపాయలు మాత్రమే | 21-నవంబర్-24 | మొత్తం విస్తీర్ణం 35.458 చదరపు గజాలు లేదా 29.647 చదరపు మీటర్లు. మరియు గ్రౌండ్ ఫ్లోర్‌లో 315 చదరపు అడుగుల విస్తీర్ణంలో మరియు మొదటి అంతస్తులో 315 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడిన RCC ఇల్లు అసెస్‌మెంట్ నెం.1087004245 D. నం. 2-16-16 T.S. నం. 171 బ్లాక్ నెం. 3 కలిగిన వుడ్‌పేట వార్డ్ అనకాపల్లి పట్టణంలో మరియు GVMC అనకాపల్లి మండలం అనకాపల్లి మండలం అనకాపల్లి రిజిస్ట్రేషన్ జిల్లా మరియు అనకాపల్లి SRO అనకాపల్లి జిల్లా పరిమితుల్లో ఉంది. కొలతలు: తూర్పు నుండి పడమర 11.6 అడుగులు లేదా 3.50 మీటర్లు. ఉత్తరం నుండి దక్షిణం 27.9 అడుగులు లేదా 8.46 మీటర్లు. | Rs. 2060000/- ఇరవై లక్షల అరవై వేల రూపాయలు మాత్రమే | Rs. 206000/- రెండు లక్షల ఆరు వేల రూపాయలు మాత్రమే | 07-మే-25 మ॥ 2.00 గం॥ల నుండి 4.00 గం॥ల వరకు 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో | 05-మే-25న లేదా అంతకు ముందు | డోర్ నెం. 14/7/14, 1వ అంతస్తు, మెయిన్ రోడ్, అనకాపల్లి - 531001 | Sreebabu/rambabu, 8904097694/ 7204913784, sreebabu1.m@aubank.in/rambabu1.boppudi@aubank.in సంప్రదించు తేది: 01-మే-25 |
| A/c No.: 66170000029202 **టి. ఠాగూర్ (రుణగ్రహీత)** శ్రీ/శ్రీమతి టి. ఛాముండేశ్వరి (సహ-రుణగ్రహీత) | 01-జూలై-24 Rs. 409815/- 17-జూన్-24 నాటికి నాలుగు లక్షల తొమ్మిది వేల ఎనిమిది వందల పదిహేను రూపాయలు మాత్రమే | 12-ఫిబ్రవరి-24 | చితియూర్ జిల్లాలో ఉన్న స్థిరాస్తిలోని ఆ భాగం అంతా. చిత్తూరు ఉప అంతా జిల్లా, చితియూర్ మండలం, దిగుమంగసపాలి వేతనం. పంచాయత్. ఖాతాలు - S.No.554-2. RCC రూఫ్ రెసిడెంట్ భవనం డోర్ నంబర్ 11-12. తూర్పు నుండి పడమరకు 32.6 అడుగులు లేదా 9-943 మీటర్లు మరియు ఉత్తరం నుండి దక్షిణానికి 20 అడుగులు లేదా 6-1 మీటర్లు కొలుస్తుంది. మొత్తం 652 చదరపు అడుగులు లేదా 72.44 చదరపు గజాలు. ఈ గ్రౌండ్ ఫ్లోర్ RCC ఇంట్లో 652 చదరపు అడుగులు, ప్రస్తుత మరియు భవిష్యత్తు నిర్మాణాలు ఉన్నాయి- మరియు సరిహద్దులు ఉన్నాయి. | Rs. 760000/- ఏడు లక్షల అరవై వేల రూపాయలు మాత్రమే | Rs. 76000/- Rs. ఏడు లక్షల ఆరు వేల రూపాయలు మాత్రమే | 07-మే-25 మ॥ 2.00 గం॥ల నుండి 4.00 గం॥ల వరకు 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో | 05-మే-25న లేదా అంతకు ముందు | నెం 4/368, సిబి రోడ్, గ్రీమ్స్‌పేట, చిత్తూరు-517002 | Sreebabu/rambabu, 8904097694/ 7204913784, sreebabu1.m@aubank.in/rambabu1.boppudi@aubank.in సంప్రదించు తేది: 01-మే-25 |

**ఈ-వేలం అమ్మకం యొక్క నిబంధనలు మరియు షరతులు:-**

(1.) సెక్యూర్డ్ ఆస్తి యొక్క ఇ-వేలం అమ్మకం సెక్యూర్డ్ క్రెడిటర్ అంటే AUSFB తరపున మరియు వారి తరపున "ఎక్కడ ఉందో అలాగే", "ఏదో అలాగే", "ఏదో ఉన్నది అలాగే" మరియు "నో రికోర్స్" ప్రాతిపదికన జరుగుతుంది మరియు పేర్కొన్న ఆస్తిపై ఎటువంటి తెలిసిన భారం లేదు. (2.) ఆన్‌లైన్ ఈ-వేలం అమ్మకంలో పాల్గొనడానికి, బిడ్ డాక్యుమెంట్, పాన్ కార్డ్ కాపీలు, కంపెనీ విషయంలో బోర్డు రిజల్యూషన్ మరియు ఫోటో ఐడి, చిరునామా రుజువును EMDతో పాటు సమర్పించాలి, దీనిని MSME AUCTION POOL AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ ఖాతా, కరెంట్ ఖాతా నం.1921201121711599 AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ ఐదవ మరియు ఆరవ అంతస్తు సన్నీ బిగ్ జంక్షన్ STC ఖస్రా నం. 64 నుండి 67, గ్రామ్ సుఖైపురా న్యూ అతిష్ మార్కెట్ జైపూర్ 302020,1FSC కోడ్: AUBL0002011, ఆన్‌లైన్ బిడ్ సమర్పించిన తర్వాత, దానిని ఉపసంహరించుకోలేరు. ఇంకా బిడ్డర్ సమర్పించిన ఏదైనా EMD, రద్దు చేయబడిన చెక్కు కాపీతో RTGS/NEFT/DD యొక్క UTR/Ref no/DD No ని ఈ క్రింది ఈమెయిల్ ID లకు అంటే auctions@aubank.in కు పంపవలసి ఉంటుంది (3.) ఆసక్తిగల పాల్గొనేవారు/బిడ్డర్లు అందరూ నిబంధనలు & షరతులు సహ మరిన్ని వివరాల కోసం https://sarfaesi.auctiontiger.net & https://www.aubank.in/bank-auction వెబ్‌సైట్‌ను సందర్శించాలని, ఈ-వేలం అమ్మకపు ప్రక్రియలో పాల్గొనాలని కోరారు మరియు auctions@aubank.in యొక్క ఇ-మెయిల్‌ను కూడా సంప్రదించాలని సూచించారు.
దయచేసి గమనించండి: - ఇది పైన పేర్కొన్న తేదీలో టెండర్ / ఇంటర్ సే బిడ్డింగ్ ద్వారా అమ్మకం గురించి పైన పేర్కొన్న రుణ ఖాతా యొక్క రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు/తనఖాదారులకు నియమం 9(1) తో చదవబడిన 15/30 రోజుల నోటీసు. ఇచ్చిన నోటీసు వ్యవధిలో రుణగ్రహీత వారి బకాయిలను పూర్తిగా తిరిగి చెల్లించకపోతే ఆస్తి అమ్మబడుతుంది.

స్థలం : ఆంధ్రప్రదేశ్ తేది : 28-03-2025

Authorised Officer AU Small Finance Bank Limited

సూర్య

# సంపాదకీయం

విజయవాడ
బుధవారం
2 ఏప్రియల్ 2025



editpage@suryaa.com

దాదాపు రెండున్నర శతాబ్దాల రాచరికం తర్వాత 2008 లో నేపాల్ ప్రజాస్వామ్య దేశంగా అవతరించింది. రాజుల పాలన నుండి,రాచరిక వ్యవస్థ నుండి నేపాల్ విముక్తం అయినప్పటికీ, ప్రజాస్వామ్య వ్యవస్థ మాత్రం నేపాల్ ప్రజల విశ్వాసాన్ని చూరగొనలేకపోయింది. రాచరికం పోయాక 17 సంవత్సరాల్లో 13 ప్రభుత్వాలు మారడం,నేపాల్ లోని రాజకీయ అస్థిరత్వానికి,అక్కడ ఉన్న సంక్షోభానికి ప్రత్యక్ష సంకేతంగా ఉంది. ప్రధాన మంత్రులు పదవిలో ఎక్కువ కాలం ఉండలేకపోయారు. ఈ తరచు మార్పుల వల్ల పాలన సక్రమంగా కొనసాగలేదు, దీని ఫలితంగా ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం తగ్గిపోయింది. నేపాల్లో రాజకీయ అవినీతి ప్రజాస్వామ్య వ్యవస్థను పూర్తిగా దెబ్బతీసింది. ప్రజాస్వామ్యం ద్వారా ఏర్పడిన ప్రభుత్వాలు అధికారాన్ని స్వప్రయోజనాల కోసం వినియోగించుకున్నాయి. అభివృద్ధి కార్యక్రమాల కోసం నిధులు కేటాయించినప్పటికీ, అవినీతి పాలబడ్డాయి. దీనితో ప్రజలు రాజకీయ నాయకులపై విశ్వాసం కోల్పోయారు.

మొత్తం మీద ఈ ప్రజాస్వామ్య పాలనలో అభివృద్ధి ఫలాలు చాలా మందికి అందలేదు. నిరుద్యోగం పెరిగింది, పేదరికం తగ్గించడానికి ఎటువంటి ప్రభావవం తమైన చర్యలు తీసుకోలేదు.పర్యాటకం, వ్యవసాయం, వాణిజ్య రంగాలలో సరైన ప్రణాళికలు లేకపోవడం నేపాల్ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసింది. చాలామంది నేపాలీలు విదేశాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. నేపాల్లో

## నేపాల్ లో రాచరిక వ్యవస్థ?

రాజకీయ పార్టీలు పరస్పరం పోటీ పడి, ప్రభుత్వాలను అస్థిరపరిచే ప్రయత్నం చేశాయి. ప్రధాన రాజకీయ పార్టీలు, ప్రత్యేకించి నేపాల్ కాంగ్రెస్ (ఎన్సి), కమ్యూనిస్ట్ పార్టీ (సిపి ఎన్ -యు ఎం ఎల్ ), మావోయిస్టులు (సి పి ఎన్ - ఎం సి ) పరస్పరం విభేదించుకుంటూ వచ్చాయి. ఈ విభేదాలు దేశ అభివృద్ధికి పెద్ద అడ్డంకిగా మారాయి.

మావోయిస్టు గెరిల్లా ఉద్యమం 1996 నుండి 2006 వరకు దేశాన్ని కలవరపెట్టింది.2006లో శాంతి ఒప్పందం కుదిరినా, మావోయిస్టులు సంపూర్ణంగా రాజకీయ విధానాలను అంగీకరించలేకపోయారు.వారు రాజకీయ వ్యవస్థలోకి వచ్చాక కూడా దేశాన్ని స్థిరపరచడంలో విఫలమయ్యారు. నేపాల్ 2008 వరకు ప్రపంచంలో ఏకైక హిందూ రాజ్యం. కానీ, తర్వాత దీన్ని గణతంత్ర దేశంగా మార్చారు. కొన్ని హిందూ వర్గాలు, సంప్రదాయ వాదులు నేపాల్ను మళ్లీ హిందూ రాజ్యంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ హిందూ సంప్రదాయాలను దూరంగా ఉం చడం వల్ల, రాచరిక వ్యవస్థ పునరుద్ధరణకు మద్దతు పెరిగింది.

నేపాల్ భౌగోళికంగా భారతదేశం ,చైనాకు మధ్య ఉంది.నేపాల్ ప్రజాస్వామ్య ప్రభుత్వాలు రెండు దేశాలతో సంబంధాలను సరిగ్గా కొనసాగిన్చాలేక పోయాయి. చైనా కూడా బెల్ట్ అండ్ రోడ్ ప్రాజెక్టుల ద్వారా తన ప్రాభావాన్ని నేపాల్ లో పెంచుకుంది. విదేశీ ఒత్తిళ్లు కూడా నేపాల్ ప్రజాస్వామ్య స్థిరతను దెబ్బతీశాయి. నేపాల్లో ప్రజాస్వామ్యం విఫలమవడానికి ప్రధాన కారణాలు రాజకీయ అస్థిరత, అవినీతి, అభివృద్ధి లోపం, ఆర్థిక కష్టాలు, మావోయిస్టుల ప్రభావం, హిందూ రాజ్య స్థాపన డిమాండ్, భారతదేశం-చైనా సంబంధాలు సరిగ్గా లేకపోవడం , ప్రజాస్వామ్య పాలన ప్రజల అంచనాలకు అందుకోలేకపోవడం, ముఖ్యంగా ఈ కారణాల వల్లే ఇప్పుడు ఎక్కువమంది నేపాల్ వాసులు రాచరిక వ్యవస్థ వైపు ఆసక్తి చూపిస్తున్నారు. ప్రజల మద్దతు పెరిగినప్పటికీ, పార్లమెంట్లో రాజుకి, రాచరిక వ్యవస్థకి మద్ద తుదారుల సంఖ్య తక్కువ కావడంతో నేపాల్ లో రాచరిక వ్యవస్థ తిరిగి వచ్చే అవకాశాలు తక్కువే. నేపాల్ ప్రధాన మంత్రి కెపి శర్మ ఓలి కూడా రాచరిక వ్యవస్థను ఖండిస్తూ, "గ్యానేంద్ర రాజకీయంగా పోటీ చేయాలనుకుంటే 2027 ఎన్నికల్లో పోటీ చేయవచ్చు. రాజులను గుర్తించే రాజ్యాంగం మాకు లేదు",అని అన్నారు.ఇక గ్యానేంద్రను అప్పట్లో తొలగించడానికి కారణాలు గమనిస్తే, గ్యానేంద్ర షా 2002లో తన అన్న కుటుంబం హత్య చేయబడిన తర్వాత రాజుగా పదవి చేపట్టారు. మొదట ఆయన రాజకీయ అధికారాలు లేకుండా రాజుగా ఉన్నా, 2005లో సంపూర్ణ అధికారాన్ని స్వీకరించారు.ఆ సమయంలో ఆయన ప్రభుత్వాన్ని రద్దు చేసి, పార్లమెంటును రద్దు చేశారు. రాజకీయ నాయ కులు, పాత్రికేయులను జైలుకు పంపారు. టెలిఫోన్, ఇంటర్నెట్ వంటి సమాచార వ్యవస్థలను కత్తిరించారు. ఆర్మీని వినియోగించి దేశాన్ని పాలించారు. 2006లో, రాజకీయ పార్టీలు మరియు మావోయిస్టులు కలిసి నిరసనలు ప్రారంభించగా, 23 మంది నిరసనకారులు మరణించారు. గ్యానేం ద్ర రాజీనామా చేసి, అధికారాన్ని ప్రజాస్వామ్య ప్రభుత్వానికి అప్పగించాల్సి వచ్చింది. 2008లో నేపాల్ అధికారికంగా గణతంత్ర దేశంగా మారింది. ప్రజల అసమ్మతి,అవిశ్వాసం ఉన్న నేపాల్ లో పరిస్థితుల వల్ల రాచరిక వ్యవస్థ వచ్చినా ఆశ్చర్యపోనక్కర్లేదు. నేపాల్ ఒక చిన్న దేశమైనా, భౌగోళికంగా భారత దేశం , చైనాకు మధ్య కీలక స్థానంలో ఉంది. అందువల్ల, అక్కడ జరిగే రాజకీ య మార్పులు ఈ రెండు దేశాలపై ప్రత్యక్షంగా ప్రభావం చూపిస్తాయి. ప్రస్తు తం నేపాల్లో ప్రజాస్వామ్య ప్రభుత్వం ఉన్నప్పటికీ, అది తరచుగా భారతదేశంతో విభేదిస్తోంది. మావోయిస్టుల ప్రభావం ఉన్న తర్వాత, నేపాల్ కొంతవరకు చైనాకు దగ్గరైంది. కానీ, రాచరిక వ్యవస్థ తిరిగి వస్తే, నేపాల్ భారతదేశంతో సంబంధాలను మెరుగుపరిచే అవకాశముంది. నేపాల్ 2008కి ముందు ప్రపంచంలో ఏకైక హిందూ రాజ్యం.భారతదేశంలోని హిందూ సంప్రదాయ సంస్థలు, ముఖ్యంగా హిందూత్వ భావజాలం కలిగిన రాజకీయ పార్టీలు, నేపాల్ను మళ్లీ హిందూ రాజ్యంగా చూడాలని ఆశిస్తాయి. ఇది భారతదేశంలో కూడా హిందూ సంస్కృతి బలోపేతానికి ఉపయోగపడుతుంది. ప్రస్తుతం నేపాల్ ప్రజాస్వామ్య ప్రభుత్వంతో కొన్ని సరిహద్దు వివాదాలు ఉన్నాయి.రాజు పాలన వస్తే, నేపాల్ భారతదేశానికి మరింత అనుకూలంగా ఉండవచ్చు. కానీ, నేపాల్ పూర్తిగా స్వతంత్రంగా ఉండటానికి ప్రయత్నిస్తే, భారత్పై రాజకీయ ఒత్తిడి పెరుగుతుంది. నేపాల్లో కమ్యూనిస్ట్ ప్రభావం బలమైనప్పుడు, చైనా అక్కడ ఎక్కువ ప్రభావం చూపించగలిగింది. కానీ, రాచరిక వ్యవస్థ తిరిగి వస్తే, నేపాల్ భారతదేశం వైపు మరింత మొగ్గు చూపే అవకాశం ఉంది. దీని వల్ల నేపాల్ ద్వారా చైనా భారతదేశాన్ని ప్రభావితం చేయడానికి తగ్గిపోయే అవకాశం ఉంది. నేపాల్ చైనా ప్రభావం నుంచి బయట పడితే, భారతదేశానికి వ్యూహాత్మకంగా లాభమవుతుంది.ఏదేమైనా నేపాల్ రాజకీయ వ్యూహమే నేపాల్ భారత్ ,చైనా ల మధ్య ఎలాంటి పాత్ర ఇకనుండి పోషించబోతుంది అన్న విషయాన్ని స్పష్టం చేయగలదు.

# వివాహేతర సంబంధాల విషసంస్కృతి!




- హంతకులవుతున్న జీవిత భాగస్వాములు
- వివాహేతర సంబంధాల విషసంస్కృతి ఓ కారణం
- స్వేచ్ఛ కోసం వెతకడం, భావోద్వేగ అవసరాలు తీరకపోవడం మరిన్ని కారనాలు
- మొదట్లో ఉండే ప్రేమ, కొత్తదనం నెమ్మదిగా తగ్గిపోవడం, రోజువారీ జీవితంలో ఒత్తిడులు
- కొత్త అనుభూతుల కోసం బయటి ప్రపంచంలో అన్వేషణలు

తేజస్వి
హైదరాబాద్

భారతదేశంలో ప్రతి సంవత్సరం 275 మంది భర్తలు,225 మంది భార్యలు తమ జీవిత భాగస్వాముల చేతుల్లో హత్యకి గురవుతున్నారని ఐక్యరాజ్యసమితి అధ్యయనంలో వెలువడింది. భార్యాభర్తల మధ్య పొరపొచ్చాలు సహజం, కానీ ఇప్పుడు అవి హద్దు దాటి చాలా అపాయకారపరిస్థితికి నెడుతూ, ప్రాణాల మీదకి తీసుకువస్తున్నాయి. ఈ హత్యల్లో ఎక్కువ శాతం తమ అక్రమసంబంధాలకు జీవిత భాగస్వామి అడ్డు వస్తున్నారనో లేక వారికి తెలిసిపోతుందనో బీ మొత్తం మీద వారి అడ్డు తొలగించుకోవడానికి చేస్తున్నవే.అలాగే అవి బయట పడినప్పుడు ఆ అనైతిక బంధాన్ని సాగించిన భాగస్వామిని హత్య చేసే ఘటనలు కూడా ఉంటున్నాయి. గతంలో ఎంతో పవిత్రంగా భావించిన వివాహ బంధం ఇప్పుడు కొందరి చేతిలో భంగపడుతోంది. ఈ బంధంలో సంతృప్తిగా లేకపోవడం, వ్యక్తిగత స్వేచ్ఛ కోసం వెతకడం, భావోద్వేగ అవసరాలు తీరకపోవడం వంటి అనేక కారణాల వల్ల భార్యభర్తలు బయట సంబంధాలను కొనసాగిస్తున్నారు. అయితే, ఈ సంబంధాలు బయటపడినప్పుడు చాలా సందర్భాల్లో కోపంతో, అసహనంతో హత్యలు జరుగుతున్నాయి.

భార్యభర్తలు తమ వివాహ బంధంలో ఆనందంగా లేకపోవడం అనైతిక సంబంధాలకు దారి తీస్తోంది. పెళ్లి అనంతరం కొంతమందికి వారి భాగస్వామితో ప్రాథమిక ఆకర్షణ తగ్గిపోతుంది. మొదట్లో ఉండే ప్రేమ, కొత్తదనం నెమ్మదిగా తగ్గిపోవడం, రోజువారీ జీవితంలో ఒత్తిడులు పెరగడం వల్ల విరక్తి కలుగుతుంది. కొంతమంది మానసికంగా కలిసిపోలేకపోవడం, వ్యక్తిగతంగా అర్థం చేసుకోలేకపోవడం వల్ల కొత్త వ్యక్తుల వైపు ఆకర్షితులు అవుతారు. ముఖ్యంగా, వివాహ బంధంలో భావోద్వేగ కదలికలు అవసరమవుతాయి. భార్యభర్తలిద్దరూ ఒకరినొకరు అర్థం చేసుకోలేకపోతే, ఒకరి నుంచి మరొకరు దూరమవుతారు. ఈ కారణంగా, తమను నిజంగా అర్థం చేసుకోగలరనే నమ్మకంతో కొత్త వ్యక్తులతో సంబంధాలను కొనసాగించటం ప్రారంభిస్తారు.

భారతీయ సమాజంలో కొన్ని సంప్రదాయ పరమైన నిబంధనలు ఇప్పటికీ గట్టిగా ఉన్నప్పటికీ, ఆధునిక జీవనశైలి, సోషల్ మీడియా ప్రభావం పెరిగిన కారణంగా చాలా మంది వ్యక్తులు తన స్వంత జీవితాన్ని ఎలా గడపాలో స్వేచ్ఛగా నిర్ణయించుకుంటున్నారు. కొన్ని సందర్భాల్లో, పెళ్లికి ముందు ప్రేమలో ఉన్నవారు, వివాహం అయిన తర్వాత కూడా తమ గత బంధాన్ని మర్చిపోలేకపోతున్నారు. వారికి సాంప్రదాయ వివాహం అవసరం లేకుండా, తమ నిజమైన ప్రేమను కొనసాగించాలని అనుకుంటారు. కొంతమంది, తమ భర్త లేదా భార్య పట్ల ఆసక్తి కోల్పోయినప్పుడు, కొత్త అనుభూతుల కోసం బయటి ప్రపంచాన్ని అన్వేషించసాగుతారు.

ఇవే కాకుండా, అనైతిక సంబంధాలు పెరగడానికి సాంకేతికత కూడా ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది. సోషల్ మీడియా, డేటింగ్ యాప్లు, మెసేజింగ్ ప్లాట్ఫార్మ్ కొత్త సంబంధాలకు మార్గం సుగమం చేశాయి. గతంలో కొందరు వ్యక్తులు ఒకరినొకరు కలుసుకోవడానికి, పరిచయం పెంచుకోవడానికి సమయం పడుతుండేది. కానీ ఇప్పుడు వాట్సాప్, ఫేస్బుక్, టిండర్ లాంటి యాప్ల కారణంగా సులభంగా పరిచయాలు పెరిగిపోతున్నాయి. వీటి ద్వారా చాలా మంది రహస్య సంబంధాలను కొనసాగిస్తూ, తమ వివాహ బంధాన్ని పట్టించుకోకుండా సాగిపోతున్నారు.

అనైతిక సంబంధాలు బయటపడినప్పుడు కొందరు భర్తలు లేదా భార్యలు తీవ్ర కోపంతో హింసకు, హత్యలకు కూడా దిగుతున్నారు. భారతదేశం ఇప్పటికీ కుటుంబ గౌరవానికి అత్యంత ప్రాముఖ్యతనిచ్చే సమాజంగా కొనసాగుతుంది. ఒక కుటుంబ గౌరవానికి మచ్చ తెచ్చే స్థితిలో, కొంతమంది వ్యక్తులు కోపంతో హత్య చేయడానికి కూడా వెనుకాడడం లేదు. భార్యభర్తల అనైతిక సంబంధాలు బయటపడినప్పుడు అవమానం తట్టుకోలేక హత్యలు చేసే ఉదాహరణలు చాలా ఉన్నాయి. కొందరు పురుషులు తమ భార్యలను చితకబాదటం, చంపటం చేస్తే, కొంతమంది భార్యలు తమ భర్తలను విషప్రయోగం చేయడం, బలవంతంగా మానసిక క్షోభకు గురి చేయడం చేస్తున్నారు.కొన్ని సందర్భాల్లో, హత్యలు కేవలం కోపంతోనే కాకుండా భయంతో కూడా జరుగుతున్నాయి. ఒకరిపై మరొకరు అనుమానం పెంచుకొని, తమ పేరు చెడిపోతుందనే భయంతో హత్యలకు పాల్పడుతున్నారు. అనైతిక సంబంధాలు బయటపడితే, అది కుటుంబ సభ్యులపై, పిల్లలపై, సమాజంలో వారి గౌరవంపై ప్రభావం చూపుతుందని భావించి హత్యలు జరుగుతున్నాయి. భార్యలు లేదా భర్తలు విడాకులు తీసుకోవడానికి సిద్ధంగా లేకపోతే, లేదా ఆర్థికంగా బలహీనంగా ఉంటే, మోసపోయిన వ్యక్తి హత్య చేయాలని నిర్ణయించుకుంటాడు.కుటుంబ కలహాలు మరియు ఆస్తి సంబంధిత సమస్యలు కూడా హత్యలకు దారితీస్తున్నాయి. భార్య లేదా భర్త బహిరంగంగా అనైతిక సంబంధం పెట్టుకున్నప్పుడు, కుటుంబ ఆస్తిపై దోపిడీ జరగుతుందని భావించే వ్యక్తులు హత్య చేయడానికి కూడా వెనుకాడరు. కొంతమంది తాము సంపాదించిన ధనం వారి భార్య లేదా భర్తకు పోతుందని అనుకుంటూ కోపంతో హత్యలు చేస్తున్నారు. డబ్బున్న వ్యక్తులు తమ సామర్థ్యాన్ని దుర్వినియోగం చేసుకుంటూ వివాహేతర సంబంధాలను కొనసాగిస్తున్నారు.కొంతమంది ప్రముఖులు, సినీ తారలు, రాజకీయ నాయకులు ఇలా వ్యవహరించడం వల్ల సామాన్య ప్రజలు కూడా వీటిని అంగీకరిస్తున్నారు.

ఈ వివాహేతర సంబంధాల సమస్యకు పరిష్కారం కోసం, భార్యభర్తలు తమ మధ్య స్నేహభావాన్ని పెంపొందించుకోవాలి. పరస్పరం నమ్మకం, ఆప్యాయత, అవగాహన పెంచుకోవాలి. వివాహ జీవితాన్ని నిబద్ధతతో, నిజాయితీగా కొనసాగించేందుకు కృషి చేయాలి. కౌన్సెలింగ్ సేవలు అందుబాటులో ఉంటే వాటిని ఉపయోగించుకోవాలి. అనుమానాలను, అపోహలను పక్కనపెట్టి, అవగాహన పెంచుకోవడం ద్వారా ఈ సమస్యను తగ్గించుకోవచ్చు. భార్యభర్తలు మానసిక ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి. కోపాన్ని, అసహనాన్ని అదుపులో పెట్టుకోవడం ద్వారా నేర స్థాయికి వెళ్ళే పరిస్థితులను నివారించవచ్చు.


సమాజంలో పెరుగుతున్న అనైతిక సంబంధాలు మరియు వాటి కారణంగా హత్యలు జరగటం అనేది ఒక ప్రమాదకరమైన పరిస్థితి. మన సంప్రదాయాల్లో కుటుంబ విలువలు చాలా ప్రధానమైనవి.అయితే, ఇవి దెబ్బతినడం వల్ల కుటుంబం అనే వ్యవస్థ క్షీణించవచ్చు. వ్యక్తిగత నైతిక విలువలను పెంపొందించుకోవడం, సాంకేతికతను జాగ్రత్తగా ఉపయోగించడం, వివాహ బంధాన్ని సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా దీని పరిష్కారం సాధ్యమవుతుంది. భార్యభర్తల మధ్య నమ్మకం, ప్రేమ, పరస్పర అర్థం చేసుకోవడం ఉంటే, ఈ సమస్య నుంచి బయటపడటం సులభమవుతుంది.

# పేదరిక నిర్మూలన లక్ష్యంగా "జీరో పావర్టీ-పి4"

- పేదరికం లేని స్థితిని, సాధించడమే అంతిమ లక్ష్యం
- 2047 నాటికి లక్ష్యం సాధించాలని ప్రణాళికలు
- ఇప్పటికే 20 లక్షల అత్యంత వెనుకబడిన కుటుంబాల గుర్తింపు
- వాటిని పి4 సాయంతో బగారు కుటుంబాలుగా చేస్తానంటున్న సిఎం

తరిగోపుల నారాయణస్వామి
9490738499

2047 నాటికి రాష్ట్రంలో పేదరిక నిర్మూలన లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "జీరో పావర్టీ-పి4" కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ,స్వర్ణ ఆంధ్ర-2047 లక్ష్యంలో భాగం. ప్రభుత్వ-ప్రైవేట్, ప్రజల భాగస్వామ్యాల ద్వారా ,కుటుంబాలను బలోపేతం చేయడంపై దృష్టి సారించింది. ఈ పథకం యొక్క ముఖ్య లక్ష్యాలు,పేదరిక నిర్మూలన, 2047 నాటికి, ఆంధ్రప్రదేశ్లో పేదరికం లేని స్థితిని, సాధించడమే అంతిమ లక్ష్యం. ఆర్థిక అసమానతలను తగ్గించడానికి, ప్రభుత్వం, అత్యంత ధనవంతులు మరియు తెలుగు ప్రవాసుల మధ్య సహకారాన్ని ప్రోత్సహిస్తుంది.ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ,ఇంటి స్థలాలు, పారిశుద్ధ్య సౌకర్యాలు, కుళాయి నీటి కనెక్షన్లు, %ూ+% కనెక్షన్లు, మరియు హై-స్పీడ్ ఇంటర్నెట్ యాక్సెస్ వంటి అవసరమైన సౌకర్యాలను అందించడం ఈ కార్యక్రమం లక్ష్యం ,రాష్ట్ర ప్రభుత్వం, 20 లక్షల అత్యంత వెనుకబడిన కుటుంబాలను, గ్రామస్థాయి , నియోజకవర్గస్థాయి , జిల్లాస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు, అనేక విశ్లేషణలు మరియు సర్వేల ద్వారా గుర్తించినది. ఈ పథకంలో ప్రధానంగా లబ్ధిదారులను, బంగారు కుటుంబాలుగాను, వారికి సహాయ పడే వారిని, మార్గదర్శకులుగా పిలుస్తారు.మార్గదర్శుల పాత్ర లేదా సంపన్న వ్యక్తులు, ఈ కుటుంబాలకు ఆర్థిక సహాయం, మార్గదర్శకత్వం మరియు వృత్తిపరమైన మార్గదర్శకత్వాన్ని అందిస్తారు. ఈ పథకంలో ప్రభుత్వం ఎలాంటి ఆర్థిక సహాయం చేయదు , కేవలం ప్రభుత్వం అనుసంధాన వ్యవస్థగా మాత్రమే వ్యవహరిస్తుంది . అలాగే ఈ పథకంలో భాగస్వాములు అయిపోయినటువంటి కుటుంబాలకు ,ప్రభుత్వము నుండి వచ్చే సంక్షేమ పథకాలకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. సంక్షేమ పథకాలు ఈ కుటుంబాలకు అందుతాయి అని ,ప్రభుత్వం చెప్పినది . %ూ%4 ప్లాట్ఫారమ్ ట్రాక్ చేయబడుతుంది, లావాదేవీలు మరియు మద్దతును సులభతరం చేస్తుంది. ఈ పథకం ద్వారా ఆశించిన ఫలితాలు, సమిష్టి ఆర్థిక వృద్ధి.ఈ కార్యక్రమం, సమ్మిళిత ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడం, సంపన్నులు మరియు వెనుకబడిన వారి మధ్య ఆర్థిక విభజనను తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంది.సామాజిక ఉద్ధరణ అనగా కుటుంబాలను శక్తివంతం చేయడం ద్వారా, ఈ చొరవ సంఘాలను ఉద్ధరించడానికి మరియు సామాజిక ఆర్థిక పురోగతిని ప్రోత్సహించడానికి ప్రయత్నిస్తుంది. పేదరిక నిర్మూలనకు నమూనాగా ఈ పథకమును భావించవచ్చు. భారతదేశంలో పేదరిక నిర్మూలన నమూనాలకు ఈ పథకం ఆదర్శంగా నిలవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావిస్తోంది. ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజల మధ్య కొనసాగే ఈ కొత్త పథకం, బహుళ ప్రయోజన కారిగా తీర్చిదిద్దితే ,భారతదేశంలోనే ఒక సరికొత్త ఆర్థిక విప్లవం మొదలవుతుందని చెప్పవచ్చు. నిజానికి ప్రజల యొక్క తలసరి ఆదాయం పెరగకపోవడానికి ప్రధాన కారణం, విద్య, వైద్యము మరియు ఎక్కువగా ఇతర రంగాలకు చెందిన ప్రైవేటు వ్యవస్థల వైపు, ప్రజలు మల్లడమే ప్రధాన కారణం. కనుక ఈ పథకం ప్రధానంగా, విద్య, వైద్యం, తదితర ప్రధాన రంగాల మీద దృష్టి సారిస్తే, ప్రజల యొక్క తలసరి ఆదాయం పెరుగుతుంది. ఫలితంగా రాష్ట్రం ఆర్థికంగా సుసంపన్నం అవుతుంది. ఈ పథకంలో ప్రభుత్వం ఒక ఉత్ప్రే రకంగా పనిచేస్తుంది. కనుక ,కుటుంబాల తలసరి ఆదాయం పెరిగే వాటి మీద ప్రభుత్వం మార్గదర్శకాలు ఇవ్వవలెను. మార్గదర్శకులు ప్రధానంగా, బంగారు కుటుంబాలకు ప్రత్యక్షంగా ధన సహాయం చేయకూడదు, వారి చేసే సహాయములో శ్రమతో కూడిన ఉపాధిని




కల్పించవలెను. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో, పాడి పరిశ్రమను ప్రోత్సహించటంలో భాగంగా బంగారు కుటుంబాలకు ఆవులను, గేదెలను అలాగే వృత్తిపరమైన కుటుంబాలకు ఆ వృత్తికి చెందినటువంటి ప్రోత్సాహమును ఇవ్వవలయును ,అలాగే మంచి విద్యను అందించుటకు సహాయం చేయవలెను, చైనా సామెత ఈ పథకంలో ముఖ్య భాగం కావలెను," చేపలు ఇవ్వడం కన్నా ,చేపను పట్టడం నేర్పించవలెను" అనే భావన ఈ పథకం యొక్క ప్రధాన ఉద్దేశం కావలెను. అలాగే ఈ పథకం వలన కుటుంబాల మరియు సమాజ స్థితిగతులు మారుతున్నాయా లేదా అనే విషయమును నిశితంగా దృష్టి సారించి, ఈ పథకం అత్యంత ప్రయోజన కారిగా మారేటట్లు చూడవలసిన బాధ్యత, ప్రభుత్వ యంత్రాంగం మీద ఉన్నది. ఈ పథకం విజయవంతం అయితే, భారతదేశంలోనే సరికొత్త చరిత్ర లిఖించవచ్చు. కారణం, ఆర్థిక అసమానతలు లేని సమాజం తయారు చేయుటలో ,విజయం సాధించవచ్చు. ఈ పథకం విజయవంతం కావాలి అంటే బంగారు కుటుంబం వారు ,మార్గదర్శకులు ఇచ్చే ప్రోత్సాహాన్ని చిత్తశుద్ధితో స్వీకరించి, శ్రమతో కూడిన ఉపాధి పొందే ప్రయత్నం చేయవలెను. ఈ విధంగా ప్రభుత్వం కూడా వారిని ప్రేరేపించవలయును. ఈ పథకం విజయవంతమై, సుసంపన్నమైన ఆంధ్రప్రదేశ్ తయారు కావలెనని, మనము ఆశిద్దాం.

# హరిత వ్యవసాయం లాభదాయకమేనా ?

ప్రస్తుతం మనదేశ జనాభా సుమారుగా నూట నలభై కోట్లకు పైగానే ఉంది. కానీ అనేక కారణాలవలన పంటభూమి విస్తీర్ణం రోజురోజుకి తగ్గుతూనే ఉంది. దీని వలన ఆహార భద్రతకు ప్రాధాన్యత పెరుగుతోంది. సంప్రదాయ వ్యవసాయంలో అనిశ్చిత వర్షాలు, కరువులు, వరదలు, ఇతర వాతావరణ వైపరీత్యాలు మూలన పంటల దిగుబడిని ప్రభావితం చేస్తున్నాయి. భూ వాతావరణంలో ఉష్ణోగ్రతలు పెరగడం వలన పంటల దిగుబడి తగ్గిపోతున్నది. వ్యవసాయానికి అవసరమైన నీరు లభ్యంకాక పంటలు ఎండిపోతున్నాయి. లోతుగా బోర్లువేయడం వలన భూగర్భ జలాలు ఇంకిపోతున్నాయి. రసాయన ఎరువులు, పురుగు మందులను అధికంగా వాడడంవలన నేల సారం క్షీణించిపోతుంది. దానితోపాటు పర్యావరణం కలుషితం అవుతుంది. నేల కోత వలన, పంటలను తెగుళ్ళు, వ్యాధులు ఆశించడం వలన పంటల దిగుబడి తగ్గిపోతుంది. వ్యవసాయ కార్మికుల సంఖ్య తగ్గడం, వేతనాలు పెరగడం వలన పంట ఉత్పత్తి ఖర్చులు పెరుగుతున్నాయి. ఆధునిక వ్యవసాయ పద్ధతుల గురించి రైతులకు తగినంత అవగాహన ఉండడంలేదు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం వలన దిగుబడి పెరుగుతుందని రైతులకు తెలియదు. ఈ సవాళ్లను అధిగమించడానికి, రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించాలి. ఇందులో గ్రీన్ హౌస్ వ్యవసాయం చెప్పుకోదగినది.

**గ్రీన్ హౌస్ వ్యవసాయం అంటే ?**గ్రీన్హౌస్ వ్యవసాయం అనేది ఒక వినూత్న వ్యవసాయ నమూనా. స్థిరమైన ఆహార ఉత్పత్తిని సాధించడానికి ఒక సాధనం. నియంత్రిత వాతావరణాన్ని అందించే, కఠినమైన వాతావరణ పరిస్థితులు, తెగుళ్లు, వ్యాధుల నుండి మొక్కలను రక్షించే మూసివున్న నిర్మాణాలలో (గ్రీన్హౌస్లు) పంటలను పండించడం. ప్రత్యేకంగా తయారుచేసిన ఒక కట్టడంలో పంటలను పండించడం. ఈ కట్టడం సాధారణంగా గాజు లేదా ప్లాస్టిక్ వంటి పారదర్శక పదార్థాలతో నిర్మించబడి ఉంటుంది. దీని వలన సూర్యరశ్మి లోపలికి ప్రసరించి లోపల వేడిని నిలుపుతుంది. ఈ వేడి వలన మొక్కలు వేగంగా, ఆరోగ్యంగా పెరుగుతాయి. గ్రీన్ హౌస్ వ్యవసాయ ముఖ్య ఉద్దేశ్యం పంటలకు అనుకూలమైన వాతావరణ పరిస్థితులను సృష్టించడం.

**శాస్త్రీయత సూత్రం:**సూర్యుని కాంతి పైకప్పు ద్వారా లోపలికి ప్రవేశించి భూమిని, మొక్కలను వేడి చేస్తుంది. ఈ వేడిని పైకప్పు బయటికి పోకుండా నిరోధించడం వలన లోపల ఉష్ణోగ్రత పెరుగుతుంది. ఈ ప్రక్రియనే గ్రీన్ హౌస్ ప్రభావం అంటారు. లోపల ఉష్ణోగ్రత, తేమ, కాంతి, గాలి ప్రసరణ వంటి వాతావరణ పరిస్థితులను నియంత్రించే అవకాశం ఉండడం మూలాన పంటలకు అనుకూలమైన పరిస్థితులను కల్పించి దిగుబడి పేరుడుతుంది.

**గ్రీన్ హౌస్ వ్యవసాయం ఆవశ్యకత:**గ్రీన్ హౌస్ వ్యవసాయంలో వాతావరణ పరిస్థితులను (ఉష్ణోగ్రత, తేమ, కాంతి) నియంత్రించడం ద్వారా ఈ నష్టాన్ని తగ్గిస్తుంది. తక్కువ భూమిలో ఎక్కువ దిగుబడి అందిస్తుంది. నీటిని సమర్థవంతంగా ఉపయోగించి నీటి కొరతను అధిగమించవచ్చు. రసాయన ఎరువులు, పురుగు మందుల వాడకం చాలా తక్కువగా వాడడం వలన పండించిన పంటలు నాణ్యంగా ఉంటాయి. వాతావరణ పరిస్థితులు అనుకూలించని సమయంలోనూ, సాధారణ వాతావరణంలో పండించడానికి వీలుకాని విలువైన పంటలను పండించవచ్చు. దీని వలన సంవత్సరం పొడవునా పంటలు అందుబాటులో ఉంటాయి. ఈ పద్ధతిలో నేలకోతకు గురికాదు. పంటలను తెగుళ్ళు, వ్యాధులు, వాతావరణ వైపరీత్యాల నుండి రక్షించవచ్చు. తక్కువ భూమిలో ఎక్కువ దిగుబడి పొందవచ్చు.

**అనుకూలతలు ప్రతికూలతలు:**గ్రీన్ హౌస్ వ్యవసాయం ప్రధానంగా అధిక విలువైన, వాతావరణ నియంత్రణ అవసరమయ్యే పంటలకు అనుకూలంగా ఉంటుంది. కొన్ని పంటలు గ్రీన్ హౌస్ వాతావరణంలో బాగా పెరుగుతాయి. టమోటాలు, దోసకాయలు, మిరపకాయలు, కరివేపాకు, గులాబీలు, లిల్లీలు, స్ట్రాబెర్రీలు, ద్రాక్ష, పుచ్చకాయలు, ఔషధ మొక్కలు, నారు మొక్కలకు గ్రీన్ హౌస్ వ్యవసాయం మరింత అనుకూలంగా ఉంటుంది. అనేక ప్రయోజనాలు ఉన్నప్పటికీ, కొన్ని ప్రతికూలతలు కూడా ఉన్నాయి. గ్రీన్ హౌస్ నిర్మాణం, పరికరాల నిర్వహణకు అధిక పెట్టుబడి అవసరం. చిన్న, సన్నకారు రైతులకు ఇది చాలా ఖర్చుతో కూడుకున్నది. రైతులకు తగిన సాంకేతిక నైపుణ్యాలు లేవు. ఈ రంగానికి సంబంధించి మనదేశంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఇంకా పూర్తి స్థాయిలో అందుబాటులోకి రాలేదు. గ్రీన్ హౌస్ లోపల ఉష్ణోగ్రత, తేమ, కాంతిని నియంత్రించడానికి విద్యుత్, నీరు అవసరం. కావలసిన ఉష్ణోగ్రతలను నిర్వహించడానికి, కాంతిని అందించడానికి వెంటిలేషన్ కోసం చాలా విద్యుత్తు అవసరం. ఇది శక్తి వినియోగాన్ని పెంచుతుంది. ఇది పర్యావరణానికి హానికి దారి తీయవచ్చు. ఈ సవాళ్లను అధిగమించడానికి, ప్రభుత్వాలు, రైతులు, పరిశోధకులు కలిసి పనిచేయాలి.

**మన దేశ పరిస్థితి:** మన దేశంలో గ్రీన్ హౌస్ వ్యవసాయం వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ అగ్రదేశాలతో పోల్చితే మన దేశ వాటా ఇంకా పరిమితంగానే ఉంది. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. గ్రీన్ హౌస్ వ్యవసాయ విస్తీర్ణం ఇతర దేశాలతో పోలిస్తే తక్కువగా ఉంది. అధిక పెట్టుబడి పెట్టడం లేదు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఇంకా పూర్తి స్థాయిలో అందుబాటులోకి రాలేదు. దీని వలన రైతులు పూర్తి స్థాయిలో లాభాలు పొందలేకపోతున్నారు. ప్రభుత్వం గ్రీన్ హౌస్ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నప్పటికీ సహకారం మాత్రం అంతంత మాత్రమే ఉంది. పండించిన పంటలను మార్కెట్ చేయడం, విక్రయించడం ఒక సవాలుగా ఉంది. మన దేశంలో గ్రీన్ హౌస్ వ్యవసాయంలో తన వాటాను పెంచుకోవడానికి ఈ సవాళ్ళన్నీ అధిగమించాలి. ఈ పద్ధతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి ఇంకా అధికంగా ప్రభుత్వం రాయితీలు, సబ్సీడు అందించాలి. ముఖ్యంగా, చిన్న, సన్నకారు రైతులను దృష్టిలో ఉంచుకొని బ్యాంకులు, ఆర్థిక సంస్థలు తక్కువ వడ్డీకి రుణాలు ఇవ్వాలి. ఈ చర్యల ద్వారా, భారతదేశంగ్రీన్ హౌస్ వ్యవసాయంలో తన వాటాను పెంచుకోవచ్చు.

**భవిష్యత్తు:**భారతదేశంలో గ్రీన్ హౌస్ వ్యవసాయం యొక్క భవిష్యత్తు చాలా ఆశాజనకంగా ఉంది. గ్రీన్ హౌస్ వ్యవసాయం రానున్న రోజులలో విస్తృతంగా వ్యాప్తి చెందుతుందని అంచనా వేస్తున్నారు. గ్రీన్ హౌస్ లలో సెన్సార్లు, ఆటోమేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించబడుతుంది. గ్రీన్ హౌస్ వ్యవసాయం నీటిని ఎరువులను సమర్థవంతంగా ఉపయోగించడం ద్వారా సుస్థిర వ్యవసాయానికి దోహదం చేస్తుంది. తక్కువ స్థలంలో ఎక్కువ దిగుబడిని పొందడానికి వర్టికల్ ఫార్మింగ్ పద్ధతులు ఉపయోగించబడతాయి. నగరాల్లో గ్రీన్ హౌస్ లను ఉపయోగించి పంటలను పండించడం పెరుగుతుంది. ఇప్పటికే గ్రీన్ హౌస్ వ్యవసాయం అనేక రాష్ట్రాలలో విస్తరిస్తోంది. కూరగాయలు, పువ్వులు, ఇతర విలువైన పంటలను పండిస్తున్నారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధిచెంది, ప్రభుత్వ సహకారం పెరిగితే ఈ రంగం మరింత వృద్ధి చెందుతుంది.

జనక మోహన రావు దుంగ : 8247045230

# బిజినెస్

## 407094 యూనిట్ల దేశీయ విక్రయాల నమోదు చేసిన మహీంద్రా ఫార్మ్



ముంబై : మహీంద్రా గ్రూప్ లో భాగమైన మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్ యొక్క ఫార్మ్ ఎక్విప్ మెంట్ సెక్టార్ మార్చి 2025కి తన ట్రాక్టర్ అమ్మకాల సంఖ్యలను ప్రకటించింది. F'25లో అత్యధిక వార్షిక అమ్మకాలను కూడా సాధించింది.మార్చి 2024లో దేశీయ విక్రయాలు 24276 యూనిట్ల నుండి 2025 మార్చిలో 32582 యూనిట్లుగా ఉన్నాయి.మార్చి 2025లో మొత్తం ట్రాక్టర్ అమ్మకాలు (డొమెస్టిక్ + ఎగుమతులు) 34934 యూనిట్లుగా ఉన్నాయి, గత ఏడాది ఇదే కాలానికి 26024 యూనిట్లు ఉన్నాయి. ఈ నెలలో ఎగుమతులు 2352 యూనిట్లుగా ఉన్నాయి. మార్చి నెల పనితీరుపై మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్ ఫార్మ్ ఎక్విప్ మెంట్ సెక్టార్ ప్రెసిడెంట్ హేమంత్ సిక్కా మాట్లాడుతూ, మార్చి 25 నాటికి దేశీయ మార్కెట్లో 32582 ట్రాక్టర్లను విక్రయించామని, గత ఏడాదితో పోలిస్తే 34% వృద్ధిని సాధించామని, ట్రాక్టర్ పరిశ్రమ మంచి ఊపందుకుంది. ఉత్తరాది ప్రాంతాల్లో ప్రారంభమై, పండుగల కారణంగా మార్చి చివరి వారంలో దేశమంతటా డెలివరీ ఊపందుకుంది మరియు రబీ పంటలు బాగా పండుతాయని మరియు రైతుల చేతుల్లో నగదు ప్రవాహం మెరుగుపడుతుందని అంచనా వేయడంతో గత ఏడాది 2352 వృద్ధిరేటులో 35% అమ్మకాలు జరిగాయి. హేమంత్ మాట్లాడుతూ, "మేము గత ఏడాదిలో మా అత్యధిక ట్రాక్టర్ అమ్మకాలను 12% వృద్ధితో సాధించాము. ఇది దేశవ్యాప్తంగా చాలా బలమైన రిటైల్ అమ్మకాలు మరియు అత్యల్ప డీలర్ ఛానెల్ ఇన్వెంటరీ ద్వారా నడపబడుతుంది." అన్నారు.

### 187 కోట్ల ఎయిర్‌పోర్ట్ ప్రాజెక్ట్‌ను అందుకున్న ఎలిగాంజ్ ఇంటీరియర్స్

ముంబై: కార్పొరేట్ మరియు కమర్షియల్ ఇంటీరియర్స్ కోసం ప్రముఖ డిజైన్ మరియు ఎగ్జిక్యూషన్ సంస్థ అయిన ఎలిగాంజ్ ఇంటీరియర్స్, భారత దేశంలోని అతిపెద్ద విమానాశ్రయాలలో ఒకదాని నుండి ప్రతిష్ఠాత్మక 187 కోట్ల ఒప్పందాన్ని పొందింది, ఇది కంపెనీ వృద్ధి పథంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. సమగ్ర అమలు సేవలతో కూడిన ఈ మార్క్యూ ప్రాజెక్ట్, అధిక-విలువ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో కీలక భాగస్వామిగా ఎలిగాంజ్ ఇంటీరియర్స్ స్థానాన్ని పటిష్ఠం చేస్తుంది. "ఈ కొత్త ఎయిర్‌పోర్ట్ ప్రాజెక్ట్ ఎలిగాంజ్ నైపుణ్యానికి మరియు ప్రపంచ స్థాయి ఇంటీరియర్ సొల్యూషన్లను అందించడంలో నిబద్ధతకు నిదర్శనం" అని ఎలిగాంజ్ ఇంటీరియర్స్ మేనేజింగ్ డైరెక్టర్ మీర్ అక్షయ్ పక్వాసా అన్నారు, "ఇటువంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు అప్పగించిందుకు మేము గర్విస్తున్నాము. మా నిరంతర వృద్ధి మా క్లయింట్, ఎన్ఎస్ఈలో మా అచంచలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. జాబితా చేయడం, మేము మా ఉనికిని విస్తరిస్తున్నాము, మా ఆర్థిక సామర్థ్యాన్ని పెంచుతున్నాము మరియు అర్థవంతమైన నిబ్బందిని ఆకర్షించడం, నిలుపుకోవడం మరియు శిక్షణ ఇవ్వడం ద్వారా మా సామర్థ్యాలను మెరుగుపరుస్తున్నామన్నారు.

### మార్చి 2025లో 5,500ల యూనిట్ల విక్రయించిన ఎంజి మోటార్స్




గురుగ్రామ్ : జెఎస్ డబ్ల్యూ ఎంజిమోటార్ ఇండియా మార్చి 2025తో ముగిసే నెలలో 5,500ల యూనిట్ల అమ్మకాలను నివేదించింది. ఇది కంపెనీ 5,050 యూనిట్లను విక్రయించి నప్పుడు మార్చి 2024తో పోలిస్తే సంవత్సరానికి 9% వృద్ధిని సూచిస్తుంది. ఎంజి ఎలక్ట్రిక్ వాహనాలు-కామెట్, జెడ్ ఎస్ ఈవీ మరియు విండ్సర్- మొత్తం అమ్మకాలలో 85% పైగా ఉన్నాయి, ఇది కంపెనీ ఎలక్ట్రిక్ వాహనాల పోర్ట్ ఫోలియో యొక్క గణనీయమైన వినియోగదారుల స్వీకరించడాన్ని ప్రదర్శిస్తుంది. భారతదేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న ఎలక్ట్రిక్ వాహనం గా గుర్తింపు పొందిన ఎంజి విండ్సర్, మార్చిలో అత్యధిక అమ్మకాలను నమోదు చేయడం ద్వారా భారతీయ కొనుగోలుదారులలో దాని పెరుగుతున్న ప్రజాదరణ మరియు విస్తృత ఆమోదాన్ని బలోపేతం చేసింది.

### ఐపీవో కోసం జైన్ రిసోర్స్ రీసైక్లింగ్ లిమిటెడ్ డీఆర్‌హెచ్‌పీ దాఖలు

జైన్ రిసోర్స్ రీసైక్లింగ్ లిమిటెడ్ తమ ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీవో) సంబంధించి మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి ముసాయిదా ప్రాస్పెక్టస్ను (డీఆర్ హెచ్ పీ) దాఖలు చేసింది. 2012-2024 ఆర్థిక సంవత్సరాల మధ్య కాలంలో ఆదాయపరంగా భారత్లో అతి పెద్దదైన, అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న నాన్-ఫెర్రస్ మెటల్ రీసైక్లింగ్ దిగ్గజంగా కంపెనీ కార్యకలాపాలు సాగిస్తోంది. ఇష్యూ ద్వారా రూ. 2,000 కోట్ల వరకు సమీకరించనుండగా, ఇందులో రూ. 500 కోట్ల వరకు విలువ చేసే షేర్లను తాజాగా జారీ చేయనున్నారు. అలాగే రూ. 1,500 కోట్ల వరకు విలువ చేసే షేర్లను ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) విధానంలో విక్రయించనున్నారు. ఓఎఫ్ఎస్ కింద ప్రమోటర్ సెల్లింగ్ షేర్ హోల్డర్ కమలేష్ జైన్ రూ. 1,430 కోట్ల వరకు, ఇతర సెల్లింగ్ షేర్ హోల్డర్ మయాంక్ పరీక్ రూ. 70 కోట్ల వరకు విలువ చేసే షేర్లను విక్రయించనున్నారు. కంపెనీకి కమలేష్ జైన్ ప్రమోటరుగా ఉన్నారు.

## 11న ఐక్యూ జెడ్10 లాంచ్




హై పెర్ఫార్మెన్స్ స్మార్ట్ ఫోన్ బ్రాండ్ ఐక్యూ జెడ్10 సిరీస్ ను 2025 ఏప్రిల్ 11న భారత్‌లో లాంచ్ చేయనుంది. ప్రధానంగా కళాశాల విద్యార్థులు మరియు యువ నిపుణులను లక్ష్యంగా చేసుకున్న ఐక్యూ జెడ్10 భారతదేశపు మొట్టమొదటి మరియు అతిపెద్ద 7300 ఎమ్ ఏహెచ్ బ్యాటరీ స్మార్ట్‌ఫోన్ ఎవ్విరివన్ r1 ఇది భారీ వాడకంతో కూడా రెండు రోజులకు పైగా సులభంగా ఉంటుంది. ఇది 0.789 సెంటీమీటర్ల మందంలో భారతదేశపు స్లిమ్ 7300 ఎమ్ ఏహెచ్ బ్యాటరీ స్మార్ట్ ఫోన్2, ఇది విద్య,సామాజిక జీవితం మరియు పాఠ్యేతర కార్యకలాపాలను నిరంతరం సమతుల్యం చేసే యువ మేగా టాస్కర్లకు సరైన ఎంపిక. స్నాప్ డ్రాగన్ 7జెన్ జెన్ 3 ప్రాసెసర్ పై పనిచేసే ఐక్యూ జెడ్10 8.2ఎల్ + కంటే ఎక్కువ ఆకట్టుకునే ఎంటీయు బెంచ్ మార్క్ స్కోర్‌తో నిలుస్తుంది. సెగ్మెంట్ 3లో 5000 నిట్స్ లోకల్ పీక్ బ్రైట్ నెస్‌తో ప్రకాశవంతమైన క్వాడ్ కర్వ్డ్ అమోలెడ్ ఈడీ డిస్ ప్లేను కలిగి ఉంది.ఐక్యూ జెడ్ 10లో 90 వాట్ల ఫ్లాష్ ఛార్జ్ కూడా ఉంది. ఐక్యూ జెడ్10 ప్రీమియం సౌందర్య డిజైన్ను కలిగి ఉంది. ఇది స్లిమ్ ఫ్రేమ్ మరియు విజువల్‌గా సిమెట్రిక్ ప్రంట్ మరియు బ్యాక్ డ్యూయల్ కర్వ్లను కలిగి ఉంది. విలాసవంతమైన స్టెల్లార్ బ్లాక్ అత్యాధునిక గ్లేసియర్ సిల్వర్ అనే రెండు ఆకర్షణీయమైన కలర్ వేరియంట్లలో ఈ ఫోన్ అందుబాటులో ఉండనుంది.


### న్యూట్రోజెనా® 'బ్యూటీ విత్ నో కాంప్రమైజ్'ఉద్యమంలో శ్రద్ధా కపూర్




గ్లోబల్ డెర్మటాలజిస్ట్ సిఫార్సు చేసిన సైన్స్-ఆధారిత స్కిన్ కేర్ బ్రాండ్ అయిన న్యూట్రోజెనా ఈరోజు తన కొత్త బ్రాండ్ ఫిలాసఫీ 'బ్యూటీ టు ఎ సైన్స్'ను ఆవిష్కరించింది, బాలీవుడ్ సూపర్ స్టార్ శ్రద్ధా కపూర్ను భారతదేశంలో తన కొత్త బ్రాండ్ అంబాసిడర్ గా చేర్చుకుంది. ఈరోజు ముంబైలో జరిగిన 'బ్యూటీ విత్ నో కాంప్రమైజ్' కార్యక్రమంలో, న్యూట్రోజెనా తన తాజా ఆవిష్కరణ - హైడ్రో బూస్ట్ సన్‌స్క్రీన్, ఎస్‌పిఎఫ్ 50ని కూడా ప్రారంభించింది.ఈ కార్యక్రమంలో 'రూల్స్ ఫర్ బ్యూటీ విత్ నో కాంప్రమైజ్' అనే అంశంపై శ్రద్ధా కపూర్, ఎలిక్విన్ స్కిన్ & హెయిర్ క్లినిక్ చీఫ్ డెర్మటాలజిస్ట్ డాక్టర్ పునీత్ సరీన్ మరియు కెన్వ్యూలోని ఆర్ అండ్ డి స్కిన్ హెల్త్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ పృథ్వీలతో ఆకర్షణీయమైన ప్యానెల్ చర్చ జరిగింది. ఈ చర్చలో వినియోగదారులు తరచుగా చేసే రోజువారీ చర్మ సంరక్షణ రాజీలపై లోతుగా చర్చించారు మరియు పదార్థాల కంటే శాస్త్రీయ సూత్రీకరణల ప్రాముఖ్యతను, సౌందర్యం కంటే సమర్థతను మరియు సామాజిక ధోరణుల కంటే సైన్స్ మరియు చర్మ-ఆధారిత పరిష్కారాలకు ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరాన్ని హైలైట్ చేశారు. న్యూట్రోజెనా 'బ్యూటీ విత్ నో కాంప్రమైజ్' ఉద్యమంలో చేరడం గురించి శ్రద్ధా కపూర్ మాట్లాడుతూ, "నేను ఉపయోగించిన బ్రాండ్ న్యూట్రోజెనాతో భాగస్వామి కావడం నాకు చాలా సంతోషంగా ఉంది. నా దృష్టిలో, అందం మరియు చర్మ సంరక్షణ సరళంగా ఉండాలి కానీ ప్రభావవంతంగా ఉండాలి మరియు సైన్స్ మద్దతు ఇవ్వాలి. మహిళలు ఎటువంటి రాజీ లేకుండా సమాచారంతో కూడిన ఎంపికలు చేసుకునేలా సాధికారత కల్పించే న్యూట్రోజెనా లక్ష్యంలో చేరడానికి నేను ఉత్సాహంగా ఉన్నాను.

## భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు

### సెన్సెక్స్ 1400 పాయింట్లు పతనం



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. అమెరికా ప్రతీకార సుంకాల భయాలు మార్కెట్ సెంటిమెంట్ను దెబ్బతీశాయి. ముఖ్యంగా ఐటీ, బ్యాంకింగ్ షేర్లలో అమ్మకాల ఒత్తిడితో సూచీలు భారీగా కుదేలయ్యాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ ఏకంగా 1400 పాయింట్లకు పైగా క్షీణించగా. నిఫ్టీ 23,200 మార్క్ దిగువకు చేరింది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.3.5 లక్షల కోట్లు క్షీణించి రూ.409 లక్షల కోట్లకు పరిమితమైంది. సెన్సెక్స్ ఉదయం 76,882.58 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 77,414.92) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 75,912.18 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 1390.41 పాయింట్ల నష్టంతో 76,024.51 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 353.65 పాయింట్ల నష్టంతో 23,165 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 30 సూచీలో ఇండస్ ఇండ్ బ్యాంక్, జొమాటో మినహా మిగిలిన అన్ని షేర్లు నష్టాల్లో ముగిశాయి. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, హెచ్ డీఎఫ్సీ బ్యాంక్,బజాజ్ ఫిన్‌సర్వ్, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 75.12 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3160 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

**మార్కెట్ల పతనానికి కారణాలు ఇవే..**

ప్రతీకార టారిఫ్‌లపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏప్రిల్2న తుది నిర్ణయాన్ని ప్రకటించనున్న నేపథ్యంలో సూచీలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. దేశీయ ఐటీ కంపెనీలకు అమెరికా నుంచే ప్రధానంగా ఆదాయం వస్తుంది. అలాంటిది అమెరికాలో ఐటీకి ఆశించిన మేర డిమాండ్ ఉండకపోవచ్చన్న అంచనాలతో ఐటీ స్టాక్స్ అమ్మకాలు వెల్లువెత్తాయి. ముఖ్యంగా ఇన్ఫోసిస్, ఎల్ అండ్ టీ, హెచ్ సీఎల్ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. అంతర్జాతీయ మార్కెట్ లో ఇటీవల 70 డాలర్ల వద్ద ట్రేడయిన బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర మళ్లీ 75 డాలర్ల స్థాయికి చేరింది. భారత్ చమురును ప్రధానంగా దిగుమతి చేసుకొనే దేశం కావడంతో మార్కెట్ సెంటిమెంట్ను దెబ్బతీసింది. ఇటీవల దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలైన సెన్సెక్స్, నిఫ్టీ వరుసగా 8 సెషన్లలో దాదాపు 5 శాతానికి పైగా పెరిగాయి. మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడం కూడా మరో కారణమని విశ్లేషకులు చెబుతున్నారు. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ షేర్లలో అమ్మకాలు సూచీలను పడేశాయి.

**వొడాఫోన్ఐడియా షేర్లు 20 శాతం జంప్**

వొడాఫోన్ ఐడియాలో వాటాను పెంచుకునేందుకు ప్రభుత్వం అనుమతించడంతో ఆ టెలికాం కంపెనీ షేర్లు నేడు 20 శాతం మేర రాణించాయి. స్పెక్ట్రమ్ కోసం వొడాఫోన్ ఐడియా చెల్లించాల్సిన మొత్తానికి సంబంధించి తాజాగా ఈక్విటీ షేర్లను ప్రభుత్వానికి కేటాయిస్తున్నట్లు సంస్థ తెలిపింది. వొడాఫోన్ ఐడియాలో ప్రభుత్వానికి 22.6% వాటా ఉండగా.. అది తాజాగా 49 శాతానికి పెరిగింది. ఈ నేపథ్యంలో వొడాఫోన్ ఐడియా షేర్లు ఎన్ఎస్ఈలో రూ.1.37 శాతం లాభంతో 8.17 వద్ద (20.15 శాతం) ముగిశాయి.

## గ్లోబల్ ఇన్నొవేషన్ సెంటర్‌ని విస్తరిస్తున్న ఎక్స్పీరియన్

- భారతదేశం నుంచి గ్లోబల్ టెక్ డెలివరీ బలోపేతం
- హైదరాబాద్‌లో కార్యాలయ స్థలాన్ని రెండింతలకుపైగా పెంచుతూ, 85,000 చ.అ.లకి విస్తరిస్తున్న ఎక్స్పీరియన్



ఆర్థిక సాంకేతికత, సమాచార గణాంక విశ్లేషణ, నిర్ణయాలు తీసుకోవడం, గుర్తింపు నిర్వహణ, మోసం నివారణల్లో ఈ కేంద్రం ఆవిష్కరణలు సాగిస్తుంది. క్లౌడ్ మైగ్రేషన్, ఏఐ, ప్రొడక్ట్ మేనేజ్‌మెంట్, ప్రాసెస్ ఆటోమేషన్ అడ్వాన్స్మెంట్లకి గ్లోబల్ ఇన్నొవేషన్ సెంటర్ బృందాలు సారథ్యం వహిస్తాయి. సమాచారం, సాంకేతికతల్లో సారథిగా వున్న ఎక్స్పీరియన్, హైదరాబాద్‌లోని తన గ్లోబల్ ఇన్నొవేషన్ సెంటర్ (జిఐసి)ని విస్తరించింది, ఆవిష్కరణ, ప్రతిభని అభివృద్ధిచేయడం, ప్రపంచ సాంకేతికత సారథ్యానికి కట్టుబడిన తన నిబద్ధతని బలోపేతం చేసుకుంది. భారతదేశంలో కంపెనీ ప్రగతి, కృషిల్లో ఈ విస్తరణ ఇంకో ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది. కొత్త 85,000 చదరపు అడుగుల ఈ కేంద్రం ఇంతకు ముందు కార్యాలయ స్థలానికి రెండింతలకన్నా పెద్దది, ఈ ప్రాంతంలో ఎక్స్పీరియన్ త్వరితగతిన సాగిస్తున్న ప్రగతికి మద్దతుగా నిలుస్తుంది. అత్యాధునిక సాంకేతిక ముందడుగులు, అత్యంత కీలక ఆవిష్కరణలకు ఎక్స్పీరియన్ జిఐసి కేంద్రంగా నిలుస్తుంది. ప్రారంభించినప్పటి నుంచి ఈ కేంద్రం, ఫిన్‌టెక్, అనలిటిక్స్, డెసిషనింగ్, ఐడెంటిటీ మేనేజ్‌మెంట్, ఫ్రాడ్ ప్రివెన్షన్ రంగాల్లో అభివృద్ధులని ముందుకు తీసుకెళ్లడానికి కొత్తగా వస్తున్న సాంకేతికతల సామర్థ్యాలని ఉపయోగిస్తూ గణనీయమైన ప్రగతిని సాధించింది. పరివర్తనాత్మక పరిష్కారాలని అందించడం ద్వారా ఈ కేంద్రం, ప్రపంచవ్యాప్తంగా వ్యాపారాలు, వ్యక్తులకి సాధికారత కల్పిస్తోంది.

మనీష్ జైన్, కంట్రీ మేనేజింగ్ డైరెక్టర్, ఎక్స్పీరియన్ ఇన్ ఇండియా, మాట్లాడుతూ "డిజిటల్ పరివర్తనలో భారతదేశం ముందుంది, ఇక్కడ ప్రపంచం మేం పెడుతున్న పెట్టుబడి క్రియాశీలకంగా, త్వరగా పరిణామం చెందుతున్న మార్కెట్ పట్ల మా దీర్ఘకాల నిబద్ధతని ప్రతిఫలిస్తుంది. ఎక్స్పీరియన్ గ్లోబల్ ఇన్నొవేషన్ సెంటర్ అనేది కేవలం సాంకేతిక కేంద్రం కాదుకదా ఇదొక వ్యూహాత్మక శక్తిని ఇచ్చి, ప్రపంచవ్యాప్తంగా కొత్త అవకాశాలు, అత్యాధునిక అభివృద్ధి పరిష్కారాలు, ఆవిష్కరణలు చేసేందుకు వీలుకల్పిస్తుంది" అన్నారు. "ఈ విస్తరణ, భవిష్యత్తుకు మా పునాదుల్ని బలోపేతం చేస్తుంది — వేగంగా కదిలేందుకు, విస్తృతస్థాయిలో ఆలోచించేందుకు, సంక్లిష్టమైన సవాళ్లని గొప్ప లాఘవంతో పరిష్కరించేందుకు వీలుకల్పిస్తుంది. తరవాత దశ ప్రగతి గురించి మాట్లాడేటప్పుడు, ఆవిష్కరణ, మా బృందాలని సాధికారం చేయడం, భవిష్యత్తుకి తగినట్లుగా అర్థవంతమైన పరిష్కారాలని సిద్ధం చేయడం ద్వారా ప్రభావవంతంగా పనిచేయడమేదే మా దృష్టినిలపడం జరుగుతుంది" అని అన్నారు.

అలెగ్జాండర్ లింట్నర్, సిఇఒ., టెక్నాలజీ సాఫ్ట్ వేర్ సర్వీసెస్ & ఇన్నొవేషన్స్ (టిఎస్ఎస్ఐ), ఎక్స్పీరియన్ మాట్లాడుతూ, "ప్రతిభ అనేది కేవలం అంకెలు, సంఖ్యల గురించి మాత్రమేకాదుబీ మేం పెంచిపోషిస్తున్న ఆలోచనల గురించి, మేం ప్రేరేపిస్తున్న ఆవిష్కరణ గురించి, మేం సృష్టిస్తున్న పరిణామాత్మక ప్రభావం గురించి — ప్రతి కొత్త విషయంతోనూ ప్రపంచాన్ని రూపొందిద్దడం గురించికూడా. ఆవిష్కరణ కేంద్రంగా మా స్థానాన్ని బలోపేతం చేసుకుంటూ నిరతరం మెరుగుతూ, వ్యాపారంలో సృజనాత్మక విచ్ఛేదనాత్మక ఆవిష్కరణల మీద ప్రధానంగా దృష్టిపెట్టి పనిచేసే మా వ్యూహాత్మక దృష్టికి అనుగుణంగానే ఈ విస్తరణ జరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఎక్స్పీరియన్ వున్న ప్రాంతాలన్నింటా ప్రపంచస్థాయి ఉత్పత్తులు, సమగ్రతతో పెద్దస్థాయిలో విలువని జతచేసే పరిష్కారాలు, అధునాతన సామర్థ్యాలని సమ్మేళనంచేసే అధునాతన ప్లాట్ ఫారాలని నిర్మించడం పై జిఐసి దృష్టినిలుపుతోంది. ఈ కేంద్రం, ప్రపంచస్థాయి పనిస్థలాన్ని అందుబాటులోకి తెస్తుంది.

## హింద్ వేర్ స్మార్ట్ అప్లయెన్సెస్ నుంచి మార్కస్ 80 బిల్ట్-ఇన్ ఓవెన్



మార్కస్ 80 బిల్ట్-ఇన్ ఓవెన్ మీ అల్టిమేట్ కిచెన్ స్నేహితుడు, ఇది మీ వంట అనుభవాన్ని కొత్తగా నిర్వచించి మంచి అత్యాధునిక టెక్నాలజీ మరియు సొగసైన డిజైన్ ను కలిపి మీకు అందిస్తుంది. వంట పూర్తిగా ఉడకడం కోసం డిజైన్ చేయబడిన ఈ అధునాతన ఓవెన్, స్మార్ట్ ఎల్ ఇడి నాబ్ తో స్టీమ్ అసిస్ట్ ను కలిగి ఉంది, మరియు ఇందులోని గ్రిల్‌తో పాటు ఎయిర్ ఫ్రైయర్ సామర్థ్యాలు, కన్వెక్షన్, బేకింగ్ మరియు సాధారణ వేడి చేసే పద్ధతులు ఖచ్చితత్వంతో ఆరోగ్యకరమైన మరియు రుచికరమైన వంటను అందిస్తాయి. 16 వివిధ రకాల వంట మోడ్‌లతో, మార్కస్ 80 ప్రతి వంట అవసరానికి అనుగుణంగా ఉంటుంది. హీటింగ్ ఫంక్షన్ ల్లో ఎయిర్ ఫ్రై, టాప్ హీట్, బాటం హీట్, కన్వెన్షనల్ హీట్, ఫ్యాన్-అసిస్టెడ్, హాట్ ఎయిర్, పిజ్జా ఫంక్షన్, ECO మోడ్, డిఫ్రాస్ట్, ఫుల్ గ్రిల్ మరియు ఫ్యాన్ గ్రిల్ వంటివి ఉన్నాయి. స్టీమ్-సహాయంతో ఉన్న ఆప్షన్లు మీ వంటకాలకు క్రింది మోడ్‌లలో ఉన్నాయి, అవి అసిస్టెడ్ ఫ్యాన్ + స్టీమ్, ఫ్యాన్ గ్రిల్ + స్టీమ్, హాట్ ఎయిర్ + స్టీమ్, పిజ్జా ఫంక్షన్ + స్టీమ్, మరియు బాగా మెయింటెనెన్స్ చేయడం కొరకు సౌకర్యంగ తమైన స్టీమ్ క్లీన్. అందంగా ఉండే డిజైన్‌పై దృష్టి పెడుతూనే అద్భుతమైన పనితీరు కోసం రూపొందించబడిన మార్కస్ 80 సులభంగా శుభ్రపరచడానికి సిరామిక్ నాన్-స్టిక్ లోపల కావిటితో అధునాతన బ్లాక్ బాడీ ఫినిష్‌ను అందిస్తుంది. ఓవెన్ 3-లేయర్ గ్లాస్ డిజైన్‌తో సాఫ్ట్-క్లోజ్ డోర్‌ను కలిగి ఉంది, ఇది సేఫ్టీ మరియు మంచి ఎనర్జీ సామర్థ్యాన్ని ఇస్తుంది. చైల్డ్ లాక్ మరియు ప్రెస్-టు-క్లోజ్ మెకానిజంతో కూడిన 600 మి.లీ నీటి స్టోరేజ్ ట్యాంక్ వంటి ఆలోచనాత్మక అవసరమైన అంశాలు సౌలభ్యాన్ని పెంచుతాయి. రకరకాల వంట పద్ధతులకు మద్దతు ఇవ్వడానికి టెలిస్కోపిక్ రైల్, క్రోమ్ లాడర్ ఫ్రేమ్, స్లైడింగ్ వేర్, బేకింగ్ ట్రే మరియు ఎయిర్‌ఫ్రై బాస్కెట్ వంటి ముఖ్యమైన పరికరాలు చేర్చబడ్డాయి. 595 x 575 x 595 మిమీ బిల్ట్-ఇన్ డైమెన్షన్ 565 x 585 x 600 మిమీ, మార్కస్ 80 మీ వంటగదికి సరిగ్గా సరిపోయేలా ప్రత్యేకంగా రూపొందించబడింది. రూ. 84,990 ధర కలిగిన ఈ ఓవెన్ మీ వంట అనుభవాన్ని బాగా ఎలివేట్ చేయడానికి రూపొందించిన స్టైల్ అండ్ ఫంక్షనాలిటీ పరికరం.

## సెట్ 2025 మరియు సిట్ ఈఈఈ 2025 అప్లికేషన్స్ త్వరలో క్లోజ్




భారతదేశం, మార్చి20, 2025: సింబయాసిస్ ఇంటర్నేషనల్ (డీమ్డ్ యూనివర్సిటీ) ప్రతిష్టాత్మకంగా ఏప్రిల్ 12, 2025న నిర్వహించనున్న సింబయాసిస్ ఎంట్రన్స్ టెస్ట్ 2025 మరియు సింబయాసిస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ ఎంట్రన్స్ ఎగ్జామ్) కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియను ముగించనుంది. ఈ రెండు టెస్ట్‌ల ద్వారా సింబయాసిస్ ఇన్స్టిట్యూట్‌లలో బిబిఏ, బిసిఏ, బిఏ, బిఎస్సీ బిటెక్‌తో సహ పూర్తి సమయం యుజి ప్రోగ్రామ్లలో ప్రవేశం కోసం ప్రవేశపరీక్ష నిర్వహిస్తుంది. ఇది సింబయాసిస్ ఇంటర్నేషనల్ (డీమ్డ్ యూనివర్శిటీ) ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఆప్టిట్యూడ్-ఆధారిత, కంప్యూటర్-ఆధారిత పరీక్ష. అభ్యర్థులు రెండు పరీక్షల వరకు ఎంచుకోవచ్చు. అధిక స్కోరును పరిగణనలోకి తీసుకుంటారు. పరీక్ష రాద్దామను కుంటున్న ఆశావహ అభ్యర్థులు గడువుకు ముందే www.set-test.orgలోని అధికారిక పోర్టల్ ద్వారా తమ దరఖాస్తులను పూర్తి చేయాలి. ఇక ఈ సింబయాసిస్ ఎంట్రన్స్ టెస్ట్ (అనేది పూణే, నోయిడా, నాగ్పూర్, బెంగళూరు మరియు హైదరాబాద్‌లలో క్యాంపస్‌లలో మేనేజ్ మెంట్, మాస్ కమ్యూనికేషన్, ఎకనామిక్స్, అప్లైడ్ స్టాటిస్టిక్స్ & డేటా సైన్స్, ఇన్సూరెన్స్ టెక్నాలజీ, స్పోర్ట్స్ & ఎక్సర్‌సైజ్ సైన్స్, కంప్యూటర్ అప్లికేషన్స్ మరియు లిబరల్ ఆర్ట్స్ సహ వివిధ రంగాలలోని 11 ప్రఖ్యాత అండర్ గ్రాడ్యుయేట్ సంస్థలకు ప్రవేశ ద్వారంగా పనిచేస్తుంది. మరోవైపు, సిట్ఈఈఈ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ & మెషిన్ లెర్నింగ్, కంప్యూటర్ సైన్స్, రోబోటిక్స్ & ఆటోమేషన్, ఎలక్ట్రానిక్స్ & టెలికమ్యూనికేషన్, అలాగే సివిల్ మరియు మెకానికల్ ఇంజనీరింగ్ వంటి ఉత్తేజకరమైన, భవిష్యత్తు-కేంద్రీకృత రంగాలలో 3 సంస్థలలో ప్రత్యేక ఇంజనీరింగ్ ప్రోగ్రామ్‌లను అందిస్తుంది. సింబయాసిస్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ క్యాంపస్‌లు పూణే,నాగ్పూర్ మరియు హైదరాబాద్ లో ఉన్నాయి. సింబయాసిస్ ఇంటర్నేషనల్ (డీమ్డ్ యూనివర్సిటీ)లో ప్రతిష్టాత్మక అండర్‌గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్లలో ప్రవేశానికి మార్గం సుగమం చేస్తుంది. అభ్యర్థులు మే 5, 2025 మరియు మే 11, 2025 తేదీలలో ప్రవేశ పరీక్షలకు హాజరు కావచ్చు, ఫలితాలు మే 22, 2025న ప్రకటిస్తారు.

## రికార్డ్ ప్లేస్‌మెంట్ సాధించిన ఎక్స్ఎల్ఆర్ఐ

జేవియర్ స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ - ఎక్స్ఎల్ఆర్ఐ అనేది ప్రసిద్ధి చెందిన విద్యా సంస్థ. ఈ సంస్థకు సంబంధించి 2023-25 పిజిడిఎం (బిఎం) మరియు పిజిడిఎం (హెచ్ఆర్ఎం) బ్యాచ్ కు ఫైనల్ ప్లేస్‌మెంట్లను విజయవంతంగా ముగించింది. ఇది భారతదేశంలోని ప్రధాన B-స్కూల్లలో ఒకటిగా తన వారసత్వాన్ని ఇప్పుడు మరోసారి నిరూపించుకున్నట్లు అయ్యింది. ఎక్స్ ఎల్ ఆర్ ఐ జంషెడ్ పూర్ మరియు ఎక్స్ఎల్ఆర్ఐ ఢిల్లీ ఎన్‌సిఆర్ క్యాంపస్ నుండి మొత్తం 591 మంది విద్యార్థులు ఈ ప్రక్రియలో పాల్గొన్నారు. 172 మంది రిక్రూటర్లు, రెండు అంతర్జాతీయ ఆఫర్లు మరియు 41 మంది కొత్త రిక్రూటర్లతో సహా 600 కి పైగా ఆఫర్లను సాధించుకున్నారు. మార్కెట్ లో పరిస్థితుల్లో చాలా సవాళ్లతో కూడుకున్నప్పటికీ... యావరేజ్ శాలరీ 29 LPAకి చేరుకుంది. టాప్ 10% మంది సగటున 52.03 LPA మరియు టాప్ 25% మంది 44.35 ఎల్పిఏ ప్యాకేజీ పొందారు. ఇక అత్యధికంగా అంతర్జాతీయ ఆఫర్ 1.10 కోట్లుగా ఉండగా, అత్యధిక దేశీయ ప్యాకేజీ 75 ఎల్పిఏకి చేరింది. ఈ సందర్భంగా ఎక్స్ఎల్ఆర్ఐ డైరెక్టర్ డాక్టర్. ఫదర్ ఎస్. జార్జ్, విద్యార్థుల విజయాల పట్ల తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. "ఆర్థిక పరిస్థితులు అభివృద్ధి చెందుతున్నప్పటికీ, ఎక్స్ఎల్ఆర్ఐ విద్యార్థులు మరోసారి నాయకత్వం వహించే మరియు స్వీకరించే సామర్థ్యాన్ని ప్రదర్శించారు. రిక్రూటర్ల నుండి వచ్చిన అఖండ స్పందన మా విద్యార్థుల సామర్థ్యం, విలువలు మరియు నాయకత్వ సామర్థ్యంపై పరిశ్రమ నమ్మకాన్ని ప్రతిబింబిస్తుంది." అని అన్నారు ఆయన.

### సెబీకి డీఆర్‌హెచ్‌పీ సమర్పించిన ప్రోజీల్ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్

భారత్లో 2024 ఆర్థిక సంవత్సరంలో ఆదాయపరంగా నాల్గో అతి పెద్ద సోలార్ ఈపీసీ కంపెనీ అయిన ప్రోజీల్ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ తమ ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీవో)కి సంబంధించి ముసాయిదా ప్రాస్పెక్టస్ను మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి సమర్పించింది. దీని ప్రకారం ఇష్యూ ద్వారా కంపెనీ రూ. 700 కోట్ల వరకు సమీకరించనుంది. ఒక్కో షేరు ముఖ విలువ రూ. 2గా ఉంటుంది. ఆఫర్లో భాగంగా రూ. 350 కోట్ల వరకు విలువ చేసే షేర్లను కంపెనీ తాజాగా జారీ చేయనుంది. అలాగే రూ. 350 కోట్ల వరకు విలువ చేసే షేర్లను ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) కింద విక్రయించనుంది. ఇందులో ప్రమోటర్ సెల్లింగ్ షేర్ హోల్డర్లు శోభిత్ బైజ్నాథ్ రాయ్ రూ. 168.5 కోట్ల వరకు, మనన్ హితేంద్రకుమార్ ఠక్కర్ రూ. 168.5 కోట్ల వరకు, ఇన్వెస్టర్ సెల్లింగ్ షేర్హోల్డర్లయిన ఎపిఐ ఈఎం వెంచర్స్ రూ. 3 కోట్ల వరకు, భావేష్కుమార్ బచ్చుభాయ్ మెహతా రూ. 2 కోట్ల వరకు, జయ చంద్రకాంత్ గోగ్రీ రూ. 6 కోట్ల వరకు, మనోజ్ మూల్జీ ఛేడా రూ. 2 కోట్ల వరకు విక్రయించనున్నారు.

## మధ్యప్రదేశ్ అప్నా దళ్ (ఎస్) యూనిట్ విస్తృతం

### కీలక పాత్రలో రాజకీయ వ్యూహకర్త డా. అతుల్ మాలిక్‌రామ్




ఇండోర్ అప్నా దళ్ (ఎస్) మధ్యప్రదేశ్ యూనిట్ పారిశ్రామిక నగరమైన ఇండోర్లో ఒక ముఖ్యమైన సమావేశాన్ని నిర్వహించింది, దీనిలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జిల్లా అధ్యక్షులు మరియు రాష్ట్ర అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశం కేంద్ర కమిటీ సూచనల మేరకు జాతీయ ప్రధాన కార్యదర్శి యువ మంచ్ డాక్టర్ అఖిలేష్ పటేల్ మార్గదర్శకత్వంలో మరియు రాజకీయ వ్యూహకర్త డాక్టర్ అతుల్ మాలిక్రామ్ నాయకత్వంలో జరిగింది. రాష్ట్రంలో పార్టీ సంస్థను బలోపేతం చేయడానికి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను చర్చించడం ఈ సమావేశం యొక్క ప్రధాన లక్ష్యం. సమావేశంలో, రాష్ట్ర సంస్థను బలోపేతం చేయడానికి మరియు పార్టీని విస్తరించడానికి వ్యూహాలను వివరంగా చర్చించారు. ఈ సందర్భంగా, డాక్టర్ అతుల్ మాలిక్రామ్ తన అభిప్రాయాలను పంచుకున్నారు కేంద్రమంత్రి అనుప్రియ పటేల్ నాయకత్వంలో, రాష్ట్రవ్యాప్తంగా పార్టీ సంస్థను బలోపేతం చేస్తాము మరియు పార్టీ వార్డు స్థాయిలో మా ప్రతినిధులను నియమిస్తాము, తద్వారా పార్టీ సిద్ధాంతాలను రాష్ట్రంలోని చివరి వ్యక్తికి కూడా తెలియజేయవచ్చు" అని ఆయన అన్నారు. "అట్టడుగు స్థాయిలో సంస్థను బలోపేతం చేయడానికి, అందరు కార్యకర్తలు యుద్ధ ప్రాతిపదికన కలిసి పనిచేయాల్సి ఉంటుంది. కొత్త సభ్యులను చేర్చడానికి ఆఫ్లైన్ మరియు ఆన్లైన్ సభ్యత్వ ప్రచారాలను నిర్వహిస్తాము మరియు పార్టీ మరియు OBC యొక్క ప్రధాన సమస్యలను ప్రభుత్వం ముందు గట్టిగా లేవనెత్తుతాము" అని డాక్టర్ మాలిక్రామ్ అన్నారు.

### సెబీకి పార్క్ మెడి వరల్డ్ లిమిటెడ్ డీఆర్‌హెచ్‌పీ సమర్పణ

పార్క్ బ్రాండ్ కింద 13 ఎన్ఏబీహెచ్ అక్రిడిటెడ్ మల్టీ-సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ నిర్వహిస్తున్న పార్క్ మెడి వరల్డ్ లిమిటెడ్ తమ ఐపీవోకి సంబంధించి ముసాయిదా ప్రాస్పెక్టస్ను (డీఆర్‌హెచ్‌పీ) మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి సమర్పించింది. ఇష్యూ కింద షేర్ల జారీ ద్వారా రూ. 1,260 కోట్లు సమీకరించాలని కంపెనీ భావిస్తోంది. ఒక్కో షేరు ముఖ విలువ రూ. 2గా ఉంటుంది. ఆఫర్లో భాగంగా తాజాగా రూ. 960 కోట్ల వరకు విలువచేసే షేర్లను జారీ చేయనుండగా, ఆఫర్ ఫర్ సేల్ విధానంలో రూ.300 కోట్ల వరకు విలువ చేసే షేర్లను విక్రయించనున్నారు. 2024 సెప్టెంబర్ 30 నాటి గణాంకాల ప్రకారం (మూలం: క్రిసిల్ నివేదిక) 3,000 పడకల సామర్థ్యంతో పార్క్ మెడి వరల్డ్ ఉత్తర భారతదేశంలో రెండో అతి పెద్ద ప్రైవేట్ హాస్పిటల్ చెయిన్గా నిలుస్తోంది. అలాగే హర్యానాలో 1,600 పడకలతో రాష్ట్రంలోనే అతి పెద్ద ప్రైవేట్ హాస్పిటల్ చెయిన్గా కార్యకలాపాలు సాగిస్తోంది. నువామా వెల్త్ మేనేజ్‌మెంట్, సీఎల్ఎస్ఏ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, డీఏఎం క్యాపిటల్ అడ్వైజర్స్, ఇంటెన్సివ్ ఫిస్కల్ సర్వీసెస్ ప్రైవేట్ సంస్థలు ఈ ఇష్యూకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

# రాజకీయాలు నాకు ఫుల్‌టైమ్ జాబ్ కాదు: యోగి ఆదిత్యనాథ్

ప్రధాని నరేంద్ర మోదీ వారసత్వం గురించి మహారాష్ట్ర అధికార, ప్రతిపక్షాల మధ్య వాగ్వాదాలు జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తన రాజకీయ జీవితంపై యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. "నేను రాష్ట్రానికి ముఖ్యమంత్రిని. పార్టీ నన్ను యూపీ ప్రజల కోసం నియమించింది. అందుకే రాష్ట్రాభివృద్ధి కోసం పని చేస్తున్నాను. ఇక పాలిటిక్స్ నాకు ఫుల్‌టైమ్ జాబ్ కాదు. వాస్తవానికి నేను ఒక యోగిని' అని ఆయన పేర్కొన్నారు.

**మోదీ వారసత్వంపై చర్చ అనవసరం**

ప్రతి పనికి ఒక కాలపరిమితి ఉంటుందని.. అదే విధంగా తన రాజకీయ జీవితానికి కూడా పరిమితి ఉంటుందని అన్నారు. జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో మట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భాజపా హైకమాండ్‌తో తనకు విభేదాలు ఉన్నాయని వస్తున్న వార్తలను యోగి ఖండించారు. తనకు పార్టీ ఇచ్చిన అవకాశం వల్లే ఇక్కడ కూర్చున్నానని.. పార్టీ పెద్దలతో విభేదాలు ఉంటే ముఖ్యమంత్రి స్థానంలో కొనసాగేవాడిని కాదని అన్నారు. ఎవరో ఒకరు తప్పుడు ప్రచారాలు చేస్తూనే ఉంటారని.. వాటిని తాను పట్టించుకోనని స్పష్టం చేశారు. ఆదివారం నాగ్‌పుర్‌లోని సంఘ్ ప్రధాన కార్యాలయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ సందర్శించడంపై శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గత పదేళ్లలో ఎన్నడూ ఆర్ఎస్ఎస్ కార్యాలయానికి వెళ్లని ప్రధాని ఇప్పుడు వెళ్లడం వెనక ముఖ్యమైన కారణం ఉండొచ్చని అన్నారు. ఆయన పదవీ విరమణ చేయాలని యోచిస్తున్నారని.. తన రిటైర్మెంట్ ప్రణాళికల గురించి ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్‌తో చర్చలు జరప డానికే అక్కడికి వెళ్లి ఉంటారని అభిప్రాయం వ్యక్తంచేశారు. దేశ రాజకీయ నాయకత్వంలో ఆరెస్సెస్ మార్పు కోరుకొంటోందని, మోదీ వారసుడు మహారాష్ట్ర నుంచే వస్తాడని అన్నారు. ఆయన వ్యాఖ్యలను మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ కొట్టిపడేశారు. ఈ నేపథ్యంలో యోగి ఆదిత్యనాథ్ మాటలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.



# హాలిడే మెమోరీస్.. పిల్లలకు అందించండి

- 'జన ఔషధి కేంద్రాలు' ఎలా పనిచేస్తాయో చూపండి
- కల్చరల్ ప్రోగ్రామ్స్, స్పోర్ట్స్ యాక్టివిటీస్‌లో పాల్గొనేలా ప్రోత్సహిద్దాం
- పేరెంట్స్‌కు మోడి పిలుపు
- చిల్డ్రన్స్ కోసం ప్రత్యేకంగా 'మై భారత్ క్యాలెండర్'ను ఆవిష్కరణ

న్యూఢిల్లీ: చిన్న చిన్న విషయాలకూ ప్రత్యేకత చేకూర్చడంలో ప్రధాని మోదీ ఎక్స్‌పర్ట్. చప్పట్లు కొట్టడం, సెల్ఫీలు దిగడం నుంచీ.. జాతీయ జెండాను డీపీగా పెట్టే వరకు.. ఆయనేదైనా పిలుపు ఇచ్చారంటే అది దేశవ్యాప్తంగా ట్రెండింగ్ కావాల్సిందే. అట్లుంటది మరి మోదీతోని. మన్ కీ బాత్‌లో అలాంటిదే మరో ప్రతిపాదన చేశారు పీఎం మోదీ. పిల్లలను సమ్మర్ హాలిడేస్ ను సరైన దిశగా నడిపించేలా పలు కార్యక్రమాలకు పిలుపు ఇచ్చారు. అందులో భాగంగా చిల్డ్రన్స్ కోసం ప్రత్యేకంగా 'మై భారత్ క్యాలెండర్'ను ఆవిష్కరించారు. ఇందులో ఈ వేసవి సెలవుల్లో పిల్లలు, వారితో పాటు పేరెంట్స్ చేయదగ్గ పలు పర్యటనలు, చేపట్టదగిన కార్యక్రమాలను వివరించారు.

**పిల్లలు, పేరెంట్స్.. హాలిడే మెమోరీస్**

తక్కువ ధరకే నాణ్యమైన మందులను అందించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'జన ఔషధి కేంద్రాలు' ఎలా పనిచేస్తాయో వెళ్లి చూడాలని పిల్లలకు సూచించారు ప్రధాని మోదీ. ఇరుగు పొరుగు గ్రామాల్లో పర్యటించాలని.. అక్కడి కల్చరల్ ప్రోగ్రామ్స్, స్పోర్ట్స్ యాక్టివిటీస్ లో పార్టిసిపేట్ చేయాలని అన్నారు. తల్లిదండ్రులు, పిల్లలు వాళ్లు చేసే పర్యటనలను # హాలిడే మెమెరీస్ అనే హ్యాష్టాగ్తో వారి సెలవు అనుభవాలను సోషల్ మీడియాలో పంచుకోవాలని ప్రధాని మోదీ కోరారు. రాబోయే 'మన్ కీ బాత్' ప్రోగ్రామ్లో కొంతమంది ఎంపిక చేసిన వారి అనుభవాలను తానే స్వయంగా దేశానికి చాటుతానని అన్నారు.

**సమ్మర్‌లో పక్షుల కోసం..**

సమ్మర్ సీజన్ ప్రారంభమైందని.. నీటిని పొదుపుగా వాడాలని, సంరక్షించాలని ప్రజలకు పిలుపు ఇచ్చారు పీఎం మోదీ. 'క్యాచ్ ది రెయిన్' ప్రోగ్రామ్ గురించి వివరించారు. కుదిరితే.. ఈ వేసవిలో ప్రతీ ఒక్కరు తమ ఇంటి ముందు ఒక కుండలో చల్లటి నీటిని బాటసారుల కోసం అందుబాటులో ఉంచాలని కోరారు. అలాగే, పక్షుల కోసం కూడా ఇంటి



పైకప్పు, వరండాలో నీటిని ఉంచాలని అన్నారు. ఈ మంచి పని వల్ల మీకు మంచే జరుగుతుందని ప్రధాని చెప్పారు.

ఇలా హాలిడేస్ సద్వినియోగం, నీటి పొదుపు, పక్షులకు నీటి ఏర్పాటుతో పాటు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన కొన్ని నీటి సంరక్షణా పద్దతులు, ప్రాజెక్టుల గురించి మన్ కీ బాత్ లో వివరించారు పీఎం మోదీ. అంబేద్కర్ జయంతి నాడు పాదయాత్రలో పాల్గొనాలని.. రాజ్యాంగ విలువల గురించి అవగాహనను వ్యాప్తి చేయాలని ప్రధాని మోదీ అన్నారు.

## చిలీని అంటార్కిటికాకు గేట్‌వేగా చూస్తున్నాం: ప్రధాని మోదీ



చిలీని అంటార్కిటికాకు గేట్‌వేగా చూస్తున్నామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. భారత పర్యట నకు విచ్చేసిన చిలీ అధ్యక్షుడు గాబ్రియేల్ బోరిక్‌తో ప్రధాని భేటీ అయ్యారు. ఆర్థిక, వాణిజ్య, సామాజిక రంగాలతో సహా వివిధ ద్వైపాక్షిక అంశాలపై చర్చలు జరిపారు. అనంతరం మోదీ మాట్లాడుతూ.. లాటిన్ అమెరికాలో చిలీ భారత్‌కు ఓ ముఖ్యమైన భాగస్వామి అని పేర్కొన్నారు. సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందంపై చర్చలు ప్రారంభిం చామని..వాటిని కొనసాగించాలన్నారు. ఆయుర్వేదం, సంప్రదాయ మెడిసిన్, వ్యవసాయ ఉత్పత్తుల సహకారంపై ఒప్పందాలు ఇరు దేశాలకు ప్రయోజన కరంగా ఉంటాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. భారత్, చిలీల మధ్య ఎన్నో సాంస్కృతిక సారూప్యతలు ఉన్నాయని పేర్కొన్నారు. సమకాలీన సవాళ్లను సమర్థవంతంగా పరిష్కరించడానికి ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి, ఇతర ప్రపంచ సంస్థలలో సంస్కరణలుఅవసరమని భావిస్తున్నామని.. అంతర్జాతీయ ఉద్రిక్తతలు, వివాదాలను చర్చల ద్వారా పరిష్కరించుకోవడానికి పిలుపు నిచ్చామని తెలిపారు. గాబ్రియేల్ మాట్లాడుతూ భారత్ పర్యటన ద్వారా ఇరుదేశాల మధ్య బంధాలు మరింత బలోపేతం అయ్యే అవకాశం ఉందని అన్నారు. పరస్పరం సాంస్కృతిక సహకారం అందించుకుంటామని అన్నారు. 'షూట్ ఇన్ చిలీ' ప్రోగ్రాం ద్వారా భారత చిత్రపరిశ్రమతో కలిసి పని చేయడా నికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఐదు రోజుల పర్యటన నిమిత్తం మంగళవారం దిల్లీకి వచ్చిన చిలీ అధ్యక్షుడు రాజ్ ఘాట్ వద్ద మహాత్మా గాంధీకి నివాళులర్పించారు. అనంతరం హైదరాబాద్ హౌస్‌లో ప్రధాని మోదీతో చర్చల్లో పాల్గొన్నారు. పర్యటనలో భాగంగా ఆయన ఆగ్రా, ముంబయి, బెంగళూరుకు వెళ్లనున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఏర్పాటు చేయనున్న విందులో చిలీ అధ్యక్షుడు పాల్గొననున్నట్లు సమాచారం.

# 2024-25 సరుకు రవాణా రంగంలో అత్యుత్తమ పనితీరును కనబరిచిన దక్షిణ మధ్య రైల్వే




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సరుకు రవాణా విభాగంలో 144.140 మిలియన్ టన్నుల అత్యుత్తమ సరుకు రవాణాను సాధించింది. జోన్ ప్రారంభమైనప్పటినుండి ఇదే అత్యుత్తమం. జోన్ మునుపెన్నడూ లేని విధంగా రూ 13,825 కోట్ల సరుకు రవాణా ఆదాయంతో అత్యధిక సరుకు రవాణా ఆదాయాన్ని నమోదు చేసుకొంది. దక్షిణ మధ్య రైల్వే గత ఆర్థిక సంవత్సరం 2024-25లో సరుకు రవాణా రంగంలో అత్యుత్తమ పనితీరును నమోదు చేసింది. 2023-24లో నమోదైన మునుపటి అత్యుత్తమ గణాంకాలు అయిన 141.120 మిలియన్ టన్నులను అధిగమించింది. జోన్ మునుపెన్నడూ లేని విధంగా మొట్టమొదటిసారిగా సరుకు రవాణాలో 144.140 మిలియన్ టన్నుల సరకు లోడింగ్‌ను సాధించింది. ఇది 2023-24లో నమోదైన మునుపటి ఉత్తమ సరుకు రవాణా లోడింగ్ కంటే 2% ఎక్కువ. అదేవిధంగా, సరుకు రవాణా ఆదాయం పరంగా, జోన్ రూ.13,825 కోట్లు నమోదు చేసింది. ఇది 2023-24లో నమోదైన మునుపటి ఉత్తమ సరుకు రవాణా ఆదాయం రూ.13,620 కోట్ల కంటే 2% ఎక్కువ. దక్షిణ మధ్య రైల్వే సిబ్బంది అసాధారణ సమిష్టి కృషి మరియు అన్ని విభాగాల మధ్య సమర్థవంతమైన సమన్వయం ఫలితంగా రికార్డు స్థాయి పని తీరును సాదించకలిగింది జోన్లోని ప్రస్తుత సరుకు రవాణా వ్యవస్థను బలోపేతం చేస్తూనే, సరుకు రవాణా విభాగంలో నూతన పంథాలను ప్రవేశపెట్టడం జరుగుతుంది. ఈ దిశలో భాగంగా సరుకు రవాణా వినియోగ దారులను ఆకర్షించడానికి మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, సరుకు రవాణా టెర్మినల్స్‌లో పని వాతావరణం, గూడ్స్ షెడ్‌ల మెరుగుదల మొదలైన వాటితో సామర్థ్యాన్ని పెంపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించబడింది. దీనితోపాటు సరుకు రవాణా వినియోగ దారుల నుండి వారి అవసరాలను తీర్చడానికి క్రమం తప్పకుండా అభిప్రాయంలను తీసుకోవడం ద్వారా ఈ అద్భుతమైన విజయం సాధ్యమైంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో దక్షిణ మధ్య రైల్వే మొత్తం సరుకు రవాణాకు దోహదపడిన రవాణా వస్తువుల వివరాలు: జోన్ ల సరుకు రవాణా వ్యవస్థలో ప్రధాన వస్తువు అయిన బొగ్గు ఆర్థిక సంవత్సరం 24-25లో 70.147 మిలియన్ టన్నులు ఉండగా గడచిన ఆర్థిక సంవత్సరం 2023-24లో 70.510 మిలియన్ టన్నుల లోడింగ్ను అందించింది. రెండవ అతిపెద్ద రవాణా వస్తువు అయిన సిమెంట్ (క్లింకర్ తో పాటు) ఆర్థిక సంవత్సరం 24-25 37.604 మిలియన్ టన్నులు ఉండగా గడచిన ఆర్థిక సంవత్సరం 2023-24లో 36.47 మిలియన్ టన్నుల లోడింగ్ ను అందించింది. ఇతర ప్రధాన వస్తువులు కూడా అత్యుత్తమ లోడింగ్ సాదించ డంలో తమ వంతు వృద్ధిని ప్రదర్శించాయి.వీటిలో ఎరువులు (7.343 మిలియన్ టన్నులు vs 7.400 మిలియన్ టన్నులు). ఆహార ధాన్యాలు (6.658 మిలియన్ టన్నులు vs 7.390 మిలియన్ టన్నులు). ఉక్కు



కర్మాగారాలకు ముడి పదార్థాలు (5.081 మిలియన్ టన్నులు vs 4.630 మిలియన్ టన్నులు). ఇనుప ఖనిజం (5.892 మిలియన్ టన్నులు vs 3.750 మిలియన్ టన్నులు). కంటైనర్లు (2.547 మిలియన్ టన్నులు vs 2.390 మిలియన్ టన్నులు). పెట్రోలియం ఉత్పత్తులు (1.23 మిలియన్ టన్నులు vs 1.100 మిలియన్ టన్నులు). ఇతర వస్తువులు (7.638 మిలియన్ టన్నులు vs 7.48 మిలియన్ టన్నులు). ఈ అద్భుతమైన విజయంపై ఆపరేషన్స్ , కమర్షియల్ బృందం చేసిన కృషిని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ప్రశంసించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కూడా అదే వేగాన్ని కొనసాగించాలని వారికి సూచించారు. రికార్డు స్థాయిలో లోడింగ్, ఆదాయాల ద్వారా దక్షిణ మధ్య రైల్వే తన అత్యుత్తమ సరుకు రవాణా పనితీరును సాధించడం, ఈ కీలకమైన విభాగంలో రాణించడానికి జోన్ యొక్క నిబద్ధతను, వృద్ధిని నడిపించడానికి ఇచ్చిన ప్రత్యేక ప్రాధాన్యతను నొక్కి చెబుతుందని ఆయన అన్నారు.

## "డ్రాగన్-ఏనుగు కలిసి డ్యాన్స్ చేయాలి"

### భారత్‌కి జిన్‌పింగ్ స్నేహహస్తం



చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్ మరోసారి భారత్‌కి స్నేహ సందేశం పంపాడు. భారత్, చైనాలు మరింత దగ్గరగా కలిసి పనిచేయాలని అన్నారు. చైనా అధ్యక్షుడు, భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముతో మాట్లాడారు. రెండు దేశాల ప్రస్తావిస్తూ.. డ్రాగన్-ఏనుగు డ్యాన్స్ చేయాలని అన్నారు. "డ్రాగన్-ఏనుగు టాంగో" రూపంలో ఉండాలని చెప్పారు. 2020లో గల్వాన్ ఘర్షణల తర్వాత ఇప్పుడిప్పుడే రెండు దేశాల మధ్య సరిహద్దు సమస్యలు నార్మల్ అవుతున్నాయి. తాజాగా, భారత్-చైనాల మధ్య దౌత్య సంబంధాలు ప్రారంభమై 75వ ఏళ్లు అవుతున్న నేపథ్యంలో మంగళవారం ఆయన అభినందను సందేశాలను పంపారు. పొరుగువారితో శాంతియుత సహజీవనం చేయడానికి మార్గాలను కనుగొనాలని, ప్రధాన అంతర్జాతీయ వ్యవహారాల్లో సమన్వయాన్ని మరింత పెంచుకోవడానికి, సరిహద్దు ప్రాంతాలలో శాంతిని సంయుక్తంగా కాపాడటా నికి తాను సిద్ధంగా ఉన్నానని జిన్‌పింగ్ అన్నారు. భారత్-చైనా సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, ప్రశాంతత కాపాడటానికి భారత్‌తో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని జిన్‌పింగ్ అన్నారు. రెండు దేశాల స్నేహ సంబంధం ప్రపంచ శాంతికి, శ్రేయస్సుకు దోహదపడాలని కాంక్షించారు. రెండు దేశాలు అభివృద్ధి చెందుతున్న దేశాలు, గ్లోబల్ సౌత్‌లో కీలకంగా ఉన్నాయని జిన్‌పింగ్ అన్నారు. 2020లో గల్వాన్ ఘర్షణ తర్వాత ఇరు దేశాల సరిహద్దుల్లో ఉద్రిక్తత నెలకొంది. దౌత్య సంబంధాలు కనిష్టానికి చేరుకున్నాయి. ఇటీవల రష్యా కజాన్‌లో జరిగిన బ్రిక్స్ సమావేశంలో ఇరువురు నేతలు భేటీ అయ్యారు. ఈ సమావేశానికి ముందు సరిహద్దుల్లో ఘర్షణకు కేంద్రాలుగా ఉన్న తూర్పు లడఖ్‌లో డెప్సాంగ్, డెమ్‌చోక్ నుంచి సైనికులు వెనక్కి వెళ్లారు. ఐదేళ్ల తర్వాత మోడీ, జిన్‌పింగ్ సమావేశమైన తర్వాత, చైనా తన వైఖరిని మార్చుకున్నట్లు తెలుస్తోంది. అమెరికా సుంకాలు భయం, అతిపెద్ద మార్కెట్‌గా ఎదుగుతున్న భారత్‌తో ఘర్షణ కన్నా మిత్రుత్వమే నయమని భావిస్తోంది.



# భారత్‌లో ఇక భగభగలే...

- ఏప్రిల్ నుంచి జూన్ వరకు తీవ్ర వడగాలులు
- హెచ్చరించిన ఐఎండీ

న్యూఢిల్లీ: సాధారణంగా ఏప్రిల్, మే నెలల్లో భారత్‌లోని దాదాపు అన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయి. తెల్లటి మంచు దుప్పటి కప్పుకునే హిమగిరులు సైతం కరిగి పచ్చని పచ్చిక బయటపడుతుంది. ఇది ప్రతి వేసవిలో సర్వ సాధారణమే. కానీ.. ఈ ఏడాది అలా కాదు అంటున్నారు భారత వాతావరణ శాఖ అధికారులు. ఎయిర్ ఫ్రయర్.. 'నూనె'తో పనిలేకుండా ఫ్రై చేసి పెట్టే విద్యుత్ పరికరం. ఆరోగ్యం కోసం ఈ మధ్య చాలా మంది దీన్ని వినియోగిస్తున్నారు. ఇది మనం నిర్ణయించిన ఉష్ణోగ్రతలో వేడి గాలిని ఉత్పత్తి చేస్తుంది. ఆ గాలితో లోపలి వస్తువులు వేగిపోతాయి. అంటే మరిగే నూనె అవసరం లేకుండానే కూరగాయలైనా.. మాంసాహార మైనా 'ఫ్రై' అయిపోతుందన్నమాట. ఈ ఉపోద్ఘాతం అంతా ఎందుకంటే.. భారతదేశం ఓ 2-3నెలల పాటు ఎయిర్‌ఫ్రయర్‌గా మారిపోనుంది. వినడానికి అతిశయోక్తిలా ఉన్నా.. వాతావరణ శాఖ హెచ్చరికలు అచ్చంగా అలాగే ఉన్నాయి. సాధారణంగా ఏప్రిల్, మే నెలల్లో భారత్లోని దాదాపు అన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయి. తెల్లటి మంచు దుప్పటి కప్పుకునే హిమగిరులు సైతం కరిగి పచ్చని పచ్చిక బయటపడుతుంది. ఇది ప్రతి వేసవిలో సర్వ సాధారణమే. కానీ.. ఈ ఏడాది అలా కాదు అంటున్నారు భారత వాతావరణ శాఖ (IMD) అధికారులు. ఈ వేసవిలో ముఖ్యంగా ఏప్రిల్ - జూన్ మధ్య కాలంలో దేశంలోని అత్యధిక ప్రాంతాల్లో సాధారణం కంటే గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయని హెచ్చరిస్తున్నారు. దేశంలోని పశ్చిమ, తూర్పు ప్రాంతాల్లో కొన్ని చోట్ల మాత్రం సాధారణ ఉష్ణోగ్రతలు నమోద వుతాయని వాతావరణ శాఖ చీఫ్ మృత్యుంజయ్ మోహపాత్ర వెల్లడించారు. ఏప్రిల్ - జూన్ మధ్య కాలంలో హీట్‌వేవ్ (వేడి గాలులు) పరిస్థితులు సాధా ణం కంటే ఎక్కువ సంఖ్యలో తలెత్తుతాయని IMD అధికారులు అంచనా వేశారు. ఈ పరిస్థితి దేశంలోని ఉత్తర, తూర్పు, మధ్య ప్రాంతాలతో పాటు వాయువ్యంలో మైదాన ప్రాంతాల్లో ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. వేసవిలో వడగాలులు సహజమే. అయితే వడగాలులు తలెత్తే పరిస్థితులు రెట్టింపు అయ్యే అవకాశం ఉందన్నదే ఆందోళన కలిగించే అంశం.

**ఈ రాష్ట్రాలపై అధిక ప్రభావం :** హీట్ వేవ్ పరిస్థితుల కారణంగా తీవ్రంగా ప్రభావితమయ్యే రాష్ట్రాల్లో రెండు తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ కూడా ఉన్నాయి. ఈ జాబితాలో తెలుగు రాష్ట్రాలతో పాటు రాజస్థాన్, గుజరాత్, హర్యానా, పంజాబ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తర్ ప్రదేశ్, బిహార్, జార?ండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, చత్తీస్‌గఢ్తో పాటు ఉత్తర కర్ణాటకలోని కొన్ని ప్రాంతాలు, తమిళనాడు ఉన్నాయి. ఏప్రిల్ నెలలో పూర్తి దక్షిణాన ఉన్న కొన్ని ప్రాంతాలు, వాయువ్య దిశలో ఉన్న కొన్ని ప్రాంతాలు మినహా దేశమంతటా సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని IMD హెచ్చరిస్తోంది. రాత్రిపూట ఉష్ణోగ్రతలు సైతం సగటు కంటే ఎక్కువగా ఉంటాయని వెల్లడించింది.

**పెరగనున్న విద్యుత్ డిమాండ్:** వేసవిలో ఎయిర్ ఫ్రయర్ ను తలపించనున్న భారతదేశంలో విద్యుత్ డిమాండ్ కూడా పెరగనుంది. గత ఏడాది దేశవ్యాప్తంగా విద్యుత్ డిమాండ్ గరిష్ట స్థాయి మార్కు 250 గిగావాట్లను దాటింది. గత ఏడాది మే 30న ఇది సంభవించింది. అంతకు ముందు ఏడాదితో పోల్చితే ఇది 6.3% అధికం. ఈ లెక్కన ఈ ఏడాది ఇంతకు మించిన విద్యుత్ డిమాండ్ ఏర్పడనుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యుత్ ఉత్పత్తి సంస్థలు అందుకు తగ్గట్టుగా ప్రణాళికలు సిద్ధం చేసుకోక తప్పదని వాతావరణ శాఖ హెచ్చరికలను బట్టి అర్థమవుతోంది.

**ప్రమాద ఘంటికలు మోగిస్తున్న నీటి నిల్వలు :** ఓవైపు వాతావరణ శాఖ వేడి గాలులు, గరిష్ట ఉష్ణోగ్రతల గురించి హెచ్చరిస్తుంటే.. మరోవైపు సెంట్రల్ వాటర్ కమిషన్ (CWC) దేశవ్యాప్తంగా జలాశయాల్లో నీటి నిల్వలపై ఆందోళన వ్యక్తం చేస్తోంది. అసలు సిసలు వేసవి మొదలుకాక ముందే దేశంలోని రిజర్వాయర్లలో నీటి నిల్వలు నిండుకునే పరిస్థితికి చేరుకున్నాయి. దేశంలోని 150 ప్రధాన జలాశయాల్లో నీటి నిల్వలు వాటి మొత్తం సామర్థ్యంలో 45%కు పడిపోయాయి. మునుపటి ఏడాది కంటే చాలా దిగువకు నీటి నిల్వలు కనిష్ట స్థాయికి చేరుకున్నాయి. రుతు పవనాలు ప్రారంభమై దేశవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిస్తే తప్ప రిజర్వాయర్లలోకి కొత్తగా నీరు వచ్చి చేరే పరిస్థితులు లేవు. హిమాలయ నదుల్లో వేసవిలో మంచు కరగడం ద్వారా నీటి లభ్యత ఏమాత్రం తగ్గకుండా కొనసాగుతుంది. కానీ మధ్య భారతం నుంచి దక్షిణాది వరకు ఉన్న నదులన్నీ వర్షాధారమైనవే. వాటిని ఆధారం చేసుకుని నిర్మించిన జలాశయాల్లో నీటి నిల్వలు పెంచే అవకాశం లేదు. ఒకవేళ దేశవ్యాప్తంగా నదుల అనుసంధానం ప్రక్రియ పూర్తయి ఉంటే.. ఈ పరిస్థితిని నివారించేందుకు ఆస్కారం ఉండేదని నిపుణులు చెబుతున్నారు. కానీ ఇప్పుడు దక్షిణాది నగరాల్లో నీటి కొరత సమస్య తప్పేలా లేదు.

# నేడు లోక్‌సభకు వక్ఫ్ బిల్లు..

- బిల్లును ప్రవేశపెట్టనున్న మంత్రి కిరణ్ రిజిజు
- బీజేపీ ఎంపీలకు విప్ జారీ
- ఎనిమిది గంటలపాటు చర్చ జరపే అవకాశం
- బిల్లుకు అనుకూలంగా 298 మంది ఎన్డీఏ ఎంపీలు




ఢిల్లీ: వక్ఫ్ సవరణ బిల్లును రేపు(బుధవారం) పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు రంగం సిద్ధమైన తరుణంలో బీజేపీ ఎంపీలకు విప్ జారీ చేసింది ఆ పార్టీ అధిష్ఠానం. రేపు తప్పనిసరిగి బీజేపీ ఎంపీలంతా లోక్ సభలో ఉండాలంటూ విప్ జారీ చేసింది. అయితే ఈ బిల్లును ఇండియా కూటమి పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. బిల్లు రాజ్యాంగ విరుద్ధమని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. వక్ఫ్ సవరణ బిల్లును మైనారిటీ శాఖ మంత్రి కిరణ్ రిజిజు లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. బుధవారం మధ్యాహ్నం గం. 12.15 ని.లకు వక్ఫ్ బిల్లుపై లోక్సభలో చర్చ ప్రారంభం కానుంది. దీనిపై ఎనిమిది గంటలపాటు చర్చ జరపనున్నారు ఎంపీలు. ఈ బిల్లుకు అనుకూలంగా 298 మంది ఎన్డీఏ ఎంపీలు ఉన్నారు. ఈ క్రమంలోనే బీజేపీ ఎంపీలంతా లోక్ సభకు హాజరుకావాలని విప్ జారీ చేశారు.

బిల్లు చట్టరూపం దాల్చాలంటే ఈలోగానే ఉభయ సభల ఆమోదం పొందాల్సి ఉంటుంది. బిల్లును ప్రవేశపెట్టడంపై రాజకీయ పార్టీల నేతలతో మాట్లాడి చర్చించనున్నట్లు ప్రభుత్వం ఇప్పటికే సూచనప్రాయంగా తెలిపింది. ముస్లింల ప్రయోజనాలకు భంగకరంగా ఉన్న ఈ బిల్లు చట్ట విరుద్ధమని ప్రతిపక్ష పార్టీలు గట్టిగా వ్యతిరేకిస్తున్నాయి. పలు సవరణలతో పార్లమెంట్ సంయుక్త కమిటీ ఆమోదం పొందిన బిల్లుకు వ్యతిరేకంగా పలు ముస్లిం సంస్థలు ర్యాలీలు సైతం చేపట్టాయి.

## నక్సల్స్ ప్రభావిత జిల్లాలు ఆరుకు తగ్గాయి: అమిత్‌షా

దిల్లీ: ఛత్తీస్‌గఢ్ అడవుల్లో భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య తరచూ ఎదురు కాల్పుల ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఇటీవల జరుగుతున్న వరుస ఘటనల్లో పలువురు మావోయిస్టులు ప్రాణాలు కోల్పో తుండగా.. మరికొందరు ప్రభుత్వానికి లొంగిపోతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో ప్రస్తుతం నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12నుంచి ఆరుకు పరిమితమైనట్లు పేర్కొన్నారు. దేశంలో మావోయిస్టుల హింస, భావజాలాన్ని నిర్మూలించి శాంతిని నెలకొల్పాలని ప్రధాని మోదీ నిర్ణయించుకున్నారని.. ఇందులో భాగంగా సురక్షిత భారత్‌ను నిర్మించడానికి తాము కృషి చేస్తున్నామని అన్నారు. వచ్చే ఏడాది మార్చినాటికి నక్సలిజాన్ని పూర్తిగా పెకిలించివేస్తామని పునరుద్ఘాటించారు. నివేదికల ప్రకారం.. 2015లో ఇవి 35 ఉండగా.. 2018 నాటికి 30కి తగ్గాయి. 2021నాటికి 25కు వచ్చాయి.తాజాగా ఇవి 6కు చేరాయి. తాజా ఘటనతో కలిపి ఈ ఏడాది ఇప్పటివరకు ఛత్తీస్‌గఢ్‌లో 135 మంది మావోయిస్టులు భద్రతా సిబ్బంది కాల్పుల్లో చనిపోయారు. ఇందులో 119 మంది ఒక్క బస్తర్ డివిజన్‌లోనే మరణించినట్లు అధికారులు తెలిపారు. మరో వైపు సోమవారం 50మంది మావోయిస్టులు తాము లొంగిపోతున్నట్లు ప్రకటించారు.

# '7 సిస్టర్స్'పై యూనస్ వ్యాఖ్యలు రెచ్చగొట్టేవే

### బంగ్లా సారథిపై భారత నేతల మండిపాటు



దిల్లీ: చైనా పర్యటనలో భాగంగా బంగ్లాదేశ్ తాత్కాలిక సారథి మహమ్మద్ యూనస్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పద మయ్యాయి. బంగ్లాదేశ్‌తో భూపరివేష్టితమైన భారత ఈశాన్య రాష్ట్రాలకు సముద్రానికి చేరుకోవడానికి మార్గం లేదని, ఆ ప్రాంతానికి తామే రక్షకులమంటూ ఆయన చేసిన వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఆయన తీరును మన నేతలు ఖండిస్తున్నారు. అవి ప్రమాదకర వ్యాఖ్యలని అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ మండిపడగా.. ఇలాంటి పరిస్థితుల్లో ఈశాన్య రాష్ట్రాల పరంగా కేంద్ర ప్రభుత్వ విదేశాంగ విధానం ఏవిధంగా ఉండనుందని కాంగ్రెస్ ప్రశ్నించింది. "యూనస్ వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం. అవి పూర్తిగా ఖండించదగినవి. భారత వ్యూహాత్మక కారిడార్ చికెన్స్ నెక్ కారిడార్‌తో ముడిపడి ఉన్న అంశాలు.. ఆయన వ్యాఖ్యలకు కారణం. పశ్చిమ బెంగాల్‌లోని సిలిగురి భూభాగంలో ఇది ఉంటుంది. '7 సిస్టర్స్'గా పిలిచే 7 ఈశాన్య రాష్ట్రాల (అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మణిపుర్, మేఘాలయ, మిజోరం, నాగాలాండ్, త్రిపుర)ను భారత ప్రధాన భూభాగంతో ఈ కారిడార్ కలుపుతోంది. దీనిచుట్టూ నేపాల్, భూటాన్, బంగ్లాదేశ్ విస్తరించి ఉన్నాయి. గతంలోనూ ప్రధాన భూభాగాన్ని, ఈశాన్య ప్రాంతాన్ని విడదీసేలా స్వదేశంలోనే వ్యతిరేక శక్తులు ప్రయత్నించాయి. అందుకే ఆ కారిడార్ అంతటా సమర్థవంతమైన రైల్వే, రోడ్డు నెట్‌వర్క్ అభివృద్ధి చేయడం అత్యావశ్యకం. ఇంకా.. చికెన్ నెక్‌ను బైపాస్ చేసేలా రెండు భూభాగాలను అనుసంధానించే ప్రత్యామ్నాయ రహదారి మార్గాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. అయితే అందుకు ఎన్నో సవాళ్లు ఎదురవుతాయి. సంకల్పం, ఆవిష్కరణలతో ఆ దిశగా విజయం సాధించవచ్చు. ఇక యూనస్ చేసిన ఇలాంటి రెచ్చగొట్టే ప్రకటనలను తేలిగ్గా తీసుకోవద్దు. అవి వారి దీర్ఘకాలిక వ్యూహాలను ప్రతిబింబిస్తున్నాయి" అని హిమంత దుయ్య బట్టారు. ఇక ఈ వ్యవహారంపై కాంగ్రెస్ సీనియర్ నేత పవన్ ఖేడా ఆందోళన వ్యక్తం చేశారు. "బంగ్లాదేశ్ అనుసరిస్తోన్న విధానం మన ఈశాన్య ప్రాంతానికి తీవ్ర ముప్పుగా కనిపిస్తోంది. మన ప్రభుత్వం మణిపుర్‌ను పట్టించుకోవడం లేదు. అరుణాచల్ ప్రదేశ్ సరిహద్దులో చైనా ఒక గ్రామాన్ని నిర్మించింది. తమ దేశ (బంగ్లాదేశ్) నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మనల్నే చుట్టుముట్టాలని బంగ్లా ప్రయత్నిస్తోంది. అలాంటి పరిస్థితుల్లో మన విదేశాంగ విధానం దయనీయంగా కనిపిస్తోంది" అని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇక బంగ్లాలో హైకమిషనర్‌గా పనిచేసిన వీణా సిక్రీ.. యూనస్ వ్యాఖ్యలను ఖండించారు. "అవి దిగ్భ్రాంతికరం. ఆ విధంగా మాట్లాడటానికి యూనస్‌కు ఏమాత్రం హక్కులేదు. ఈశాన్య ప్రాంతం భారత దేశంలోఅంతర్భాగమని ఆయనకు తెలుసు. ఈశాన్య భారతం ద్వారా బంగాళా ఖాతంలోకి ప్రవేశించడంపై బంగ్లాతో అధికారిక ఒప్పందాలు ఉన్నాయి" అని స్పష్టంచేశారు. పశ్చిమ బెంగాల్‌లో ఉన్న ఈ ప్రాంతంలో కొంతభాగం కేవలం 22 కిలోమీటర్ల వెడల్పు ఉంది. నేపాల్, భూటాన్, బంగ్లాదేశ్‌లకు అతి దగ్గర్లో ఉంది. చైనా ఆధీనంలోని చుంబీ లోయ దీనికి అత్యంత సమీపంలో ఉంది. ఈ ప్రదేశంపై దాడి చేసి భారత్ నుంచి ఈశాన్య రాష్ట్రాలను వేరు చేసే ప్రమాదం ఉందని సైనిక వ్యూహకర్తలు కొన్ని దశాబ్దాలు గా ఆందోళన చెందుతున్నారు. ఇదే జరిగితే ఈశాన్య ప్రాంతాల్లోని సైనిక దళాలకు సరఫరాలు కష్టమైపోతాయి. డోక్లాం ట్రై జంక్షన్ వద్ద చైనా రోడ్డు నిర్మాణాలను భారత్ దళాలు అడ్డుకోవడానికి గల ప్రధాన కారణాల్లో ఇది కూడా ఒకటి. డోక్లాం ప్రాంతం తమదేనంటూ డ్రాగన్ వాదిస్తూ వస్తోంది. ఈ విషయమై 2017లో భారత్-చైనాల మధ్య 72 రోజుల పాటు ప్రతిష్టంభన నెలకొంది.



# ఐరాసలో భారత్‌కు శాశ్వత స్థానం

## ప్రతిపాదనలతో ముందుకు వచ్చిన ఫ్రాన్స్

**దశాబ్దాలుగా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కోసం భారత్ చేస్తున్న పోరాటంలో ప్రపంచ దేశాలు మద్దతు పలుకుతున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా గత కొన్నేళ్లుగా.. ఐక్యరాజ్యసమితిని విస్తరించాల్సిన అవసరం ఉందని.. అందులో సంస్కరణలు తీసుకురావాల్సి ఉందని.. ఎన్నో అంతర్జాతీయ వేదికలపై తరచూ ఈ అంశాలను లేవనెత్తుతూనే ఉన్నారు. ఈ క్రమంలోనే ఐక్యరాజ్యసమితి శాశ్వత సభ్య దేశాలు కూడా భారత్కు శాశ్వత హెూదా కల్పించేందుకు మద్దతు తెలుపుతుండగా.. చైనా మాత్రం అందుకు అడ్డుపడుతూనే ఉంది. ఈ నేపథ్యంలోనే తాజాగా భారత శాశ్వత సభ్యత్వానికి సంబంధించి కీలక పరిణామం చోటు చేసుకుంది. బ్రిటన్ ప్రధాని భారత్ చేస్తున్న వాదనకు మద్దతు పలికారు.**

భౌగోళికంగా అత్యంత సువిశాలమైన ఆసియా ఖండం నుంచి చైనాకు మాత్రమే భద్రతా మండలిలో ప్రాతినిధ్యాన్ని పరిమితం చేయడం ఏ మాత్రం సమర్థనీయం కాదు. ఆసియా నుంచి మరి ఒకటి రెండు దేశాలకు ప్రాతినిధ్యం అవసరమన్న వాదన బలంగా వినిపిస్తోంది. ఇటీవలి కాలంలో ప్రపంచ వ్యవహారాల్లో ఆసియా పాత్ర పెరుగుతోంది. భారత్, జపాన్ ఈ ప్రాంతం నుంచి సభ్యత్వం కోసం పోటీ పడుతున్నాయి. వీటికి సభ్యత్వం దక్కకుండా చైనా అడ్డు పడుతోంది. అమెరికా అండ ఉన్నంత మాత్రాన సభ్యత్వం దక్కడం సులువు కాదని చైనా అధికార మీడియా 'గ్లోబల్ టైమ్స్' తాజా సంపాదకీయంలో భారత్ను ఉద్దేశించి వ్యాఖ్యానించింది. త్వరలో అమెరికా రక్షణమంత్రి టిల్లర్సన్ భారత్ పర్యటన, అధ్యక్షుడు ట్రంప్ ఆసియా తొలి పర్యటన నేపథ్యంలో బీజింగ్ వ్యాఖ్యలు ఆలోచన రేకెత్తిస్తున్నాయి! ఎక్స్ పై ఒక పోస్ట్లో, ఎంబసీ మాట్లాడుతూ, భద్రతా మండలి యొక్క నెలవారీ అధ్యక్ష పదవిలో, ఇది ప్రపంచ శాంతి, భద్రత మరియు మానవతా ప్రభావాల రంగాలలో చర్చలను ప్రారంభిస్తుందని చెప్పారు. హై టేబుల్ వద్ద భారతదేశానికి శాశ్వత సీటు ఇచ్చే యుఎన్ఎస్సి సంస్కరణ యొక్క అవసరాన్ని ఫ్రాన్స్ పునరుద్ఘాటిస్తుందని రాయబార కార్యాలయం హైలైట్ చేసింది.

ఇది ఎక్స్ లో ఇలా వ్రాసింది, "ఈ రోజు, ఫ్రాన్స్ ఏయునైటెడ్ నేషన్ భద్రతా మండలి యొక్క నెలవారీ అధ్యక్ష పదవిని యువీస్ హిస్తుంది. ఇది ప్రపంచ శాంతి మరియు భద్రతపై కీలకమైన చర్చలను మానవతా ప్రభావాలపై దృష్టి పెడుతుంది. నేటి ప్రపంచాన్ని ప్రతిబింబించేలా, ఫ్రాన్స్ చయుఎన్ఎస్సి సంస్కరణ యొక్క అవసరాన్ని పునరుద్ఘాటిస్తుంది, ఇది భారతదేశానికి శాశ్వత సీటును ఇస్తుంది."

ఫిబ్రవరిలో పిఎం మోడీ మరియు ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ఈ సంవత్సరం ప్రారంభంలో కలుసుకున్న తరువాత రాయబార కార్యాలయం యొక్క ప్రకటన వచ్చింది, ఇక్కడ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిని సంస్కరించడానికి ఇద్దరు నాయకులు నొక్కిచెప్పారు మరియు యుఎన్ఎస్సి విషయాలతో సహా బహుపాక్షిక ఫోరమ్లలో దగ్గరగా సమన్వయం చేయడానికి అంగీకరించారు.

భారతదేశం UNSC శాశ్వత సభ్యత్వానికి ఫ్రాన్స్ తన సంస్థ మద్దతును పునరుద్ఘాటించింది.



సామూహిక దారుణాల విషయంలో వీటో వాడకాన్ని నియంత్రించడంపై సంభాషణలను బలోపేతం చేయడానికి ఇద్దరు నాయకులు అంగీకరించారు. వారు దీర్ఘకాలిక ప్రపంచ సవాళ్లు మరియు ప్రస్తుత అంతర్జాతీయ పరిణామాలపై విస్తృతమైన చర్చలు జరిపారు మరియు బహుపాక్షిక కార్యక్రమాలు మరియు సంస్థల ద్వారా సహా వారి ప్రపంచ మరియు ప్రాంతీయ నిశ్చితార్థాన్ని తీవ్రతరం చేయడానికి అంగీకరించారు. వారి చర్చల సందర్భంగా, యుఎన్ సెక్యూరిటీ కౌన్సిల్ 1267 ఆంక్షల కమిటీ జాబితా చేయబడిన సమూహాలతో అనుబంధంగా ఉన్న వ్యక్తుల హెూదా ద్వారా సహా, అన్ని ఉగ్రవాదులపై సమిష్టి చర్యలకు నాయకులు పిలుపునిచ్చారు.

గతంలో, గత సంవత్సరం 79 వ ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో, ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యుఎన్ఎస్సి) లో శాశ్వత సభ్యుడిగా భారతదేశం చేర్చడానికి ఫ్రాన్స్ మద్దతు ఇచ్చారు. క్రాన్ చేసిన వ్యాఖ్యలు 79 వ ఉంగా వద్ద అతని ప్రసంగంలో వచ్చాయి.

మాక్రాన్ ఇలా అన్నాడు, "మనకు పరస్పరం నిరోధించబడిన భద్రతా మండలి ఉన్నంతవరకు, ప్రతి ఒక్కరి ప్రయోజనాల ప్రకారం, ముందుకు సాగడం కష్టంగా ఉంటుంది. మంచి వ్యవస్థ ఉందా, నేను అలా అనుకోను."

ఫ్రెంచ్ అధ్యక్షుడు కూడా యుఎన్ లోపల సంస్కరణ యొక్క అవసరాన్ని నొక్కిచెప్పారు, సంస్థను మరింత ప్రతినిధిగా మార్చడం ఎక్కువ ప్రభావం వైపు కీలకమైన దశ అని నొక్కి చెప్పారు. "కాబట్టి యుఎన్ ను మరింత ప్రభావవంతంగా, మొట్టమొదటగా మరింత ప్రతినిధిగా మార్చండి. అందుకే ఫ్రాన్స్, మరియు నేను ఇక్కడ మళ్ళీ చెబుతాను, భద్రతా మండలి విస్తరణకు మద్దతు ఇస్తాను. జర్మనీ, జపాన్, ఇండియా మరియు బ్రెజిల్ శాశ్వత సభ్యులుగా ఉండాలి, ఆఫ్రికా చేత నియమించబడిన రెండు దేశాలతో పాటు" అని ఆయన అన్నారు.



ముఖ్యంగా, అభివృద్ధి చెందుతున్న ప్రపంచ ప్రయోజనాలను బాగా సూచించడానికి భారతదేశం చాలాకాలంగా భద్రతా మండలిలో శాశ్వత సీటును కోరింది. దేశం యొక్క అన్వేషణ అంతర్జాతీయ సమాజం మద్దతుతో moment పందుకుంది.

ఐక్యరాజ్యసమితి సెక్యూరిటీ కౌన్సిల్ (యుఎన్ఎస్సి) 15 సభ్య దేశాలతో కూడి ఉంది, వీటో శక్తితో ఐదుగురు శాశ్వత సభ్యులు మరియు పది మంది శాశ్వత సభ్యులు రెండేళ్ల కాలానికి ఎన్నుకోబడ్డారు. యుఎన్ఎస్సి ఐదుగురు శాశ్వత సభ్యులలో చైనా, యునైటెడ్ కింగ్డమ్, ఫ్రాన్స్, రష్యా మరియు య-ునైటెడ్ స్టేట్స్ ఉన్నాయి. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యులు యుఎన్జిఏచేత 2 సంవత్సరాల కాలానికి ఎన్నుకోబడతారు.



### ఏమిటీ భద్రతా మండలి?

రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఏర్పాటైన ఐక్యరాజ్యసమితిలో ఆరు ప్ర ధా నసంస్థలుంటాయి. వీటిలో భద్రతా మండలి కీలకమైనది. అంతర్జాతీయ శాంతి, భద్రతల పరిరక్షణలో ఇది ముఖ్య భూమిక పోషిస్తుంది. శాంతికి భంగం కలిగించే పరిస్థితులు ఎదురైనప్పుడు ఇది సమావేశం అవుతుంది. అత్యవసర ప్రాతిపదికన చర్యలు తీసుకుంటుంది. అయితే, భద్రతా మండలిలో సమస్యల పరిష్కారం, రాజకీయ చర్చల కంటే దోపీడీనే ఎక్కువగా జరుగుతున్నట్లు కనిపిస్తోంది అని ఐరాసలో అమెరికా రాయబారిగా పనిచేసిన జియేన్ కర్క్పాట్రిక్ దశాబ్దాల క్రితమే వ్యాఖ్యానించారు. భద్రతా మండలిలో (యూకే, చైనా, ఫ్రాన్స్, రష్యా, అమెరికా)ఐదు శాశ్వత సభ్య దేశాలుంటాయి. వీటితోపాటు పది తాత్కాలిక సభ్య దేశాలకూ మండలిలో చోటుంటుంది. ప్రస్తుతం బెల్జియం, డొమినికన్ రిపబ్లిక్, జర్మనీ, ఇండోనేషియా, దక్షిణాఫ్రికా, ఎస్టోనియా, సెయింట్ విన్సెంట్ అండ్ గ్రెనెడైన్స్, ట్యునీషియా, వియత్నాం, నైజర్లు తాత్కాలిక సభ్యదేశాలు. బెల్జియం, డొమినికన్ రిపబ్లిక్, జర్మనీ, ఇండోనేషియా, దక్షిణాఫ్రికాల పదవీ కాలం ఈ ఏడాదితో ముగుస్తుంది. వీటి స్థానంలో తాజాగా ఎన్నికైన దేశాలు వస్తాయి.

బి.వి.రమణ
94407 40015

## విశ్వసనీయత, ఆవశ్యకత లోపించాయి



భారత్ విశ్వ దేశమని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియా గుటెరస్ పేర్కొన్నారు. బహుపాక్షిక వ్యవస్థలో భారత్ ముఖ్యమైన భాగస్వామి ఆయన వెల్లడించారు. ఐరాస భద్రతా మండలిలో సభ్యత్వంపైనా ఆయన స్పందించారు. ఈ విషయంలో నిర్ణయం తమ చేతుల్లో ఏమీలేదని.. సభ్యదేశాలే తుది నిర్ణయం తీసుకుంటాయన్నారు.

ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భాగం కావడానికి భారతదేశం బలమైన పోటీదారుగా భావిస్తున్నారా అనే ప్రశ్నకు గుటెర్రెస్ స్పందిస్తూ, "భద్రతా మండలిలో ఎవరు ఉండాలనేది నేను నిర్ణయించాల్సిన అవసరం లేదు. అది సభ్య దేశాలే నిర్ణయిస్తాయి. భారతదేశం నేడు అత్యధిక జనాభా కలిగిన దేశమే కాకుండా.. విశ్వదేశమని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ప్రపంచ బహుపాక్షిక వ్యవస్థలో భారతదేశం చాలా ముఖ్యమైన భాగస్వామి అని స్పష్టంగా ఉంది. నేటి ప్రపంచంలో వాస్తవాలను ప్రతిబింబించేలా భద్రతా మండలి సంస్కరణ మనకు అవసరమని నేను నమ్ముతున్నాను." అని గుటెరస్ అన్నారు. ప్రపంచానికి 21వ శతాబ్దపు వాస్తవికతలతో, %ఖచీ% చార్టర్, అంతర్జాతీయ చట్టంపై ఆధారపడిన ప్రభావవంతమైన అంతర్జాతీయ సంస్థలు అవసరమని యూఎన్ చీఫ్ నొక్కి చెప్పారు. అయితే, ఈ సంస్కరణలకు ఏమైనా కాలక్రమం ఉందా? అన్న ప్రశ్నకు బదులిస్తూ.. వాటిని చేయాల్సిన తక్షణ అవసరం ఉందన్నారు. ప్రపంచం క్లిష్ట సమయంలో ఉందని పేర్కొన్న గుటెరస్.. వాతావరణం, సుస్థిర అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించాలని జీ20 నాయకులకు పిలుపునిచ్చారు. గ్లోబల్ సౌత్కు ప్రయోజనం చేకూర్చేందుకు భారత్ కావాల్సినంత చేస్తోందని ఐరాస చీఫ్ చెప్పారు. ఉపనిషత్తుల నుంచి వచ్చిన వసుధైక కుటుంబం అనే పదం నేటి ప్రపంచానికి చాలా అవసరమని చెప్పారు. 'ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్తు'పై దృష్టి పెట్టడాన్ని స్వాగతిస్తున్నాను. ఉపనిషత్తుల నుంచి ప్రేరణ పొందిన పదం నేటి ప్రపంచ సమస్యలకు సరైన పరిష్కారాలను సూచిస్తుంది అని గుటెరస్ అన్నారు.

ప్రపంచానికి కోల్పోయే సమయం లేదని, కంటికి కనిపించేంత వరకు సవాళ్లు విస్తరించి ఉన్నాయని యూఎన్ సెక్రటరీ జనరల్ అన్నారు. వాతావరణ సంక్షోభం నాటకీయంగా క్షీణిస్తోందని ఆయన తెలిపారు. అయితే సమిష్టి ప్రతిస్పందనలో ఆశయం, విశ్వసనీయత, ఆవశ్యకత లోపించాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధాలు, వివాదాలు పెరిగిపోతున్నాయని, అయితే శాంతిని పెంపొందించే ప్రయత్నాలు విఫలమవుతున్నాయన్నారు. కొత్త సాంకేతికతలు పెరుగుతున్నాయని ఆయన తెలిపారు. పేదరికం, ఆకలి, అసమానతలు పెరుగుతున్నాయని ఆయన ఎత్తి చూపారు. మొదటిది వాతావరణం, రెండు ప్రాధాన్యతా రంగాలలో నాయకత్వాన్ని ప్రదర్శించాలని జీ20 నాయకులను ఆయన కోరారు.

## చైనాయే అడ్డు

ఐక్యరాజ్యసమితికి అనుబంధంగా భద్రతామండలి ఏర్పడి 75 ఏళ్లు దాటిపోయింది. అయితే ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో ప్రస్తుతం అమెరికా, రష్యా, చైనా, బ్రిటన్, ఫ్రాన్స్.. ఈ 5 దేశాలు మాత్రమే శాశ్వత సభ్యదేశాలుగా ఉన్నాయి. ఇక మిగితా 10 తాత్కాలిక సభ్య దేశాలుగా.. రొటేషన్ పద్ధతిలో మారుతూ వస్తున్నాయి. ఇక గత కొన్ని దశాబ్దాల నుంచి.. శాశ్వత సభ్యత్వం కోసం భారత్ ఎన్నో ప్రయత్నాలు చేస్తోంది. భద్రతా మండలిలోని శాశ్వత సభ్యదేశాలైన అమెరికా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్స్, చైనా 5 దేశాల్లో చైనా మినహా మిగిలిన 4 దేశాలు భారత్కు అనుకూలంగా ఉన్నాయి. కానీ ఒక్క చైనా మాత్రమే భారత్కు శాశ్వత సభ్య దేశం కాకుండా అడ్డుతగులుతూనే ఉంది. 5 దేశాల్లో ఏ ఒక్క దేశం వ్యతిరేకించినా.. ఆ నిర్ణయం వీగిపోతుంది. ఈక్రమంలోనే శాశ్వత సభ్యత్వం కోసం భారత్ చేస్తున్న ప్రయత్నాలకు చైనా మినహా మిగిలిన 4దేశాలు మద్దతు తెలిపినా.. భారత్కు శాశ్వత హెూదా రావడం లేదు.

suryachitramagazine@gmail.com



# చిరంజీవి 157లో గ్యాంగ్ వీళ్లే




మెగాస్టార్ చిరంజీవి హైలీ యాంటిసిపేటెడ్ ప్రాజెక్ట్ మెగా157 పూజా కార్యక్రమంతో ప్రారంభమైంది. బ్లాక్‌బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం చిరంజీవిని ఫుల్ లెంత్ హ్యూమర్ రోల్ లో ప్రజెంట్ చేయనుంది. అనిల్ రవిపూడి పక్కా ఎంటర్‌టైనర్స్ తెరకెక్కించడంలో ప్రత్యేకమైన పట్టు కలిగిన దర్శకుడు మాత్రమే కాకుండా, సినిమాలను ప్రమోట్ చేయడంలోనూ డిఫరెంట్, క్రియేటివ్ ప్రమోషన్స్ తో అలరిస్తుంటారు. ఇటీవల "సంక్రాంతికి వస్తున్నాం" చిత్రాన్ని విభిన్నమైన రీతిలో ప్రమోట్ చేసి విజయం సాధించిన అనిల్ రావిపూడి, అదే స్థాయిలో చమెగా157కి కూడా ఇన్నోవేటివ్ ప్రమోషన్లను ప్లాన్ చేస్తున్నారు. ఈ ప్రమోషన్‌లో భాగంగా, చిరంజీవి కెరీర్‌లోని ఐకానిక్ పాత్రలతో ఒక వినూత్నమైన వీడియోను విడుదల చేశారు. ఈ వీడియో మెగా అభిమానులకు నోస్టాల్జిక్ అనుభూతిని కలిగించడంతో పాటు, చమెగా157 మూవీ టీంని ఫన్ ఫుల్ గా పరిచయం చేసింది. వీడియో ప్రారంభంలో, దర్శకత్వ విభాగం చిరంజీవి వినోదాత్మక టైమింగ్ చూసేందుకు ఎంతో ఉత్సాహంగా ఉన్నామని చెప్పారు. రచయితలు అజ్జు మహాకాళి, తిరుమల నాగ, ఉపేంద్ర తమ రైటింగ్ తో "డైమండ్స్"లా పనిచేస్తామని సరదాగా చెప్పారు. రచయిత నారాయణ అయితే అనిల్ రవిపూడి తీసుకునే ప్రతి నిర్ణయాన్ని హిట్లర్ లా ప్రశ్నిస్తానని సరదాగా చెప్పారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్, రచయిత ఎస్. కృష్ణ ఈ సినిమా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాయడం ఖాయం అని అన్నారు. ప్రొడక్షన్ డిజైనర్ ఎ.ఎస్. ప్రకాష్ తనను తాను "మేస్త్రీ"గా పేర్కొంటూ ఎంట్రీ ఇచ్చారు. ఎడిటర్ తమ్మిరాజు అవసరం లేని సీన్స్ మాత్రమే కట్ చేస్తానని సరదాగా చెప్పారు. డి.ఓ.పీ సమీర్ రెడ్డి "జెట్ స్పీడ్"లో షూట్ చేస్తానని అన్నారు.

## HIT 3rd కేస్ నుంచి పవర్ ఫుల్ బ్రాండ్ న్యూ పోస్టర్



నాని హైలీ యాంటిసిపేటెడ్ క్రైమ్ థ్రిల్లర్ HIT: ది 3rd కేస్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. విజనరీ డైరెక్టర్ శైలేష్ కొలను దర్శకత్వంలో HIT సిరీస్‌లో మూడవ భాగంగా రాబోతున్న ఈ చిత్రం ఇప్పటికే గ్లింప్స్, టీజర్, ఫస్ట్ సింగిల్ ప్రేమ వెల్లువ కు అద్భుతమైన స్పందనతో భారీ అంచనాలను నెలకొల్పింది. వాల్ పోస్టర్ సినిమా బ్యానర్‌పై ప్రశాంతి తిపిర్నేని, నాని యునానిమస్ ప్రొడక్షన్స్ ప్రొడక్షన్స్‌తో కలిసి నిర్మిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్న 'HIT: ది 3rd కేస్' మే 1, 2025న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ 30 డేస్ కౌంట్ డౌన్ పోస్టర్ రిలీజ్ చేశారు. నాని ఇంటెన్స్ లుక్‌లో సిగరెట్ కాలుస్తూ గన్ గురి పెట్టిన ఈ పోస్టర్ అదిరిపోయింది. ప్రస్తుతం పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో నాని ఫెరోషియస్ క్యారెక్టర్‌లో కనిపించబోతున్నారు. రీసెంట్‌గా రిలీజైన టీజర్ బోల్డ్ స్టోరీ టెల్లింగ్, నాని ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్‌తో బజ్‌ను క్రియేట్ చేసింది. క్రైమ్ థ్రిల్లర్ జోనర్‌ని ఈ మూవీ రిడిఫైన్ చేసి ఆడియన్స్‌కు నెవర్ బిఫోర్ ఎక్స్ పీరియన్స్ అందించబోతోంది.

## డిఫరెంట్ జానర్స్ లో సాగే ఇంటెన్స్ లవ్ స్టోరీ "28°C"



ఎమోషనల్ థ్రిల్లర్ లవ్ స్టోరీ మూవీ "28°C" తో ప్రొడ్యూసర్‌గా ఎంట్రీ ఇస్తున్నారు యువ నిర్మాత సాయి అభిషేక్. ఆయన వీరాంజనేయ ప్రొడక్షన్స్ బ్యానర్ పై నవీన్ చంద్ర, షాలినీ వడ్నికట్టి హీరో హీరోయిన్లుగా ఈ సినిమాను నిర్మించారు. "పొలిమేర" ఫేమ్ డైరెక్టర్ డా. అనిల్ విశ్వనాథ్ తన మొదటి సినిమాగా "28°C" రూపొందించారు. ఈ సినిమా ఈ నెల 4వ తేదీన గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో "28°C" మూవీ హైలైట్స్ తెలిపారు నిర్మాత సాయి అభిషేక్. నేను, డైరెక్టర్ డా. అనిల్ విశ్వనాథ్ క్లోజ్ ఫ్రెండ్స్. మూవీస్ మీద మా ఇద్దరికీ ప్యాషన్ ఉండేది. అనిల్ క్షణం సినిమాకు డైరెక్షన్ డిపార్ట్ మెంట్ లో జాయిన్ అయ్యాడు. నేను కూడా డైరెక్షన్ వైపు ప్రయత్నాలు చేశాను. కొద్ది రోజుల తర్వాత మనమే కలిసి మూవీ చేద్దామని నేను, అనిల్ నిర్ణయించుకున్నాం. "28°C" అనే టెంపరేచర్ పాయింట్ తో అనిల్ విశ్వనాథ్ చెప్పిన కథ ఇంప్రెస్ చేసింది. ప్రేక్షకులకు కూడా ఇది కొత్త అనుభూతిని ఇస్తుందనే నమ్మకంతో మూవీ స్టార్ట్ చేశాం. మొదట ఈ మూవీకి వేరే హీరోలను అనుకున్నా, నవీన్ చంద్రకే బాగుంటుందనే నిర్ణయించాం. ఈ మూవీకి ఫస్ట్ అనుకున్న హీరోయిన్ అంజలి. కొంత ట్రెండీగా కొత్త ఫేస్ ఉంటే బాగుంటుందని షాలినీని తీసుకున్నాం. వైజాగ్ లో షూటింగ్ స్టార్ట్ చేశాం. అక్కడి నుంచి గోవా, ఆ తర్వాత జార్జియా వెళ్లాం. ప్రొడక్షన్ విషయంలో రాజీ పడకుండా హై క్వాలిటీతో మూవీ చేశాం. సినిమా కంటెంట్ మీద మా టీమ్ అందరికీ మంచి నమ్మకం ఉండేది. 2019లోనే "28°C" మూవీ రెడీ అయ్యింది. 2020 మేలో రిలీజ్ చేయాలని అనుకున్నాం. కరోనా పాండమిక్ వల్ల థియేటర్స్‌లో రిలీజ్ చేయడం కుదరలేదు. ఓటీటీ ఆఫర్స్ వచ్చినా ఈ ప్లాట్ ఫామ్స్ కు ఇంత డిమాండ్ ఏర్పడుతుందని అప్పుడు ఊహించలేదు. థియేట్రికల్ ఎక్సిపీరియన్స్ కోసం సినిమా కదా థియేటర్స్ లోనే రిలీజ్ చేయాలనే కోరిక ఉండేది. నా కో ప్రొడ్యూసర్స్, అనిల్, టీమ్ అందరితో డిస్కస్ చేశాక వాళ్ల సపోర్ట్ తో థియేటర్స్ లోనే రిలీజ్ చేయాలని పట్టుదలగా వేచి చూశాం. కొద్ది రోజుల్లో అంతా మామూలుగా అవుతుందని అనుకుంటే, అది కొన్ని నెలల పాటు సాగింది. అలా మా మూవీ రిలీజ్ ఆలస్యమైంది. వంశీ నందిపాటి గారి ఇనిషేటివ్ తో ఈ నెల 4న మా "28°C" సినిమాను థియేట్రికల్‌గా రిలీజ్ చేయబోతున్నాం.

## ఆకట్టుకుంటున్న ఓరి పిల్లడా సాంగ్



తెలుగు సినీ, మ్యూజిక్ లవర్స్ టేస్ట్ మారుతుంది. క్లాస్ మ్యూజిక్, ఇప్పుడు బోర్ కొడుతోంది. పాప్ సాంగ్స్ కన్నా, ఫోక్ సాంగ్స్ మీద మనసుపారేసుకుంటున్నారు జనాలు. పార్టీ సాంగ్స్ కన్నా మసాలా బీట్స్ కే ఎక్కువ ఎట్రాక్ట్ అవుతున్నారు ఆడియన్స్. అందుకే ఈ మధ్య కంపోజర్స్ అందరూ ఫోక్ మీద కాన్సన్ ట్రేట్ చేస్తున్నారు. ఇప్పుడు మన మ్యూజిషియన్స్ మాస్ మసాలా బీట్స్ మీద బాగా కాన్సన్ ట్రేట్ చేస్తున్నారు. ఆడియన్స్ లో కాస్త జోష్ నింపేందుకు ఫోక్ మీద ఫోకస్ చేస్తున్నారు. స్టార్ హీరోలు కూడా తమ సినిమాల్లో ఫోక్ సాంగ్స్ ఉండేలా చూసుకుంటున్నారు. తాజాగా వెంకీ రొంపెల్లి నాయకుడిగా శిల్పా యాదవ్ నాయికగా ఓరి పిల్లడా అంటూ సాగుతున్న ఒక సాంగ్ రిలీజ్ చేశారు. జేహెచ్‌ఆర్ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద నోమిక నిర్మాతగా వ్యవహరించిన ఈ సాంగ్‌ని గాయత్రి ఆలపించారు. అర్మాన్ మెరుగు లిరిక్స్ అందించడంతో పాటు సంగీతం అందించిన ఈ సాంగ్‌కి కమ్లీ పటేల్ కెమెరా హ్యాండిల్ చేయగా నమృత్ కొరియోగ్రాఫర్ గా వ్యవహరించారు.

## లవ్ యువర్ ఫాదర్ ఫస్ట్ టికెట్ కొన్న కిషన్ రెడ్డి

తాజాగా విడుదలైన "LYF - Love Your Father" మూవీ ట్రైలర్ ప్రేక్షకుల మనసులను ఆకట్టుకుంటుంది. ఈ ట్రైలర్ సినిమాపై ఒక్కసారిగా భారీ అంచనాలను పెంచింది. చూస్తుంటే తండ్రి–కొడుకుల అనుబంధాన్ని భావోద్వేగపూరితంగా చిత్రీకరించినట్లు కనిపిస్తుంది. SP చరణ్, శ్రీ హర్ష, కషిక కపూర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని పవన్ కేతరాజు దర్శకత్వంలో మనీషా ఆర్ట్స్ అండ్ మీడియా, అన్నపరెడ్డి స్టూడియోస్ నిర్మించాయి. ఏప్రిల్ 4న విడుదల కానున్న ఈ సినిమా ట్రైలర్‌తోనే దృష్టిని ఆకర్షించింది. ప్రేక్షకుల నుంచి భారీ స్పందన రాబట్టిన ట్రైలర్ రాజకీయ నాయకులని కూడా ఎంతగానో ఆకట్టుకుంటుంది. తాజాగా %హ్‌ఖీ% సినిమా ట్రైలర్‌ని ఫేమస్ పొలిటికల్ లీడర్, BJP నేత అయిన శ్రీ కిషన్ రెడ్డి చూడటం జరిగింది. ఈ ట్రైలర్‌ని చూసి ఆయన చాలా ఆశ్చర్యపోయారు. మూవీ టీం మొత్తాన్ని అభినందించారు. ట్రైలర్ చాలా బాగుందని ముఖ్యంగా అందులోని కాశీ విజువల్స్ తనని ఎంతగానో ఆకట్టుకున్నాయని చెప్పారు. ట్రైలర్ వీక్షించిన కిషన్ రెడ్డి కచ్చితంగా ఈ సినిమా చరిత్రలో గుర్తుండిపోయే సినిమాల్లో ఒకటిగా నిలుస్తుందని కొని యాడారు.



## తెలుగువారు నటించిన పరిపూర్ణమైన 'సారంగపాణి జాతకం'

ప్రియదర్శి, రూప కొడువాయూర్ జంటగా మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వంలో శ్రీదేవి మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణప్రసాద్ నిర్మించిన 'సారంగపాణి జాతకం' సినిమా ఏప్రిల్ 18న విడుదలవుతోంది. ఈ నేపథ్యంలో ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుక హైదరాబాద్‌లో జరిగింది. ఈ సందర్భంగా దర్శకుడు ఇంద్రగంటి మోహనకృష్ణ మాట్లాడుతూ, "శివలెంక కృష్ణప్రసాద్ కాంబినేషన్లో ఇది నాకు మూడో సినిమా. ఆయన నన్ను నమ్ముతారు. ఆ నమ్మకం ఇద్దరిమధ్య కొనసాగుతోంది. 'సారంగపాణి జాతకం' సకుటుంబ సపరివార సమేతంగా



మాత్రమే కాకుండా పరకుటుంబ సమేతంగా కూడా చూడదగ్గ చక్కని హాస్యభరిత సినిమా. ప్రియదర్శితో కలసి పనిచేయడం చాలా సంతోషాన్ని కలిగిస్తోంది. ఆయన మంచి కథలను ఎంపిక చేసుకుని సినిమాలు చేస్తున్నారు. తాజాగా ఆయన సినిమా 'కోర్ట్' చక్కని విజయం సాధించింది. మాకు ఎప్పటి నుంచో పరిచయం వుంది. ఈ సినిమాతో మా ఇద్దరి కాంబినేషన్ కుదిరింది. ప్రియదర్శి తప్ప ఈ సినిమా ఆయనకు టైలర్‌మేడ్‌లా వుంటుంది. తెలుగమ్మాయి రూప కొడువాయూర్ చాలా బాగా చక్కగా నటించింది. ఈ సినిమాలో నాన్ తెలుగు యాక్టర్లు ఎవరూ లేరు. అందరూ తెలుగువారు నటించిన పరిపూర్ణమైన తెలుగు సినిమా ఇది. అందరూ ఎవరి డబ్బింగ్ వాళ్ళే చెప్పుకున్నారు. అశోక్‌కుమార్, శ్రీనివాస్ అవసరాల, రీల్స్ చేసే సమీరా భరద్వాజ్, ప్రదీప్.. ఇలాంటి ప్రతిభావంతులైన నటులు నటించారు. సమ్మర్లో విడుదల చేయడం అనేది కృష్ణప్రసాద్ తీసుకున్న సరైన నిర్ణయం. అన్ని వయసుల వారికి వినోదాన్ని అందించే ఆరోగ్యకరమైన హాస్యభరిత సినిమా ఇది. ఈ సినిమా చూసేటప్పుడు తల్లిదండ్రులు తమ పిల్లల కళ్ళకు, చెవులకు చేతులు అడ్డు పెట్టాల్సిన అవసరం లేదు" అన్నారు.

## హారర్ థ్రిల్లర్ అమరావతికి ఆహ్వానం

ప్రస్తుత కాలంలో హారర్ థ్రిల్లర్ సినిమాలకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది. ఈ మధ్యే బాలీవుడ్‌లో బ్లాక్ బస్టర్ సాధించిన ముంజ్య, స్త్రీ 2 సినిమాలే దానికి ఉదాహరణ...అలాంటి ఒక ఉత్కంఠభరితమైన కథ, కథనాలతో సీట్ ఎడ్జ్ హారర్ థ్రిల్లర్‌గా రూపొందుతోన్న చిత్రం అమరావతికి ఆహ్వానం. అక్కడొకడుంటాడు ఫేమ్ శివ కంఠంనేని, ఎస్తర్, ధన్యబాలకృష్ణ, సుప్రిత, హరీష్ ప్రధాన పాత్రలు పోషిస్తున్న ఈ మూవీకి టాలెంటెడ్ రైటర్, డైరెక్టర్ జీవికె దర్శకత్వం వహిస్తున్నారు. ఉగాది సందర్భంగా ఈ మూవీ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని రిలీజ్ చేశారు మేకర్స్. టైటిల్ తోనే టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారిన ఈ మూవీ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని గమనిస్తే..లీడ్ యాక్టర్స్ అందరూ బ్లాక్ డ్రెస్ వేసుకుని సీరియస్ లుక్‌లో కనిపి స్తున్నారు. ఫేస్‌లు పూర్తిగా రివీల్ కానప్పటికీ అందరి



కళ్లలో ఒకేరకమైన ఇంటెన్సిటీ ఉంది. ఒక మంచి హారర్ థ్రిల్లర్ కి కావాల్సిన మూడ్ పూర్తిగా క్యారీ అయింది. క్రియేటివ్‌గా ఉన్న ఫస్ట్ పోస్టర్‌తోనే సినిమా ఎలా ఉండబోతుంది అనే హింట్ ఇచ్చారు మేకర్స్. ప్రస్తుతం ఈ ఫస్ట్‌లుక్ పోస్టర్‌కి సోషల్ మీడియాలో భారీ స్పందన లభిస్తోంది. లైట్ హౌస్ సినీ మ్యాజిక్ బేనర్‌పై కేఎస్ శంకర్ రావు, ఆర్ వెంకటేశ్వరరావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జే ప్రభాకర్‌రెడ్డి సినిమాటోగ్రాఫర్. పద్మనాభన్ బరద్వాజ్ సంగీత దర్శకత్వం వహిస్తుండగా సాయిబాబు తలారి ఎడిటింగ్ భాద్యతలు చేపట్టారు. యాక్షన్ ఎపిసోడ్స్ అంజీ మాస్టర్ కంపోజ్ చేశారు. త్వరలో ఈ మూవీ నుండి మరిన్ని సర్‌ప్రైజింగ్ అప్‌డేట్స్‌ను ప్లాన్ చేస్తోంది చిత్ర యూనిట్.

## "అఖిల నన్ను పాటించుకోవే" సాంగ్



శివ బాలాజీ ఫిలింస్ పతాకంపై బేబీ అఖిల సమర్పణలో సురేష్ రవి, ఆశా వెంకటేష్ హీరో హీరోయిన్లుగా జీవి పెరుమాళ్ వర్ధన్ దర్శకత్వంలో డాక్టర్ రవీంద్ర చారి నిర్మించిన సస్పెన్స్ తో కూడుకున్న క్రైమ్ కామెడీ ఎంటర్‌టైనర్ 'చంద్రేశ్వర'. ఈ సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. నిన్న ఉగాది పర్వదినం సందర్భంగా ' అఖిల నన్ను పట్టించుకోవే"' సాంగ్ రిలీజ్ సరిగమ మ్యూజిక్ ద్వారా రిలీజ్ అయింది. ఈ సందర్భంగా కో ప్రొడ్యూసర్ పి. సరిత మాట్లాడుతూ చంద్రేశ్వర మూవీలో ప్రేక్షకులని మెప్పించే సాంగ్స్ నచ్చాయని అనుకుంటున్నాం. సినిమాను కూడా పెద్ద సక్సెస్ చేస్తారని కోరుకుంటున్నా. మీ అందరి సపోర్ట్ మా టీమ్ కు కావాలి అన్నారు.




## 'మ్యాడ్ స్క్వేర్' ప్రేక్షకుల విజయం

'లక్కీ భాస్కర్', 'డాకు మహారాజ్' వంటి విజయవంతమైన చిత్రాల తర్వాత ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నుంచి వచ్చిన హ్యాట్రిక్ సినిమా 'మ్యాడ్ స్క్వేర్'. బ్లాక్ బస్టర్ చిత్రం 'మ్యాడ్'కి సీక్వెల్‌గా రూపొందిన ఈ 'మ్యాడ్ స్క్వేర్'లో నార్నె నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ ప్రధాన పాత్రలు పోషించారు. కళ్యాణ్ శంకర్ దర్శకత్వం వహించారు. శ్రీకర స్టూడియోస్ తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై హారిక సూర్యదేవర, సాయి సౌజన్య నిర్మించారు. ఈ చిత్రానికి సూర్యదేవర నాగవంశీ సమర్పకులు. భీమ్స్ సిసిరోలియో పాటలను స్వరపరచగా, తమన్ నేపథ్య సంగీతం అందించారు. భారీ అంచనాల నడుమ 'మ్యాడ్ స్క్వేర్' చిత్రం మార్చి 28న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. థియేటర్లలో నవ్వులు పూయిస్తున్న ఈ చిత్రం, భారీ వసూళ్లు సాధిస్తూ అఖండ విజయం దిశగా దూసుకుపోతోంది. ఈ నేపథ్యంలో తాజాగా ప్రెస్ మీట్ నిర్వహించిన చిత్ర సమర్పకులు సూర్యదేవర నాగవంశీ, ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలపడంతో పాటు పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. సినిమా విడుదలైన నాలుగైదు రోజుల్లోనే మా డిస్ట్రిబ్యూటర్లు అందరూ లాభాల బాట పట్టడం సంతోషంగా ఉంది. డిస్ట్రిబ్యూటర్లను దృష్టిలో ఉంచుకొని, మొదటి వారాంతం కొన్ని చోట్ల టికెట్ ధరలను పెంచడం జరిగింది. మొదటి వారాంతం వచ్చిన వసూళ్లతో అందరూ సంతోషంగా ఉన్నాం. అందుకే ఈరోజు అన్ని చోట్లా సాధారణ టికెట్ ధరలతోనే సినిమాని అందుబాటులోకి తీసుకొస్తున్నాం. టెన్త్ క్లాస్ ఎగ్జామ్స్ కూడా అయిపోతున్నాయి కాబట్టి, కుటుంబ ప్రేక్షకులు మరింత మంది మా సినిమాని చూడాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నాం. సీక్వెల్ హైప్ తో ఆడటానికి ఇది పెద్ద హీరో సినిమా కాదు, భారీ బడ్జెట్ సినిమా కాదు. అయినా ప్రేక్షకులు ఈ సినిమాకి బ్రహ్మరథం పడుతున్నారు. దానికి కారణం వినోదం. మేము స్వయంగా థియేటర్లకు వెళ్లి చూశాము. ప్రేక్షకులు సినిమా చూస్తూ, ఎంతో ఎంజాయ్ చేస్తున్నారు."

## 'చైనా పీస్' గా నిహాల్ కోధాటి

నిహాల్ కోధాటి, సూర్య శ్రీనివాస్ హీరోలుగా అక్కి విశ్వనాథ రెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్న యూనిక్ స్పై డ్రామా 'చైనా పీస్'. మూన్ లైట్ డ్రీమ్స్ బ్యానర్ లో తెరకెక్కిన ఈ చిత్రంలో కమల్ కామరాజు, రఘు బాబు, రంగస్థలం మహేష్, శ్రీనివాస్ వడ్లమాని, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్ర పోషించారు. మేకర్స్ వాలి పాత్రలో నిహాల్ కోధాటి ని పరిచయం చేస్తూ ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044